

విద్యుత్తు దీపాల అలంకరణలో కలెక్టరేట్ భవనం

జెండా పండుగకు ముస్తాబు

స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు జిల్లాలో ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లా విభజన తరవాత మొట్టమొదటి సారిగా నిర్వహిస్తున్న ఈ సంబరాలు అంబరాన్ని తాకేలా నిర్వహించేందుకు యంత్రాంగం సిద్ధమైంది. జిల్లా కేంద్రంలోని పోలీసు కవాతు మైదానంలో ఇందుకు ఏర్పాట్లు చేశారు.

– న్యూస్‌టుడే, కలెక్టరేట్

ఈనాడు మహబూబ్‌నగర్

మంగళవారం 15 ఆగస్టు 2017 | 16 పేజీలు

రోడ్డు మీద ఆకతాయిలు వేధించినా.. అత్యాచారం జరిగినా.. భర్త, అత్తింటి వారు వేధించినా.. భయంతో పోలీసు స్టేషన్‌కి వెళ్లని మహిళలు ఎంతోమంది.. ఈ భయాన్ని తొలగించేలా.. బాధితులు తమ సమస్యలను నిస్సంకోచంగా చెప్పుకొనేలా సఖి - భరోసా కేంద్రం ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి.. పసిపిల్లల నుంచి అన్ని వయసుల మహిళలకు ఎదురయ్యే రకరకాల సమస్యలకు పరిష్కారం దొరికేలా ఈ కేంద్రం రూపుదిద్దుకోనుంది.. ఈ మేరకు జిల్లా యంత్రాంగం ప్రతిపాదనలను పంపించింది..



అతివకు భరోసా

- బాధితులకు దన్నుగా ప్రత్యేక కేంద్రం
- ప్రతిపాదనలు పంపించిన పోలీసుశాఖ



ఉమ్మడి జిల్లా పరిధిలోని ఒకే ఒక్క మహిళా పోలీసు స్టేషన్

న్యూస్‌టుడే, మహబూబ్‌నగర్ (నేరవిభాగం)

నిర్భయ కేసు తరవాత దేశంలో భరోసా కేంద్రాలు ఏర్పాటు చేయాలనే ఆలోచన వచ్చింది. అత్యాచార బాధితులకు సంబంధించి మన విచారణ విధానాన్ని రీ విక్టిమైజేషన్ ఆఫ్ విక్టిమ్ అని అంటారు. అర్థం అయ్యేలా చెప్పుకోవాలంటే ఒక అత్యాచారానికి గురైన అమ్మాయి మొదట పోలీసులకు తనకేం జరిగిందో చెప్పాలి. ఆ తరవాత వైద్యులకు.. అదయ్యాక న్యాయవాదులకు, ఆపై మేజిస్ట్రేట్‌కు ఇలా చేయడం వల్ల మళ్లీ మళ్లీ ఆమెలోని గాయాన్ని రేపడమే అవుతుందని అధికారులు భావించారు. దీని కారణంగా వారిలో మానసికమైన కుంగుబాటు వస్తుంది. ఈ విధానానికి స్వస్తి పలికి అందరిని ఒకే గొడుగుకిందకు తీసుకురావాలనే ఆలోచనతో భరోసా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడ పని చేసే సిబ్బందికి శిక్షణ ఇస్తారు. ఎవరూ అమర్యాదగా మాట్లాడేందుకు అవకాశం ఉండదు. మహిళలు, పిల్లలకు సంబంధించిన కేసులు పోలీసు స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైన తరవాత భరోసా కేంద్రానికి వస్తాయి. మొత్తంగా పాత విధానానికి స్వస్తి పలికేందుకు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ప్రస్తుతం మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాకు మహబూబ్‌నగర్‌లో మాత్రమే ఒక మహిళా ఠాణా ఉంది. ఇక్కడ ఎక్కువ కేసులు వస్తున్నాయి. నాలుగు జిల్లాల్లో కూడా సఖి-భరోసా కేంద్రాలు ఏర్పాటైతే మహిళలు వచ్చి ఫిర్యాదు చేయడంతోపాటు సత్వరంగా న్యాయం జరిగే అవకాశం ఉంటుంది.

- కేంద్రంలోకి బాధితులు వచ్చిన వెంటనే మనోవికాస నిపుణుడు బాధితురాలితో మాట్లాడి వారికి జరిగిన అన్యాయంపై పూర్తిస్థాయిలో వివరాలు

..మిగతా 3లో

ఈ ఏడాది జులై వరకు మహిళలపై నమోదైన కేసులు..

- కట్నం కోసం వేధింపులు : 1
- కట్నం వేధింపులు భరించలేక ఆత్మహత్యలు : 2
- ఆత్మహత్యకు ప్రేరేపించడం : 12
- వేధింపులు : 89
- మహిళల హత్యలు : 5
- అత్యాచారం : 44
- అపహరణలు : 19

అంతర్జాలంలో పాలమూరు ఇసుక

- కొత్త విధానం రూపొందించిన జిల్లా యంత్రాంగం
- నేడు ప్రారంభించనున్న రాష్ట్ర మంత్రి డా.లక్ష్మారెడ్డి



కలెక్టరేట్ కంట్రోల్ రూంలో వెబ్‌పోర్టల్ ఏర్పాటును పరిశీలిస్తున్న జేసీ శివకుమార్‌నాయుడు

న్యూస్‌టుడే, మహబూబ్‌నగర్ అర్బన్

గృహ నిర్మాణాలతోపాటు వాణిజ్య అవసరాలకు ఇసుకను సరఫరా చేసేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేకంగా 'పాలమూరు ఇసుక' పేరుతో కొత్త విధానం అమల్లోకి తీసుకొచ్చింది. జిల్లా కలెక్టర్ రొనాల్డ్ రోస్, జిల్లా సంయుక్త కలెక్టర్ శివకుమార్‌నాయుడు ఆధ్వర్యంలో www.palamoor-sand.com అనే ప్రత్యేక పోర్టల్‌ను ఏర్పాటు చేశారు. ఈ విధానం ద్వారా అంతర్జాలంలో డబ్బులు చెల్లించిన వారు ఇంటి చిరునామా, చరవాణి నంబరు చెబితే నేరుగా ఇంటి వద్దకే ఇసుకను పంపించేందుకు గృహ, వాణిజ్య వినియోగదారులకు పూర్తి పారదర్శకంగా ఇసుక సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టారు. ఈ విధానం ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా

..మిగతా 3లో

ఉత్తమ సేవకు పురస్కారం 7లో..

ఆసరాలో అన్నీ సమస్యలే 15లో..

తల్లులే వైద్యులు 8,9లో..

అరచేతిలో విద్యుత్తు సమాచారం 11..



16లో..

మహబూబ్‌నగర్‌లో పారా గ్లైడర్

చిత్రం.. భళారే విచిత్రం



పౌర పాత్రికేయం

పరవశింపజేసే అందాలు పాలమూరు సొంతం. ఇక్కడి ప్రజల జీవన విధానం శ్రమజీవన సౌందర్యానికి చిహ్నం. కట్టిపడేసే అందాలను.. ప్రజల జీవన శైలిని మీ చరవాణులు, కెమెరాల్లో బంధించాలనుకుంటున్నారా? ఇంకేం ఆలస్యం.. స్పందించండి. ఆహ్లాదపరచే ప్రకృతి, శ్రమజీవుల జీవనశైలికి సంబంధించిన చిత్రాలను తీసి వాటి వివరాలతో ఈ నెల 18 సాయంత్రం 5 గం॥లోగా మాకు పంపండి. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఈ నెల 19న మంచి వ్యాఖ్యానంతో మేం ప్రచురిస్తాం.

గమనిక : పాలమూరులో తీసిన ఫొటోలనే పంపాలి. ఎంపిక చేసిన, మనసును కట్టిపడేసే కొన్ని ఫొటోలనే ప్రచురిస్తాం.

పంపాల్సిన చిరునామా :
email : mbnr.eenadu@eenadu.in

కొత్తకోట, న్యూస్‌టుడే : రాష్ట్రంలో తెరాస పార్టీ ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తరవాతే బంగారు తెలంగాణ దిశగా బాటలు వేశామని రాష్ట్ర హోం శాఖ మంత్రి నాయిని నర్సింహారెడ్డి అన్నారు. సోమవారం కొత్తకోట, మదనాపురం మండలాల్లో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి తిర్మలాయపల్లిలో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. సభకు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అధ్యక్షత వహించగా ఎంపీ ఏపీ జితేందర్‌రెడ్డి హాజరయ్యారు. ఎన్నికల్లో హామీ ఇవ్వకపోయినా సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. కోటి ఎకరాల సాగు లక్ష్యంగా మిషన్ కాకతీయతో గొలుసు కట్టు చెరువుల అభివృద్ధి, కృష్ణానది ద్వారా పాలమూరు బీడు పొలాలకు సాగునీరు, మిషన్ భగీరథ వంటివెన్నో ఉదాహరణలన్నారు. వృద్ధులకు పెద్దకొడుకులా, వికలాంగులకు అన్నలా వారికి ఫించనును రూ.1,000 పెంచారన్నారు. ఇలాంటి పథకాలు అందచేస్తున్న ఘనత దేశంలో సీఎం కేసీఆర్‌కు మాత్రమే దక్కుతుందన్నారు. ఆడపిల్లల పెళ్లిభారం కాకుండా రూ.75,116లు, యాదవులకు గొర్రెలు, బెస్తలకు ఉచితంగా చెరువుల్లో చేపలు విడిచే కార్యక్రమానికి కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నదని, నాయి బ్రాహ్మణుల కోసం క్షౌరశాలల అభివృద్ధికి నిధులు, వారి విద్యుత్తు బిల్లుల తగ్గింపు, ఇలా అందరి క్షేమం కోసం కార్యక్రమాలు తీసుకోవడం జరిగిందని ఇదే బంగారు తెలంగాణకు మార్గమన్నారు. పోలీసులు ఫ్రెండ్లీ పోలీస్‌లా వ్యవహరిస్తూ సమస్యల్ని పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వంలోని అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. దేవరకద్ర నియోజక అభివృద్ధికి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మౌనిక, మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ రాజేశ్వరమ్మ, సీడీసీ ఛైర్మన్ జగన్మోహన్‌రెడ్డి, పార్టీ నాయకులు చెన్నకేశవరెడ్డి, గడీల ప్రశాంత్, కొండారెడ్డి, మోహన్‌కుమార్, నగేష్, కృష్ణయ్య, శ్రీనివాస్‌రెడ్డి, భీంరెడ్డి, బాబురెడ్డి, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

బంగారు తెలంగాణకు బాటలేసినం

హోం మంత్రి నాయిని నర్సింహారెడ్డి



విద్యుత్తు ఉపకేంద్రం శంకుస్థాపనలో మంత్రి నాయిని నర్సింహారెడ్డి, ఎంపీ జితేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆల తదితరులు

EENADU CLASSIFIEDS

AGRIBUSINESS

POULTRY

నిన్నటిరోజు NECC, హైదరాబాద్ జోన్ 100 కోడిగుడ్ల ఫారంగేటు ధర రూ॥ 351/- చిల్లర ధర రూ॥ 4.10 ఫోన్: 23240329, కల్‌బర్డ్ ధర రూ॥ 62/-per KG, ఫర్‌బర్డ్ ఫోన్: 9000371404.

EDUCATION

COACHING CENTRES

25 సం॥ అనుభవంగల అధ్యాపకులచే నవోదయ/ సైనిక్ స్కూల్/ గురుకుల కోచింగ్. వివేకానంద స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్, అలంపూర్ 'X' రోడ్స్. 96037 35935, 98855 77742.

HEALTH CARE

UNANI

పురుషుల బలహీనతలు లింగము చిన్నదగుట, వంకరఅగుట, శీఘ్రస్కలనం వ్యాధులకు చికిత్స చేయబడును. రహతేసహత్ శఫాఖాన్, భూత్పూర్ రోడ్ మ.నగర్: 9948207009.

HEARING AIDS

వినికిడి మిషన్లు, స్పీచ్‌థెరపి మీ వినికిడి శాతానికి తగిన డిజిటల్, ఒరిజినల్ మిషన్లు కంపెనీ ధరలకు లభించును. మహబూబ్‌నగర్, శెట్టి కాంప్లెక్స్ ఎదురుగా ✆ 9676804819.

MARRIAGE SERVICES

మున్నూరుకాపు, రెడ్డి, ముదిరాజ్, గౌడ్స్, SCకులాల ప్రభుత్వ మరియు ప్రైవేటు ఉద్యోగులు, బిజినెస్ వధూవరుల కొరకు సం॥జ్యోతి కళ్యాణ వేదిక. ✆ 9966903223.

REAL ESTATE

FLAT FOR SALE

మ.నగర్ టౌన్ వెంకటేశ్వర కాలనీ నందు కొత్తగా నిర్మించు అపార్ట్‌మెంట్‌లో 2 బెడ్‌రూమ్ ఫ్లాట్స్ అమ్మకానికి కలవు, Up to 80% వరకు Housing lone పొందగలరు, ఫ్లాట్స్ Rady for Occupancy Cell: 9553644993, 8464910162.

అత్మకూర్ మండల్ & విలేజ్ సరస్వతి నగర్ టౌన్‌షిప్ రాఘవేంద్ర రైస్ మిల్ దగ్గర, భార్గవి నగర్ ప్రక్కన రామన్‌పాడురోడ్ DTCP Approved layoutలో ప్లాట్లు అమ్మబడును, 150 yards 2.25 Lakhs నుండి ప్రారంభం. Cont: గోపాల్ యాదవ్, 9248517775.

HOUSE FOR SALE

జోగుళాంబ గద్వాల జిల్లాలోని కలెక్టరేట్ ఆఫీస్ ఎదురుగా న్యూహౌసింగ్ బోర్డుకాలనీ గద్వాలలో ఉన్న 2BHK (MIG 2/171) గల ఇల్లు అమ్మకమునకు కలదు, Cell: 9440092223, 9121680298.

మ.నగర్ పట్టణం బోయపల్లి గేట్ దగ్గర పాతబస్టాండ్ వెళ్ళేదారిలో 3 Floors క్రింద భాగము ఒక షాప్, 3 రూములు 1St floor 4 రూములు, 2nd floor 2 రూములు కల్గిన ఇల్లు అమ్మబడును, 9963647775.

PLOT FOR SALE

బెంగుళూరు హైవే ఫేసింగ్ @ షాద్‌నగర్ ఫ్యూచర్ స్మార్ట్ సిటీకు అతి సమీపంలో DTCP అప్రూవుడ్ వెంచర్‌లో అతి తక్కువ ధరకే ప్లాట్ సొంతం చేసుకునే సువర్ణ అవకాశం. ✆ 9533612357.

SECONDS SALE

మెడికల్ షాప్ మరియు క్లినిక్ ఫర్నిచర్‌తో సహా శాశాబ్‌గుట్ట Xరోడ్స్ మ.నగర్‌లో అమ్మకానికి కలదు. కావలసినవారు సంప్రదించండి. ✆ 7799275858.

JOBS

"డైరెక్టుజాబ్" నర్సింగ్‌కేర్, పేషెంట్‌కేర్ (M/F) స్టాఫ్ కావలెను. జీ॥ 8000 - 16000/- వరకు ఉచిత వసతి + భోజనం చదువున్నా/ లేకున్నా 9966310431/ 9010137634.

మ.నగర్ జిల్లాలో 10th to Degree చదివి ఖాళీగా ఉన్న 39 మంది (స్త్రీ/పు)లకు మా సంస్థ యందు ఉద్యోగ అవకాశం, జీ. 9600+4000 TA+DA+ ఫ్రీరూం, సింధు ప్రమోషన్స్, పద్మావతి కాలనీ, హిమాలయ రెస్టారెంట్ దగ్గర 9963280512.

HYD 5 స్టార్ హోటల్‌లో పనిచేయుటకు హెల్పర్స్, సర్వీస్ బాయ్స్ కావలెను. జీతం: 6వే- 12వేలు. Age: 18-25 రూం+ మీల్స్ ఫ్రీ. బస్‌పాస్ ఫ్రీ. ✆ 9581678034/ 8639879970

హైదరాబాద్‌లోని ఇళ్లల్లో 24గం॥లు వృద్ధులకు సేవ చేయడానికి, వంట చేయడానికి, పిల్లలను చూసుకోవడానికి 100 మంది ఆడవారు/ మగవారు కావలెను. జీతం: 9 వేలు భో+ వసతి ఫ్రీ. ✆ 9573602911/ 8341826233.

మా కంపెనీలో నిరుద్యోగ స్త్రీ/పు.లకు శిక్షణ & ఉద్యోగ కల్పన. Q: 7th/10th/ ఇంటర్ (P/F). వ: 18-26 సం॥ లోపు. రూం ఫ్రీ. ఫీజు లేదు. బైక్ కలదు. Cell: 9866513665.

S.K.V.R. కంపెనీలో పనిచేయుటకు B.Sc (కెమిస్ట్రీ), ITI ఆల్ ట్రేడ్స్, హెల్పర్స్, ప్యాకింగ్‌బాయ్స్, సూపర్‌వైజర్, లేడీ టెలికాలర్స్ కావలెను. జీతం: 10,000/- - 17,000/- PM డైరెక్ట్ సంప్ర॥ ✆ 9705549598/ 9553632447.

హెవీ లైసెన్స్ కలిగిన లారీ డ్రైవర్లు కావలెను. మా వద్ద 12 టైర్లు మరియు 14 టైర్ల లారీలు ఉన్నవి. ఆసక్తి ఉన్నవారు శ్రీ కార్తికేయ ట్రాన్స్‌పోర్ట్ (KMT) ను సంప్రదించగలరు. 9705057376, 8897007071, 9502268827, 9700333249, 9603283011.

విలేఖరులు కావలెను, ఆంధ్రప్రభ దినపత్రిక జోగుళాంబ గద్వాల జిల్లాలోని గట్టు, మానవపాడు, అలంపూర్, వడ్డేపల్లి, అయిజటౌన్, జూరాలడ్యాం మం.లకు విలేఖరులు కావలెను, Cell: 9440936471, 9848154977.

Avanthi Hotel మ.నగర్ నందు పనిచేయుటకు (రూమ్ బాయ్స్) Room boys స్వీపర్లు మరియు బాత్‌రూమ్ క్లీనర్స్ కావలెను, సంప్ర: 9963788608, 9705368414.

పవన్ ట్రాక్టర్స్ షోరూమ్‌లలో సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్ బ్రాంచ్‌లలో అన్ని మండలాల వారిగా వెంటనే కావలెను. ఆసక్తికరమైన జీతం. TA+DA ఇవ్వబడును. అనుభవం గల వారికి ప్రాధాన్యత ✆ 7729972799, 7729972795.

కపిల్‌చిట్స్ హైద్రాబాద్ ప్రై లిమిటెడ్ మహబూబ్‌నగర్ లీగల్‌సెల్‌లలో పని చేయుటకు కలెక్షన్ మేనేజర్స్, అసిస్టెంట్స్, అకౌంట్స్ అసిస్టెంట్స్ కావలెను. అనుభవమున్నవారికి ప్రాధాన్యత. ✆ 8498088616 / 9705909598

ఫీజులేదు: Hydలోని ప్రముఖ లిమిటెడ్ కంపనీలకై హెల్పర్స్, ప్యాకింగ్ బాయ్స్ సూ॥వై॥ కా॥ జీ. 13-18 వేలు రూం+మీల్స్ ఫ్రీ చదువు లేకున్న స్పాట్‌జాయినింగ్ ✆ 7997193070.

ప్రముఖ రియల్‌ఎస్టేట్ కంపెనీలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్+ టీం లీడర్స్ పార్ట్/ఫుల్ టైం పనిచేయుటకు కావలెను. సాలరీ+ఇన్సెంటివ్స్. (LIC రిటైర్డ్). ✆ 8099466994.

హైదరాబాద్ 5 స్టార్ హోటల్స్‌కు ఉత్సాహవంతులైన సర్వీస్‌బాయ్స్, హెల్పర్స్ కావలెను. జీ:12,000- 14,000/-. రూం+భోజనం సౌకర్యం ఫ్రీ. ✆ 9030276056/ 9666300736.

పద్మావతి ట్రాక్టర్స్ కల్వకుర్తి షోరూం నందు పనిచేయుటకు మండలాల వారిగా సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను, అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత, ఇంటర్వ్యూ తేది 17.08.2017 షోరూం నందు Cell: 9848487161, 9553608340.

TV 24x7 న్యూస్ ఛానల్‌లో పనిచేయుటకు న్యూస్ రిపోర్టర్స్ కావలెను. Q: ఇంటర్, డిగ్రీ జీతం: 18,000 ✆ 9553009758/ 8978315155.

తాండ్రపాపారాయ వెలమ సత్రం శ్రీశైలంలో పనిచేయుటకు అడ్మిన్ ఆఫీసర్ (50 సం॥ పైబడి డిగ్రీ చదివిన) సూపర్‌వైజర్, కంప్యూటర్ నాలెడ్జ్‌గల అకౌంటెంట్ కావలెను. మంచి జీతం + ఉండుటకు వసతి + ఉచిత భోజనం. ఆల్ ఇండియా వెలమ అసోషియేషన్, హిమాయత్‌నగర్. ✆ 9246559119/ 9160672023

హస్టల్‌లో పనిచేయుటకు లేడి వార్డెన్లు, రిసెప్షనిస్టులు కావలెను, అర్హత 10th, Inter, Degree, ఆకర్షణీయమైన జీతంతో పాటు హస్టల్ వసతి కల్పించబడును, G.T నారాయణ కోచింగ్ సెంటర్, కొత్తకోట ✆ 9951662200.

Electronics & Computers Lab Assistant Required with B.Sc (Electronics) and good English Cont: 9704065182.

DRIVERS

కేవలం Rs.30,000 డిపాజిట్ కట్టి UBERలో కారు యజమాని అవ్వండి. వెంటనే 040-39594688 పై కాల్ చేయండి.

TOURS & TRAVELS

Goa-14,999. Kerala-19,999. Dubai-39,999. Ramayan Srilanka-33,999. Thailand-31,999. Singapore-Malaysia-Cruise-72,999. Hyd-Hyd Flights Included. No Hidden charges. Bonton Holidays. ✆ 8919322601, 8886113318.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.



అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీని విస్మరించిన కేసీఆర్

భాజపా జాతీయ కార్యవర్గ సభ్యుడు నాగం

మెట్టుగడ్డ (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై శాసనసభ సాక్షిగా ఇచ్చిన హామీని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ విస్మరించారని భాజపా జాతీయ కార్యవర్గ సభ్యుడు నాగం జనార్దన్‌రెడ్డి ఆరోపించారు. కరవు జిల్లాపై వివక్ష చూపడమేంటని ఆయన ప్రశ్నించారు. సోమవారం సాయంత్రం మహబూబ్‌నగర్‌లో భాజపా కార్యాలయంలో నాగం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పాలమూరు ఎత్తిపోతల్లో భాగంగా రోజుకు 3 టీఎంసీల నీటిని కేటాయించాలని మొదట్లో నిర్ధరించారని, దానిని మార్పు చేస్తూ 2 టీఎంసీలకు కుదించారని అన్నారు. జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేల నిర్లక్ష్యంతో నేడు 2 టీఎంసీలలో కూడా అర టీఎంసీ నీటిని నార్లాపూర్ రిజర్వాయరు నుంచి డిండికి తరలించేందుకు నిర్ణయించారని అన్నారు. డిండికి నీరు తీసుకెళ్లటం ద్వారా జిల్లాకు ఎలాంటి నష్టం లేదని పేర్కొనడం మంత్రి జూపల్లి కృష్ణారావు అవగాహన రాహిత్యమన్నారు. డిండికి కాలువను తవ్వడం వల్ల కల్వకుర్తి ఆయకట్టుకు ప్రమాదం పొంచి ఉన్నదని పేర్కొన్నారు. కల్వకుర్తి ప్రాజెక్టు సామర్థ్యాన్ని అప్పట్లోనే జూపల్లి కృష్ణారావు 9 మీటర్ల నుంచి 6 మీటర్లకు తగ్గించి ద్రోహం చేశారని మండిపడ్డారు. రైతులకు భూమి నష్టపరిహారం చెల్లించటంలో కూడ వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. తెరాసా పాలకులకు రైతులే తగిన బుద్ధిచెబుతారని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్‌రావులు ఉమ్మడి జిల్లాపై వివక్ష చూపుతున్నారని వాపోయారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ. 5,700 కోట్ల ఖర్చు చేసి డిసెంబరు నాటికి నీటిని ఇవ్వాలని, లేకుంటే అధికారుల భరతం పడతామని హెచ్చరిస్తున్నారని, అదే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం రిజర్వాయర్ల నిర్మాణానికి ఈ ఏడాది కేవలం రూ.370 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని తెలిపారు. ప్రాజెక్టుల విషయంలో జిల్లాకు జరుగుతున్న అన్యాయంపై ముఖ్యమంత్రిని అడిగే దమ్ము, ధైర్యం జిల్లా మంత్రులు, తెరాసా ఎమ్మెల్యేలకు లేదని విమర్శించారు. పాలమూరు ఎత్తిపోతల పథకంలో అవినీతిని ప్రశ్నిస్తే అడ్డుకుంటున్నారని తనపై అంభాండం మోపుతున్నారని వాపోయారు.



అసెంబ్లీలో ముఖ్యమంత్రి కేసీఆర్ హామీని తన చరవాణిలో చూపిస్తున్న నాగం, చిత్రంలో పద్మజారెడ్డి, నామాజీ

18న భాజపా నేతల సమావేశం:

మహబూబ్‌నగర్, వనపర్తి, నాగర్‌కర్నూల్, జోగులాంబ గద్వాల, రంగారెడ్డి, వికారాబాదు జిల్లాల భాజపా ముఖ్యనేతల సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో చోటుచేసుకున్న అవినీతిని అదేరోజు బయట పెడతానని అన్నారు. ప్రాజెక్టుల పరిరక్షణకు భాజపా భవిష్యత్ కార్యాచరణ ప్రకటించనున్నట్లు వెల్లడించారు. భాజపా జిల్లా అధ్యక్షురాలు పద్మజారెడ్డి, నాగూరావు నామాజీ, కాశన్న, అంజయ్య, పాండురంగారెడ్డి, తిరుపతిరెడ్డి, దేవరాజు, అర్థం రవి, తిరుపతిరెడ్డి తదిరులు పాల్గొన్నారు.



మాణిక్యగిరిలో తెచ్చిన నాగసింహాసనం

మాణికేశ్వరి ఆశ్రమానికి నాగ సింహాసనం

దామరగిద్ద, న్యూస్‌టుడే : కర్నూల్ జిల్లా ఆళ్లగడ్డ నుంచి మాణిక్యగిరి క్షేత్రానికి నాగసింహాసనం ఆదివారం తీసుకొచ్చి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సింహాసనం మాత ఆదేశం మేరకు నారాయణపేట మాణికేశ్వరీ మాత ఆశ్రమంలో ప్రతిష్ఠాపన చేసేందుకు నిర్ణయించారు. ఆదివారం యానగుంది మాణిక్యగిరి క్షేత్రానికి తెచ్చి ట్రస్టు కార్యదర్శి శివయ్య స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. మాత ఆదేశం మేరకు ప్రతిష్ఠాపన చేస్తామని మాత భక్తుడు బండి శివరాంరెడ్డి చెప్పారు.

16 నుంచి గ్రామీణ డాక్ సేవకుల నిరసన

మహబూబ్‌నగర్ (వ్యవసాయం), న్యూస్‌టుడే : సమస్యల సాధన కోసం ఈ నెల 16 నుంచి సమ్మెకు దిగుతున్నామని తపాలా శాఖలో పని చేసే డాక్ సేవకులు పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం హన్వాడ మండల కేంద్రంలో వివిధ గ్రామాల డాక్ సేవకులు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు బుధవారం నుంచి నిర్వహించే కార్యక్రమాలపై చర్చించారు. మండల డాక్ సేవకుల సంఘం అధ్యక్షుడు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

బడుగుల సంక్షేమానికి పెద్దపీట

రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి



దోనూరులో జరిగిన బోనాల వేడుకలో ఎండ్లబండి ఎక్కిన మంత్రి లక్ష్మారెడ్డి

మిడ్జిల్, న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ఉద్యమ స్ఫూర్తితో పనిచేస్తూ బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం కంచనపల్లి, మండల కేంద్రంలో ఎంపీపీ జి.దీప అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయానికి కోతల్లేని విద్యుత్తు అందించడంతోపాటు ఇళ్లకు 24 గంటల పాటు సరఫరా చేసిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు. పాలమూరు ఎత్తిపోతల పథకంతో ఈ ప్రాంతంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు యుద్ధప్రాతిపదికన పనులు జరుగుతున్నాయన్నారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేరుస్తున్నట్లు చెప్పారు. రెండు పడక గదుల ఇళ్ల పథకానికి లబ్ధిదారులను రాజకీయాలకతీతంగా పారదర్శకంగా ఎంపిక చేస్తున్నామన్నారు. అర్హులందరికీ ఆసరా, విద్యార్థులకు సన్నబియ్యం, ఒక్కరికి 6 కిలోల బియ్యం, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సాగు, తాగునీటి పథకాలు సంక్షేమానికి కొత్త అర్థం చెప్పాయన్నారు. వచ్చే ఏడాది నాటికి అన్ని గ్రామాలకు మిషన్ భగీరథ ద్వారా ఉచితంగా శుద్ధజలం, ప్రాజెక్టుల ద్వారా సాగునీరు అందిస్తామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్నిరకాల సేవలను అందుబాటులోకి తెచ్చామని తెలిపారు గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్డి, ఇంకుడు గుంతలు విధిగా నిర్మించుకోవాలని సూచించారు. దోనూరులో జరిగిన బోనాల ఉత్సవంలో మంత్రి పాల్గొన్నారు. ఎద్దుల బండిపైకి ఎక్కి సందడి చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు హైమావతి, వైస్ ఎంపీపీ సుదర్శన్, సర్పంచులు జ్యోతి, ఎంపీటీసీ సభ్యులు సరోజనమ్మ, చెన్నయ్య, శివప్రసాద్, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు గిరినాయక్, శ్యాంసుందర్‌రెడ్డి, రాములు, గోపాల్‌రెడ్డి, ప్రకాష్‌గుప్తా, బాల్‌రెడ్డి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పంద్రాగస్టుకు పాత దుస్తులే!



కలెక్టరేట్‌లో మామిడి తోరణాలు కడుతున్న నాలుగో తరగతి సిబ్బంది

కలెక్టరేట్, న్యూస్‌టుడే : జిల్లా కలెక్టరేట్ కార్యాలయం, కలెక్టర్, జిల్లా సంయుక్త కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి క్యాంపు కార్యాలయాల్లో పని చేసే నాలుగో తరగతి సిబ్బందికి ప్రతి ఏడాది పంద్రాగస్టు రోజున కొత్త దుస్తులు కుట్టించి ఇవ్వడం పరిపాటి. కానీ ఈ ఏడాది పంద్రాగస్టుకు ముందు వరుస సెలవు దినాలు రావడంతో అధికారులు సిబ్బందికి ఆనవాయితీగా ఇచ్చే దుస్తులపై దృష్టి సారించలేదు. ఈ విషయమై జిల్లా రెవెన్యూ అధికారి కె.వెంకటేశ్వర్లును సంప్రదించగా.. సెలవులు రావడంతో ఇలా జరిగిందని, త్వరలో అందరికీ దుస్తులు కుట్టిస్తామన్నారు.

అతివకు భరోసా

(మొదటిపేజీ తరవాయి) సేకరిస్తారు. ఆ తరవాత ఆమెకు కౌన్సెలింగ్ నిర్వహిస్తారు.

● కేంద్రంలో ఎస్ఐ లేదా ఏఎస్ఐ ర్యాంకు అధికారి ఉంటారు. అక్కడ కేసుల నమోదు, బాధితుల వాంగ్మూలం నమోదు, ఛార్జిషీట్ వేసి న్యాయ విచారణ వరకు ఈమె సహకరిస్తారు. ఇతర శాఖలను సమన్వయంచేసి ఆమెకు కావాల్సిన సౌకర్యాలను కల్పిస్తారు.

● ప్రాథమిక విచారణ వివరాలు సంబంధిత పోలీసు స్టేషన్ నుంచి తెలుసుకుంటారు. దీంతోపాటు స్వయం సహాయక సంఘాల సహకారం కూడా తీసుకుంటారు.

● బాధితురాలి పరిస్థితులకు అనుగుణంగా న్యాయ సహాయం కావాలంటే న్యాయ సహాయం, వైద్య సహాయం అవసరమైతే వైద్య సహాయం అందిస్తారు. తాత్కాలికంగా ఉండేందుకు సదుపాయం అవసరమైతే ప్రభుత్వ శాఖల పరిధిలో అందిస్తారు.

● బాధితురాలు న్యాయస్థానానికి వెళ్లేందుకు ఇష్టపడకపోతే కేంద్రం నుంచే విచారణ చేసేందుకు ఏర్పాట్లు చేస్తారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణలో బాధితురాలు పాల్గొనేందుకు అవకాశం ఉంటుంది.

● కేంద్రం నిర్వహణ మొత్తం కాగిత రహితంగా జరగనుంది. ప్రతి కేసుకు ఒక ఐడీ ఇస్తారు. దాని ఆధారంగా కేసు పురోగతిని ఆన్‌లైన్‌లో తెలుసుకునేందుకు వీలు ఉంటుంది.

● **కేంద్రం నిర్వహణకు నిధులు :** మహబూబ్‌నగర్ జిల్లాతోపాటు కొత్తగా ఏర్పాటు అయిన వనపర్తి, నాగర్‌కర్నూల్, జోగులాంబ గద్వాల జిల్లాల్లో సైతం ప్రతిపాదనల్లో కోరారు. శాఖలకు సంబంధం లేకుండా ప్రభుత్వ భవనంలో దీనిని నిర్వహించాలని కోరారు. జిల్లా కేంద్రాల్లో నిర్వహించే కేంద్రం నిర్వహణకు కూడా ప్రతిపాదనల్లో నిధులు కోరారు. ప్రతి ఏడాది కేంద్రం నిర్వహణ కోసం రూ.18 లక్షలు ఇవ్వాలని పేర్కొన్నారు. కేంద్రంలో వసతులు కల్పించేందుకు రూ.7 లక్షలను కోరారు.

● **కమిటీ ఆధ్వర్యంలో పర్యవేక్షణ :** కేంద్రం పర్యవేక్షణ కోసం కమిటీ ఏర్పాటు చేస్తారు. జిల్లా కలెక్టర్ ఛైర్మన్‌గా జిల్లా ఎస్పీ కార్యదర్శిగా, సభ్యులుగా బార్ కౌన్సిల్ అధ్యక్షుడు, ప్రధాన వైద్యాధికారి, జిల్లా పంచాయతీ అధికారి, ముగ్గురు సంఘ సేవ చేసేవారిని సభ్యులుగా తీసుకుంటారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సైతం సభ్యులుగా ఉంటారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా కేంద్రం నిర్వహణ సాగుతుంది.

● కేంద్రంలో ఉండే సిబ్బంది
● రిసెప్షనిస్టు
● మనోవికాస నిపుణుడు
● న్యాయ విభాగ అధికారి
● పోలీసు అధికారి
● వైద్యాధికారి
● మల్టీపర్పస్ హెల్త్ వర్కర్
● కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన అకౌంటెంట్
● మల్టీపర్పస్ సహాయకులు
● ఇద్దరు మహిళా హోంగార్డులు
● సేవలు ఇలా అందుతాయి..



● **ప్రతిపాదనలు పంపించాం :** మహబూబ్‌నగర్ జిల్లాతోపాటు కొత్తగా ఏర్పడిన వనపర్తి, నాగర్‌కర్నూల్, జోగులాంబ గద్వాల జిల్లాల్లో కూడా సఖి-భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలను పంపించాం. రాష్ట్రవ్యాప్తంగా ఒకే విధానంతో కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదనల్లో కోరాం. హైదరాబాద్‌లోని భరోసా కేంద్రం తరహా వీటి పని తీరు ఉంటుంది. వాటి ఏర్పాటు ద్వారా మహిళలు వారికి జరిగిన అన్యాయాన్ని నిర్భయంగా వచ్చి చెప్పుకొనేందుకు అవకాశం ఉంటుంది. కొంతమందిలో పోలీసు స్టేషన్‌కు వెళ్లాలంటే భయం ఉంటుంది. అలాంటి వారికి ఇలాంటి కేంద్రం భరోసా కల్పించడంతోపాటు న్యాయం జరిగే విధంగా చూస్తుంది. ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చిన వెంటనే కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం.

- రెమా రాజేశ్వరి, జిల్లా ఎస్పీ



తితిదే ఆధ్వర్యంలో కొమ్ముగేరిలో ఉట్ల వేడుక

ధార్మిక చింతనతో ఇంటింటా సౌభాగ్యం

మహబూబ్‌నగర్ సాంస్కృతికం : ధార్మిక చింతనగల కుటుంబం సౌభాగ్యంగా ఉంటుందని తితిదే జిల్లా సమన్వయకర్త ఉత్తరపల్లి రామాచారి అన్నారు. తితిదే, హిందూ ధర్మప్రచార పరిషత్తు ఆధ్వర్యంలో సోమవారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 14 ప్రాతాల్లో గోపూజ, ఉట్ల వేడుకలు నిర్వహించారు. మహబూబ్‌నగర్‌లో కొమ్ముగేరి హరిజనవాడలోని శ్రీలక్ష్మీనర్సింహ్మస్వామి ఆలయంలో నిర్వహించిన ఉట్ల వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రామాచారి మాట్లాడారు. ప్రజల్లో భక్తిభావాలను పెంపొందించే నిమిత్తం తితిదే అనేక కార్యక్రమాలను చేపడుతుందని అన్నారు. అనంతరం పలువురు చిన్నారులతో నిర్వహించిన ఉట్ల వేడుక ఆకట్టుకుంది. కార్యక్రమంలో ధర్మప్రచార మండలి అధ్యక్ష, కార్యదర్శులు ఎ.కేశవులు, లక్ష్మీనారాయణ, ఆలయ కమిటీ అధ్యక్షుడు వెంకట్‌నర్సింహ, ఈశ్వర్, రాజు, ఆంజనేయులు, గోపాల్, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

కలెక్టరేట్, న్యూస్‌టుడే : క్రీడాకారులు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని వారి ప్రతిభా పాటవాలు ప్రదర్శించి జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు సాధించేందుకు కృషి చేయాలని రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ గురుకుల క్రీడల అధికారి రమేశ్ అన్నారు. సోమవారం ఆయన జిల్లా కేంద్రానికి సమీపంలో రాంరెడ్డిగూడ గురుకుల పాఠశాలలో సీనియర్ ఖోఖో మహిళల శిక్షణ శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 17, 18, 19 తేదీల్లో హైదరాబాదు సరూర్‌నగర్‌లో జరిగే రాష్ట్రస్థాయి సీనియర్ ఖోఖో పోటీల్లో విజయం సాధించి హ్యాట్రిక్ సాధించాలన్నారు. ఇప్పటికే రెండు బంగారు పతకాలు సాధించి మంచి స్థానంలో ఉన్నామని.. ఆ స్థానాన్ని అలాగే పదిల పర్చుకుంటూ మరింత ఎదగాలన్నారు. పాలమూరు జిల్లా పేరును జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఖోఖో అసోసియేషన్ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి బాల్‌రాజు, టీజీపీఈటీఏ జిల్లా అధ్యక్షుడు దూమర్ల నిరంజన్, పీఈటీలు మొగులాల్, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాలంలో పాలమూరు ఇసుక


(మొదటిపేజీ తరవాయి) ఉంటుంది. ఇందులో దూరానికి ఇంతమొత్తం అని ధరలను జిల్లాయంత్రాంగంనిర్దేశించింది.

● **అంతర్జాలంలో అనుమతులు, రవాణా ఇలా.. :** జిల్లా యంత్రాంగం ప్రత్యేకంగా రూపొందించిన వెబ్‌పోర్టల్ www.palamoorsand.comలోకి వెళ్లి Sand Booking లేదా click here to Book Online అనే చోట క్లిక్ చేయాలి. అనంతరం ఇసుక కొనుగోలుకు తమ చరవాణి నంబరును నమోదు చేయాలి. ఈ విధానం పూర్తయిన వెంటనే ఓటీపీ(వన్‌టైం పాస్‌వర్డ్) చరవాణికి వస్తుంది. ఈ ఓటీపీ అంతర్జాలంలో నమోదు చేశాక అంతర్జాలం ద్వారా ఆన్‌లైన్‌లో ఇసుక కొనుగోలుకు సంబంధించి డబ్బులు చెల్లించే విధానం చూపెడుతుంది. ఈ విధానంలో డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది. డబ్బు చెల్లించాక మీ పేరున నమోదైన ఇసుకను జిల్లా యంత్రాంగం ఇంటి వద్దకే ట్రాక్టరులో చేరవేస్తుంది.

● **ఏడు మండలాల్లో ఇసుక నిల్వ ప్రాంతాల గుర్తింపు :** జిల్లాలో కొత్త ఇసుక పాలసీ విధానం కింద ఇంటి వద్దకే ఇసుకను చేరవేసేందుకు జిల్లా యంత్రాంగం 7 మండలాల్లో ఇసుక నిల్వ ప్రాంతాలను గుర్తించింది. కోయిలకొండ, కోస్గి, మద్దూరు, మూసాపేట, మిడ్జిల్, మక్తల్, మాగనూరు మండలాలను ఎంపిక చేసింది. ఈ మండలాల పరిధిలో ప్రత్యేకంగా ఇసుక తరలింపునకు అనుమతులు తీసుకున్న మొత్తం 148 ట్రాక్టర్ల ద్వారా లబ్ధిదారుల ఇంటికే ఇసుకను చేరవేస్తామని జిల్లా సంయుక్త కలెక్టర్ శివకుమార్‌నాయుడు తెలిపారు. ఇసుక తరలింపు ట్రాక్టర్లకు ప్రత్యేక రంగు వేయడంతోపాటు చిహ్నం (లోగో)ను ఏర్పాటు చేసి వాటి ద్వారానే ఇసుక రవాణా చేస్తామన్నారు.

● **స్థానిక అవసరాలకు (గృహనిర్మాణదారులకు) :** ట్రాక్టరు ఇసుకను 0-5 కిలోమీటర్ల లోపు దూరం ఉన్నవారు పొందాలంటే రూ.1835.80 చెల్లించాలి. 6-10 కిలోమీటర్ల దూరానికి రూ.2110.80, 11-15 కిలోమీటర్లు ఉంటే రూ. 2385.80, 16-20 కిలోమీటర్ల దూరానికి రూ.2660.80, 21-25 కిలోమీటర్ల దూరానికి రూ.2935.80, 26-30 కి.మీలు ఉంటే రూ.3210.80, 31-35 కి.మీటర్లు ఉంటే రూ.3485.80, 36-40 కి.మీలు ఉంటే రూ.3760.80 చెల్లించాల్సి ఉంటుంది.

● **వాణిజ్య అవసరాలకు ఇలా.. :** 0-5 కిలోమీటర్ల దూరానికి ఒక ట్రాక్టరు ఇసుకు రూ.3725.20 చెల్లించాలి. 6-10 కి.మీ.ల దూరం ఉంటే రూ.4000.20, 11-15 కి.మీ.లకు రూ.4275.20, 16-20 కి.మీ. ఉంటే రూ.4550.20, 21-25 కి.మీ.లు ఉంటే రూ.4825.20, 26-30 కి.మీ.లు ఉంటే రూ.5100.20, 31-35 కి.మీ.లు ఉంటే రూ.5375.20, 36-40 కి.మీ.లు ఉంటే రూ.5650.20 చెల్లించాల్సి ఉంటుంది.



అంతర్జాలంలో రూపొందించిన పాలమూరు ఇసుక వెబ్‌సైట్

● **కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం :** గృహ, వాణిజ్య వినియోగదారులకు పూర్తి పారదర్శకంగా ఇసుక సరఫరా చేసే విధానాన్ని పర్యవేక్షించేందుకు జిల్లా కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు. ఈ కంట్రోల్ రూంలో ఐటీఐ పూర్తి చేసిన సాంకేతిక పరిజ్ఞానం ఉన్న సిబ్బందిని అందుబాటులో ఉంచుతారు. ఈ కంట్రోల్ రూంను కలెక్టర్, జేసీ, జిల్లా యంత్రాంగం పర్యవేక్షణ చేస్తుంది.

చికెన్ ధరలు

	వెన్‌కాబ్	సుగుణ
ఫాంరేటు	72–00	72–00
రిటైల్	86–00	87–00
డ్రెస్డ్	120–00	126–00
స్కిన్‌లెస్	142–00	148–00

కొడంగల్

మండల స్థాయి పోటీలు

కొడంగల్, న్యూస్‌టుడే: మండల స్థాయి పోటీలను ఈనెల 16, 17 తేదీల్లో నిర్వహించడం జరుగుతుందని మండల క్రీడాకారుల కన్వీనర్ రమేష్‌బాబు తెలిపారు. అండర్ 14, అండర్ 17 కబడ్డీ, ఖోఖో పోటీలు ఉంటాయని అన్నారు. 16న కబడ్డీ పోటీలు హస్నాబాద్‌లో, ఖోఖో పోటీలు కొడంగల్ బాలుర ఉన్నత పాఠశాలలో కొనసాగుతాయని వివరించారు.

కూలీలకు పెరిగిన డిమాండ్...

అవస్థల్లో అన్నదాత



కూలీలను ఇతర ప్రాంతాలకు తరలిస్తూ...

దౌల్తాబాద్, న్యూస్‌టుడే:

అనావృష్టి.. అతివృష్టితో ఇప్పటికే పలువిధాలుగా నష్టాల్లో కూరుకుపోయిన రైతన్నలను కూలీల కొరత వేధిస్తోంది. అన్ని వ్యవసాయ పనులు ఒకేసారి రావడంతో కూలీలకు విపరీతమైన డిమాండ్ పెరిగింది. స్థానికంగానే కాకుండా కర్ణాటక రాష్ట్రం అయిన ముధేల్, గుర్మిట్కాల్, యానగుంది, సేడం పక్క మండలాలైన కొడంగల్, తాండూరు వంటి ప్రాంతాలలో కూలీల కొరత తీవ్రంగా ఉండడం... ఈ ప్రాంతం నుండి కూలీలకు అధికంగా కూలీ చెల్లించడంతో స్థానిక కూలీలు అటువైపు మొగ్గు చూపుతున్నారు. దీంతో స్థానికంగా కూలీలు దొరక్క, ఎక్కువ మొత్తంలో కూలీ డబ్బులు చెల్లించుకోలేక అన్నదాతలు నానావస్థలు పడుతున్నారు.



వరినారు

పనులన్నీ ఒకేసారి రావడంతో...

ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో ఆశాజనకంగా వర్షాలు కురవడంతో ఆరుతడి పంటలైన పెసర, మినుము, కంది, అలసంద వంటి పంటల సాగు చేపట్టారు. ప్రస్తుతం పెసర పంట చేతికిరావడం, వరినాట్లు వేయడం ఒకేసారి రావడంతో కూలీలకు డిమాండ్ పెరిగిందని రైతులు వాపోతున్నారు. ఈ ప్రాంతానికి కర్ణాటక ప్రాంతం 8కి. మీ దూరం ఉండడం, అక్కడ పెసర సాగు అధికంగా ఉండడంతో ఈ ప్రాంత కూలీలను వారి వ్యవసాయ పనుల్లో అధికంగా వినియోగించుకుంటారు. వారికి వాహన సదుపాయం కల్పించి అధికంగా కూలీ చెల్లించడంతో కూలీలు అటువైపు వెళ్లడానికే మొగ్గు చూపుతున్నారని ఈ ప్రాంతవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



నాటుకు సిద్ధంగా వ్యవసాయ పొలం

అందుబాటులో లేని పరికరాలు...

యాంత్రీకరణ విధానంలో సాగు చేపడితే కూలీల వినియోగం, శ్రమ, పెట్టుబడి తగ్గి మంచి ఫలితాలు సాధించవచ్చని అధికారులు చెప్తున్నా క్షేత్రస్థాయిలో మాత్రం ఆధునిక వ్యవసాయ పరికరాలు అందుబాటులో రాలేవని రైతులు వాపోతున్నారు. అటు కూలీలకు అధిక డబ్బులు చెల్లించలేక, ఆధునిక వ్యవసాయ పరికరాలు అందుబాటులోకి రాక మధ్యతరగతి రైతులు సాగులో తీవ్ర అవస్థలు పడుతున్నారు. వరినాట్ల కోసం పొలాలను సిద్ధం చేసినా కూలీలు దొరకక నారుమళ్లు ముదిరిపోయి నష్టపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయని వారు అంటున్నారు. ఇకనైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి వ్యవసాయానికి ఉపాధిని అనుసంధానం చేసి రైతులకు పరికరాలను రాయితీపై అందించాలని నియోజకవర్గ రైతులు కోరుతున్నారు.

పంటల సాగు వివరాలు(హెక్టార్లలో)...

మండలం	పెసం	మినుము	కంది	వరి	పత్తి
దౌల్తాబాద్	408	180	10506	1704	1540
కొడంగల్	1200	1456	8754	653	1542
కోస్గి	456	90	6213	814	621
బొంరాస్‌పేట	1506	254	6045	1208	53
మద్దూరు	560	0	8200	1103	189

అధికారి ఏమంటారంటే...

- వెంకన్న, వ్యవసాయాధికారి.

ప్రభుత్వం రైతు గ్రూపులకు రాయితీపై యంత్ర పరికరాలను అందిస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో డిమాండ్‌కు తగ్గట్టు అందివ్వలేక పోతున్నాం. రైతులు ముందుకొస్తే పరికరాలను అందించేందుకు చర్యలు తీసుకుంటాం.

కూలీలు దొరకక అవస్థలు..

- నర్సింలు, రైతు, దౌల్తాబాద్.

వరినారు ముదిరిపోతుంది. కూలీలకు డిమాండ్ పెరగడంతో వారు ఇతర ప్రాంతాలకు వెళ్తున్నారు. ఒక్కో వ్యక్తికి వరినాటు వేసేందుకు రూ.250 కూలీ ఇస్తామన్నా రావడం లేదు. ప్రభుత్వం చిన్నకారు రైతులకు రాయితీపై పరికరాలు అందిస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

పొంచి ఉన్న ప్రమాదం



ఆటోపై ప్రయాణిస్తున్న ప్రజలు

కోస్గి గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రైవేటు వాహనాల పైభాగంలో ఎక్కి కూర్చుని ప్రయాణం చేయడంతో ప్రమాదం పొంచి ఉందని ఆయా గ్రామాల ప్రజలు అంటున్నారు. కోస్గి-దౌల్తాబాద్ మండలాల మధ్య రెండు వరుసల రోడ్డు పనులు కొనసాగుతున్నాయి. ఈ రెండు మండలాల షటిల్ బస్సు నిత్యం కొనసాగుతుంది. అయినా కొందరు ఆటోలు, జీపులపై కూర్చుని ప్రయాణాలు చేస్తున్నారు. తొందరగా తమ పనులు చేసుకొని ఇంటికి చేరుకోవాలనే ఆతృతతో ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు. ప్రమాదం అని తెలిసినా ప్రయాణాలు చేయడం సరికాదని, ఇలాంటి ప్రయాణాలు కొనసాగకుండా తగు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు



పాఠశాలలో ఏర్పాట్లు చేస్తున్న విద్యార్థినులు



పర్యవేక్షిస్తున్న తహసీల్దార్ బాలచందర్

మద్దూరు, న్యూస్‌టుడే: ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలను ముస్తాబు చేస్తున్నారు. మంగళవారం నిర్వహించే ఈ వేడుకలకు పాఠశాలల్లో రంగులతో ముగ్గులు, రంగురంగుల కాగితాలతో అలంకరించారు. ఈ వేడుకల సందర్భంగా పాఠశాలల్లో వివిధ పోటీలను నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేయనున్నారు.

కోస్గి గ్రామీణం, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రభుత్వ కార్యాలయాలలో సందడి వాతావరణం నెలకొంది. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో తిరంగా జెండా కాగితాలను అతికించి, ద్వారాలకు మామిడి తోరణాలు కట్టారు. ఎగురవేసే జెండాను మూడు రంగుల కాగితాలతో అతికించారు. సిబ్బంది చేస్తున్న పనులను తహసీల్దార్ బాలచందర్, ఉపతహసీల్దార్ హైమద్‌ఖాన్‌లు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో రికార్డు అసిస్టెంట్ రాఘవేందర్, వీఆర్ఓలు వెంకటయ్య, బుగ్గెసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

విజేతకు వెండి కడియం



వెండి కడియం అందజేస్తున్న సర్పంచి

మద్దూరు, న్యూస్‌టుడే: మండలంలోని భూనీడ్ ఆంజనేయస్వామి ఉత్సవాల సందర్భంగా రెట్టపట్లు పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో బండగొండ గ్రామానికి చెందిన దస్తప్పకు గ్రామ సర్పంచి మహిపాల్‌గౌడ్, దామగన్‌పూర్ పీఏసీఎస్ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డిలు వెండి కడియం అందజేశారు. ఈ కార్యక్రమంలో శివరెడ్డి, వెంకట్రామరెడ్డి, కావలి ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

విద్రోహదినం పాటించాలి

కోస్గి, న్యూస్‌టుడే: నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని చాన్నాళ్లుగా కోరుతూ వస్తున్నామని, కేంద్ర ప్రభుత్వాలు పట్టించుకోకుండా సీపీఎస్ విధానాన్ని కొనసాగించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎన్. కిష్టయ్య అన్నారు. కోస్గిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... 2013 సెప్టెంబర్‌లో ఈ విధానానికి చట్టబద్ధం చేయడాన్ని వ్యతిరేకిస్తూ సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహదినంగా పాటిస్తున్నామని పేర్కొన్నారు. ఆ రోజు ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ నల్లబ్యాడ్జీలు ధరించి విధుల్లో పాల్గొనాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే వరకు నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తూనే ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి రఘుపాల్, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, మండల అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, నాయకులు భానుప్రకాష్, ఆత్మలింగం, బసప్ప, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఐక్యతతోనే అభివృద్ధి



సమావేశంలో పాల్గొన్న సభ్యులు

మద్దూరు, న్యూస్‌టుడే: తెలంగాణ విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ కులస్థులు సంఘటితమై అభివృద్ధికి ఒకరికొకరు సహకరించుకోవాలని, జిల్లాలోని అన్ని మండలాల్లో కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు వడ్ల శేఖర్‌చారీ తెలిపారు. విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో మద్దూరులో మండల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల కమిటీ ఎన్నిక నిర్వహించారు. కమిటీ మండల అధ్యక్షునిగా కే.శ్రీనివాస్ ఆచారీ, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్‌చారి, నరహరిచారి, ప్రధాన కార్యదర్శిగా కృష్ణయ్యచారి, కోశాధికారిగా మదన్‌మోహన్‌చారి, సహాయ కార్యదర్శులుగా నర్సింహచారి, గోపాల్‌చారి, కార్యవర్గ సభ్యులుగా రాజు, వేణుగోపాల్, సత్యం, మోనయ్యచారి, రాఘవేందర్, శివకుమార్‌చారి, సిద్ధు, బ్రహ్మయ్యలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కళాప్ప, రాము, వెంకటప్ప, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు సమాచారం

దౌల్తాబాద్, న్యూస్‌టుడే: మండల కేంద్రంలో విద్యుత్తు ఉపకేంద్రం కింద వ్యవసాయ పంపుసెట్లకు విద్యుత్తు సరఫరా ఇచ్చే వేళలు ఇలా ఉన్నాయి. దౌల్తాబాద్ ఫీడర్ కింద ఉదయం10 నుంచి సాయంత్రం 4 వరకు, రాత్రి 8నుంచి 11 గంటల వరకు సరఫరా చేస్తారు. గోకపస్లావాద్, అల్లాపూర్ ఫీడర్‌ల కింద మధ్యాహ్నం 12నుంచి సాయంత్రం 6 వరకు, తెల్లవారుజామున 3 నుంచి 6గంటల వరకు సరఫరా చేస్తారు.

సూరాయిపల్లి విద్యుత్తు ఉపకేంద్రం నుంచి సరఫరా వేళలు...

కుదురుమల్ల, ఇండాపూర్ ఫీడర్‌ల కింద తెల్లవారుజామున 3నుంచి 6వరకు, మధ్యాహ్నం 12నుండి సాయంత్రం వరకు చెల్లాపూర్, బొలోన్‌పల్లి ఫీడర్‌లకు ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు, రాత్రి 8గంటల నుంచి 11 గంటల వరకు సరఫరా చేస్తారు.

కొడంగల్	పోలీస్ స్టేషన్ - 284233	సీఐ కార్యాలయం - 284225	తహసీల్‌దార్ కార్యాలయం - 284236	వ్యవసాయ కార్యాలయం - 284722	ఏస్‌టీవో కార్యాలయం - 284359	విద్యుత్ కార్యాలయం - 284226
	అవినీతి నిరోధక శాఖ: 9440446143		ఏంపీడీవో కార్యాలయం - 284227	ఆటవీశాఖ కార్యాలయం - 284603	సివిల్ ఆసుపత్రి - 284326	ఐసీడీఏస్ కార్యాలయం - 284285
కోస్గి	ఏంపీడీవో కార్యాలయం - 281153		తహసీల్‌దార్ కార్యాలయం - 281149	విద్యుత్ కార్యాలయం - 281135	పోలీస్ స్టేషన్ - 281133	సివిల్ ఆసుపత్రి - 281134

కొడంగల్

నేడు సీపీఎస్ విధానంపై సమావేశం

కొడంగల్ పట్టణం, న్యూస్‌టుడే: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని నిరసిస్తూ ఉపాధ్యాయ, ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నేడు పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో సమావేశం నిర్వహించనున్నట్లు ఉపాధ్యాయులు క్రాంతికుమార్, బ్రహ్మాచారిలు తెలిపారు. కావున సమావేశానికి కొడంగల్, బొంరాస్‌పేట, దౌల్తాబాద్ మండలాల ఉపాధ్యాయులు హాజరు కావాలని కోరారు.





వేడుకల్లో చిన్నారులు



నృత్యాలు చేస్తున్న గోపికలు

జగన్నాథుని జన్మదిన వేడుకలు

కొడంగల్ పట్టణం: మండలంలోని రుద్రారం గ్రామంలో గల జ్యోతి విద్యాలయంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముద్దులొలికే చిన్నారులు శ్రీకృష్ణుని, గోపికల వేషధారణలతో ఆకట్టుకున్నారు. వేడుకల సందర్భంగా పాఠశాలలో చిన్నారులు శ్రీకృష్ణుని పాటలకు నృత్యాలు చేశారు. గోపికలు, కృష్ణుని వేషధారణలో చిన్నారులు చేసిన చిలిపిపనులు అందర్నీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఉట్టి కార్యక్రమంలో విద్యార్థులు పోటీపడి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ న్యాయవాది నర్సింహులు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అధ్యాపకులు నారాయణరెడ్డి, నర్సింలు, శ్రీనివాస్ తదితరులు వేడుకలలో పాల్గొన్నారు.

హకీంపేట్, కోస్గి గ్రామీణం, న్యూస్‌టుడే: హకీంపేట్ గ్రామంలోని శ్రీసాయి విద్యాలయం విద్యార్థులు శ్రీకృష్ణ జన్మాష్టమిని ఘనంగా జరుపుకున్నారు. శ్రీకృష్ణ, గోపికల వేషధారణతో ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా ఆంజనేయుని ఆలయం వరకు వెళ్లారు. ఆలయ ప్రాంగణంలో కోలాటాలు, ఆటపాటలతో నృత్యాలు చేసి అలరించారు. అనంతరం చిన్నికృష్ణులు, గోపికలు ఉట్టి కొట్టారు. చిన్నారుల వేషధారణలు అందరిని ఆకట్టుకున్నాయి. వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని చిన్నారులు తెలిపారు.

కోస్గి, న్యూస్‌టుడే: శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో అలరించారు. వందల సంఖ్యలో విద్యార్థులు వేషధారణలతో వచ్చి స్థానిక శివాజీ కూడలిలో కోలాటాలు ఆడుతూ ఉట్లు పగలగొట్టడం చూపరులను ఆకట్టుకుంది. స్థానిక వేద ఉన్నత పాఠశాల విద్యార్థులు శ్రీకృష్ణ గోపికల అలంకరణలతో ర్యాలీగా తరలారు. శివాజీ కూడలిలో ఉట్లు కొట్టే కార్యక్రమం ఏర్పాటు చేయగా, తమ ఆటపాటలతో భక్తిభావం ఉట్టిపడేలా నృత్యాలు చేశారు. చిన్నారులు ఉత్సాహంగా పండగను జరుపుకున్నారు.

దౌల్తాబాద్, న్యూస్‌టుడే: మండలంలో కృష్ణాష్టమి వేడుకలను ఆయా గ్రామస్థులు కన్నుల పండగగా నిర్వహించారు. మండలంలోని నీటూర్ గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయం ఆవరణలో విద్యార్థులు శ్రీ కృష్ణుని వేషధారణతో ఆడిపాడగా... గోపికల నృత్యాలు పలువురిని అబ్బురపరిచాయి. అనంతరం యువకులు పోటాపోటీగా పాల్గొని ఉట్టి పగలగొట్టారు. మండలంలోని గోకపస్లావాద్ పాఠశాలలో విద్యార్థులు చిన్నికృష్ణుని చుట్టూ గోపికల వేషధారణలతో చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామస్థులు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

కోస్గి, న్యూస్‌టుడే: దివి నుంచి భువికి స్వయంగా శ్రీకృష్ణ, గోపికలు దిగి వచ్చినట్లు పట్టణమంతా సందడిగా మారింది. తల్లిదండ్రులు తమ చిన్నారులను గోపికలుగా, శ్రీకృష్ణునిగా ముస్తాబులు చేసి మురిసిపోయారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా పట్టణంలో శ్రీకృష్ణ, గోపికల వేషధారణలతో చిన్నారులు అలరించారు. కోలాటాలు ఆడుతూ, భక్తిపాటలు పాడుతూ అందరినీ భక్తిపారవశ్యంలో ముంచెత్తారు.

బొంరాస్‌పేట, న్యూస్‌టుడే: మండలకేంద్రంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకానంద ప్రైవేటు పాఠశాలకు చెందిన విద్యార్థులు శ్రీకృష్ణ, గోపికల వేషధారణలతో ఊరేగింపు తీశారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వేషధారణలోని విద్యార్థులు ఉట్టి పగలగొట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నర్సింహులు, ప్రధానోపాధ్యాయరాలు చంద్రకళ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

కొడంగల్: శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. పలు గ్రామాల్లో ఉట్టి కొట్టే కార్యక్రమాలను నిర్వహించారు. పాఠశాలల్లో కృష్ణుడి వేషధారణలో అలంకరించిన చిన్నారులచే ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించారు. నర్సరీ నుంచి 1వ తరగతి వరకు చిన్నారులందరిని ఒక్క దగ్గర చేర్చి వేడుకలు నిర్వహించారు. హస్నాబాద్ గ్రామంలో భజన కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

మద్దూరు: శ్రీకృష్ణాష్టమి పర్వదినం పురస్కరించుకొని మండలంలోని వివిధ గ్రామాల్లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. మద్దూరు పాత బస్టాండ్‌లో యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణుడి చిత్రపటానికి పూజలు చేసి ఉట్టి కొట్టారు. భూనీడ్‌లో ఆంజనేయ స్వామి ఆలయం ఆవరణలో, నాగిరెడ్డిపల్లిలో ఉట్టికొట్టారు. ఈ కార్యక్రమంలో మద్దూరు, భూనీడ్ సర్పంచులు వెంకటయ్య, మహిపాల్‌గౌడ్, యాదవ సంఘం నాయకులు మల్లేష్‌యాదవ్, రాములు, బస్వరాజ్‌యాదవ్, జే.మల్లేష్, దస్తప్ప, ఎంపీటీసీ మహదేవ్, వేణుగోపాల్, శ్రీనివాస్, రఘు, బుగ్గప్ప తదితరులు పాల్గొన్నారు.

దుద్యాల, బొంరాస్‌పేట, న్యూస్‌టుడే: మండలంలోని దుద్యాల సమీపంలోని కృష్ణగిరి గుట్టపై వెలిసిన శ్రీకృష్ణ దేవాలయంలో భక్తులు ప్రత్యేకపూజలు చేశారు. కృష్ణాష్టమి సందర్భంగా గ్రామానికి చెందిన భక్తులు నీటి బిందెలతో గ్రామంలో ఊరేగుతూ స్వామివారికి ప్రత్యేకంగా అభిషేకాలు నిర్వహించి పూజలు చేశారు.



ఉట్టి పగులగొడుతున్న చిన్నారులు



వేషధారణలో...



బొంరాస్‌పేటలో...



నీటి బిందెలతో ఆలయానికి వెళ్తున్న భక్తులు



ఊరేగింపులో...



ఉట్లు కొడుతూ ఆనందంగా...



కోలాటం ఆడుతున్న చిన్నారులు

సప్త భజనలు ప్రారంభం



సప్త భజనలు చేస్తున్న భక్తులు

తొగాపూర్, కోస్గి, న్యూస్‌టుడే: శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా సప్తభజన కార్యక్రమాన్ని తొగాపూర్ గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రారంభించారు. ఎనిమిది రోజుల పాటు కొనసాగే ఈ భజన కార్యక్రమం విరామం లేకుండా రేయింబవళ్లు కొనసాగుతుంది. గ్రామస్థులు పలు బృందాలుగా ఏర్పడి ఒక్కొక్క బృందం మూడు గంటల పాటు భజనలు చేస్తూ నిరంతరంగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తారు. శ్రావణమాస ముగింపు అయిన సోమవారం వరకు సప్తభజన కార్యక్రమం ఉంటుందని భక్తులు తెలిపారు.

మద్దూరు, న్యూస్‌టుడే: శ్రావణమాసం పురస్కరించుకొని మద్దూరు కాసువాగు శివాలయంలో సప్తభజన కార్యక్రమం ప్రారంభించారు. 25మంది శివభక్తులు నిరంతరంగా ఐదు రోజుల పాటు సప్తభజన చేయనున్నారు. అనంతరం ప్రత్యేక పూజలతో భజన కార్యక్రమం ముగించనున్నారు. ఈ మేరకు గ్రామ సర్పంచి వెంకటయ్య దంపతులతో గోమాతలకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఉచిత నేత్ర శిబిరం ఏర్పాటు



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

కొడంగల్ పట్టణం, న్యూస్‌టుడే: మనిషి శరీరంలో కన్ను ముఖ్యమైన అవయవమని, దానిని జాగ్రత్తగా కాపాడుకోవాలని మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్‌రెడ్డి, ఆప్తాల్మిక్ వైద్యులు హరినాథ్ నెహ్రూ తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా అంధత్వ నివారణసంస్థ, లయన్స్‌క్లబ్ ఆఫ్ కొడంగల్ వారి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర చికిత్స శిబిరాన్ని ఏర్పాటుచేశారు. ఈ శిబిరంలో 42 మందికి పరీక్షలు నిర్వహించగా, 34మందికి కంటిలో శుక్లాలు గుర్తించి చికిత్స కోసం పాలమూరు జిల్లాలోని కందూరి రాంరెడ్డి ఆసుపత్రికి పంపించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్‌రెడ్డి, వైద్యులు ప్రతాప్ చౌహాన్, అధ్యక్షులు వెంకట్‌రెడ్డి, న్యాయవాది రాములు, శివకుమార్ గుప్తా, నరహరి వశిష్ట, అన్నకిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా జలాలపై కార్యాచరణ

- 9 రోజుల పాటు ప్రజల్లో అవగాహన
- 28న నియోజకవర్గాల్లో ధర్నాలు
- ఐకాస, పాలమూరు అధ్యయన వేదిక రౌండ్‌టేబుల్ సమావేశంలో ప్రకటన



సమావేశంలో పాల్గొన్న వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల నేతలు

మహబూబ్‌నగర్ : కృష్ణాజాలల పంపిణీ, ప్రాజెక్టుల్లో భూములు కోల్పోయిన నిర్వాసితుల కోసం ఉమ్మడి జిల్లాలో కార్యాచరణ ప్రారంభమైంది. తెరాస, భాజపా మినహా అన్ని పార్టీలు ఏకమై ఐక్య ఉద్యమాలకు సిద్ధం అవుతున్నాయి. ఈ నెల 19 నుంచి 27 వరకు తొమ్మిది రోజుల పాటు ఉమ్మడి జిల్లాలోని ప్రజల వద్దకు వెళ్లి అవగాహన కల్పించడంతోపాటు కరపత్రాలను పంపిణీ చేయడానికి ఐక్య కార్యాచరణ ప్రణాళిక రూపొందించింది. పాలమూరు జిల్లాలోని 14 నియోజకవర్గాల కేంద్రాల్లో ఈ నెల 28న ధర్నాలు నిర్వహించాలని, అధికారులకు వినతి పత్రాలు సమర్పించాలని నిర్ణయం తీసుకున్నారు. మహబూబ్‌నగర్‌లోని అన్నపూర్ణ గార్డెన్‌లో పాలమూరు అధ్యయన వేదిక, జిల్లా ఐకాస ఆధ్వర్యంలో సోమవారం రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నేతలతో రౌండు టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అయిదు ప్రధాన డిమాండ్లతో కొత్త కార్యచరణను నేతలు ప్రకటించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని రెండుగా విభజించాలి.. నార్లాపూర్ నుంచి చేపట్టిన డిండి పథకాన్ని వెంటనే ఆపాలి.. కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, కోయిలసాగర్‌లను వెంటనే పూర్తి చేయాలి... నిర్వాసితులకు భూమి, ఇల్లు, ఇంటికో ఉద్యోగం ఇవ్వాలి.. తదితర డిమాండ్లతో కొనసాగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పౌరహక్కుల నేత ప్రొఫెసర్ హరగోపాల్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.. పాలమూరు ప్రజలకు నీళ్లు ఇవ్వకపోతే తీవ్ర నిరాశకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రజాప్రతినిధులు తమ నియోజకవర్గాలకు పరిమితం కాకుండా పాలమూరుకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించాలని కోరారు. ఈ విషయంలో నల్గొండపై వ్యతిరేకత లేదన్నారు. ఇక్కడికి నీళ్లు ఇవ్వకుండా పక్క జిల్లాకు నీళ్లను అందించాలనుకోవడం న్యాయబద్ధంగా లేదన్నారు. పాలమూరు నీటి కోసం సమిష్టిగా ఉద్యమం చేయాలన్నారు.



మాట్లాడుతున్న ఆచార్య హరగోపాల్

- టీ ఐకాస ఛైర్మన్ రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ కృష్ణా జలాల కోసం ఐక్య ఉద్యమ నిర్మించాలన్నారు. నార్లాపూర్ నుంచి నారాయణపేటకు నీళ్లు తీసుకొస్తారని అనుకున్నామని, కానీ డిండికి తీసుకెళ్తున్నారని వాపోయారు. దీని వెనుక కుట్ర ఉందని తాము ఊహించిందే నిజమైందన్నారు. ప్రతిపక్షాలు, ప్రజాసంఘాల ఏకమై రైతుల కళ్లు తుడవాలని కోరారు.
- పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి మాట్లాడుతూ.. ప్రతి చిన్న సమావేశం వివరాలను ప్రభుత్వానికి అందించే ఇంటలిజెన్స్ శాఖ ఇక్కడి ప్రజల పరిస్థితిపై ఎందుకు స్పందించడం లేదన్నారు. నియోజకవర్గాలు, మండలాలు, గ్రామాల నుంచి ఉద్యమాలను తీసుకరావాలని కోరారు. న్యాయం జరిగే వరకు దీర్ఘకాలిక ఉద్యమాలను నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు డీకే అరుణ, చిన్నారెడ్డి, వంశీచంద్‌రెడ్డి, మాజీ ఎంపీ మల్లు రవి, మాజీ ఎమ్మెల్యేలు శ్రీనివాస్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, చంద్రశేఖర్, కృష్ణారెడ్డి, నాయకులు ఒబేదుల్లా కొత్వాల్ (కాంగ్రెస్), బక్కని నర్సింహులు (తెదేపా), కందాళ రామకృష్ణ (సీపీఐ), రాములు (సీపీఎం), కృష్ణ (సీపీఐ ఎంఎల్) , బాబుల్‌రెడ్డి (ఆమ్‌ఆద్మీ పార్టీ), మరియమ్మ (వైకాపా), అనంతరెడ్డి (బార్ అసోసియేషన్), వివిధ పార్టీ నేతలు ఎన్‌పీ వెంకటేశం, హర్షవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపక్షాన ఉండడానికి సిద్ధం : కొత్వాల్



కృష్ణాజలాల వాటా కోసం ప్రజా పక్షాన ఉండడానికి సిద్ధంగా ఉన్నాం. ఇందుకు భవిష్యత్తు ప్రణాళికను రూపొందించుకోవాలి. ఈ ప్రభుత్వం ప్రజా పక్షాన ఉండడానికి సిద్ధంగా లేదు. ఐకాస, పాలమూరు అధ్యయన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సమావేశం ద్వారా మేము ప్రజల పక్షాన నిలిచి పోరాటం చేస్తాం.

సీఎం సమాధానం చెప్పాలి : వంశీచంద్‌రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే



ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఇంజినీర్లు వద్దంటున్న డిండికి నీళ్లు ఎందుకు మళ్లించాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. దీనికి ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి. జిల్లాకు చెందిన మంత్రులు, అధికారపార్టీ ప్రజాప్రతినిధులు పదవులు, గుత్తేదారుల కోసం సీఎం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా మాట్లాడడం లేదు. ప్రజా ఉద్యమానికి ఈ వేదిక పునాది కావాలి. ప్రధానంగా జిల్లా ప్రజలు, కూలీలు, రైతులకు అవగాహన కల్పించాలి.

ఉమ్మడి పోరాటానికి సమయం ఆసన్నం : డీకే అరుణ, గద్వాల ఎమ్మెల్యే



పాలమూరు ప్రజల హక్కులను సాధించుకోవడానికి ఉమ్మడి పోరాటానికి సమయం ఆసన్నమైంది. ప్రజలను మోసపూరిత మాటలతో ఎన్నాళ్లు మభ్యపెట్టాలని చూస్తోంది. 3 సంవత్సరాలుగా ఉమ్మడి జిల్లాలోని ప్రస్తుత ప్రాజెక్టుల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. ప్రాజెక్టుల్లో భాగంగా నిర్వాసితులకు 2013 జీవో ప్రకారం పరిహారాన్ని చెల్లించాలి. కార్యాచరణలో పేర్కొన్న అయిదు డిమాండ్లపై ఉద్యమం చేద్దాం.

మన నీరు మనకే నినాదంతో ముందుకు : మాజీ ఎమ్మెల్యే దయాకర్ రెడ్డి



మన నీరు మనకే నినాదంతో ఐక్య కార్యాచరణతో ముందుకు పోవాలి. తెలంగాణ ఉద్యమం సమయంలో ఐకాస పిలుపునివ్వడంతో ఉద్యమానికి ముందుకు వచ్చాం. కృష్ణ జలాలపై ఐక్యంగా పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నాం.

అధికార పార్టీ ప్రజాప్రతినిధులు మాట్లాడాలి : మాజీ ఎమ్మెల్యే యెన్నం



అధికార పార్టీ ప్రజాప్రతినిధులు ప్రజల కోసం మాట్లాడాలి. కనీసం ముఖ్యమంత్రిని కలుసుకోవడానికి అనుమతి కూడా ఇప్పించలేకపోతున్నారు. అలాంటప్పుడు వారికి పదవులు ఎందుకు.? జిల్లాలో కుర్చీ వేసుకొని ప్రాజెక్టులు కట్టిస్తానన్న సీఎం ఇక్కడి ప్రజలపై కసి తీర్చుకుంటున్నారు.

పునరుజ్జీవం పాలమూరులో అమలు చేయాలి : చిన్నారెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే



పునరుజ్జీవం పథకాన్ని మొదటగా మహబూబ్‌నగర్‌లో అమలు చేయాలి. ఎందుకంటే అన్నింటికంటే వెనుకబడిందే పాలమూరు జిల్లానే. ఈ ప్రాంతానికే నీళ్లు లేవు. ఈ నేపథ్యంలో ఇక్కడి నుంచి పక్క జిల్లాకు నీటిని అందిస్తామనడం ఎంత వరకు సమంజసం. తెలంగాణ వస్తే ఏదో జరుగుతుందని ప్రజలు ఊహించుకున్నారు. ప్రభుత్వానికి నిర్దుష్టమైన ప్రణాళిక లేదు. ఈ రోజు చెపుతారు. రేపు మారుస్తారు. అస్పష్ట విధానాలతో మహబూబ్‌నగర్ ప్రజలు నష్టపోతున్నారు.

మాా పార్టీ మద్దతు ఉంటుంది : బక్కని



డిండి ప్రాజెక్టు 1940లో ప్రారంభమై 1945లో పూర్తైంది. అప్పుడు అచ్చంపేటలోని ఊర్లు మునిగిపోయాయి. ఇప్పుడేమో మనకు వచ్చే నీళ్లు డిండికి పోతున్నాయి. దీనిపై అందరూ ఒక్కటై పోరాడాలి. కృష్ణాజలాల వాటాపై జరుగుతున్న పోరాటంలో తెదేపా మద్దతు ఉంటుంది.

మళ్లీ అన్యాయం జరుగుతోంది : మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి



కృష్ణా జలాల్లో ఉమ్మడి పాలమూరుకు మళ్లీ అన్యాయం జరుగుతోంది. ఇందుకోసం ఐక్య ఉద్యమాలు చేయాలి. కల్వకుర్తి ప్రాజెక్టులపై అనేక డిమాండ్లను ప్రభుత్వం ఆమోదించాలి. బలమైన ఉద్యమం చేసి చరిత్ర సృష్టించాలి.

బీఈడీ ప్రథమ సంవత్సర సెమిస్టర్ పరీక్ష ఫలితాలు

వీరన్నపేట (మహబూబ్‌నగర్) : పీయూ పరిధిలోని బీఈడీ ప్రథమ సంవత్సర ప్రథమ సెమిస్టర్ ఫలితాలను ఉపకులపతి ఆచార్య రాజారత్నం, రిజిస్ట్రార్ ఐ.పాండురంగారెడ్డి సోమవారం విడుదల చేశారు. పరీక్షకు 1,388 మంది హాజరు కాగా 704 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అయిదుగురు పరీక్ష సమయంలో చూచిరాతకు పాల్పడుతూ పట్టుబడ్డారు. పునర్ మూల్యాంకనానికి ఈ నెల 28లోగా సంబంధిత కళాశాలల్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఫలితాలతో పాటు దరఖాస్తులను www.palamuruuniversity.comలో అందుబాటులో ఉంచినట్లు చెప్పారు.

17 నుంచి 22 వరకు ఎస్‌జీఎఫ్ జిల్లాస్థాయి ఎంపికలు

మహబూబ్‌నగర్ అర్బన్, న్యూస్‌టుడే : ఈ నెల 17 నుంచి 22 వరకు జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో జిల్లాస్థాయి ఎంపికలు నిర్వహిస్తున్నట్లు ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.హనుమంతుగౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అండర్-14, 17 విభాగంలో నిర్వహించే ఈ జిల్లాస్థాయి ఎంపికలకు ఆసక్తి గల క్రీడాకారులు (బాల, బాలికలు) సంబంధిత పాఠశాలల బోనఫైడ్‌తో హాజరు కావాలన్నారు. ఈ నెల 17న జిల్లా స్టేడియం గ్రౌండ్‌లో కిక్‌బాక్సింగ్, బాక్సింగ్, 19న గెలాక్సీ పాఠశాలలో చదరంగం, టేబుల్ టెన్నిస్, 22న జడ్పీ మైదానంలో త్రోబాల్, నెట్‌బాల్, 22న బాలుర జూనియర్ కళాశాల టెన్నీకాయిట్‌కు ఎంపికలు ఉంటాయన్నారు.

అథ్లెటిక్స్ పోటీల్లో జిల్లాకు 4 స్వర్ణాలు

మహబూబ్‌నగర్ అర్బన్, న్యూస్‌టుడే : తెలంగాణ రాష్ట్రస్థాయి అంతర్ జిల్లాల అథ్లెటిక్స్ పోటీల్లో జిల్లాకు 12 పతకాలు వరించాయి. ఈ నెల 12, 13 తేదీల్లో గచ్చిబౌలిలో జరిగిన తెలంగాణ రాష్ట్రస్థాయి అంతర్ జిల్లాల అథ్లెటిక్స్ పోటీల్లో జిల్లాకు 4 బంగారు పతకాలు, 5 వెండి, 3 కాంస్య పతకాలను క్రీడాకారులు సాధించారు. పతకాలు సాధించిన వారిని తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ సంఘం కార్యదర్శి రంగారావు అభినందించి పతకాలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ సంఘం కార్యదర్శి రాజేంద్రప్రసాద్, కోచ్‌లు పాల్గొన్నారు.

పతకాలు సాధించిన విద్యార్థులు : అండర్ 14 విభాగం హైజంప్‌లో సీహెచ్.రమేష్, అండర్ 20 విభాగంలో ట్రిపుల్ జంప్‌లో కె.రాజు, ఎం.నారాయణ 10వేల మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకాలు సాధించారు. అండర్- 16 విభాగంలో హామర్ త్రోలో చక్రవర్తి, అండర్- 20 లాంగ్‌జంప్‌లో కె.రాజు, అండర్- 14 బాలికల లాంగ్‌జంప్‌లో స్వరూప, అండర్- 16 విభాగంలో డిస్కస్‌త్రోలో సంకీర్తన, 3వేల రేస్‌వాక్‌లో వి.సంధ్య, 1500 మీటర్ల పరుగు పందెంలో కె.జ్యోతి వెండి పతకాలు సాధించారు. బాలుర అండర్- 16 విభాగం షాట్‌పుట్‌లో శివనాయక్, బాలికల అండర్- 14 హైజంప్‌లో మహేశ్వరి, అండర్- 18 విభాగంలో 800 మీటర్ల పరుగుపందెంలో భానుప్రియ కాంస్య పతకాలు సాధించారు.



పతకాలు సాధించిన విద్యార్థులతో రాష్ట్ర అథ్లెటిక్స్ సంఘం కార్యదర్శి రంగారావు, జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్ తదితరులు

జనరల్ ఆస్పత్రిలో మార్పులకు చర్యలు



ఆస్పత్రిని పరిశీలిస్తున్న వైద్యాధికారులు

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో మార్పులకు అధికారులు చర్యలు ప్రారంభించారు. ఈ మేరకు సోమవారం జనరల్ ఆస్పత్రి పర్యవేక్షకులు డా.రాంకిషన్, ఆస్పత్రి ఆర్ఎంవో డా.శ్రీనివాసరాజులు ఆస్పత్రిని పరిశీలించారు. ఆస్పత్రి లోపల, బయట 32 సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. దీనితో పాటు త్వరలోనే రోగుల బంధువులకు పాస్‌లు ఇచ్చి లోపలికి అనుమతిస్తామని, ఒక రోగి వద్ద ఒకరు మాత్రమే సంరక్షకులు ఉండే విధంగా చూస్తామని అన్నారు. ఫలితంగా ఆస్పత్రి శుభ్రంగా ఉండటంతో పాటు ఇన్‌ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉండదని అన్నారు. రోగుల బంధువులు రాత్రి సమయంలో విశ్రాంతి తీసుకునేందుకు మహిళలకు, పురుషులకు వేర్వేరుగా విశ్రాంతి షెడ్లను ఏర్పాటు చేస్తామని చెప్పారు. వాటిలో టీవీలను సైతం ఏర్పాటు చేస్తామన్నారు. ఇప్పటికే అత్యాధునిక వసతులతో కూడిన ప్రసూతి గది నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయని అన్నారు.

ఉత్తమ సేవకు పురస్కారం

గుర్తించిన ప్రభుత్వం ● స్వాతంత్ర్య దినోత్సవాన ప్రదానం

వారు పనిలోనే నిమగ్నమయ్యారు.. ప్రశంసలు.. అవార్డులు కోరుకోలేదు.. వారు చేస్తున్న సేవలను గుర్తించి ఆయా శాఖల వారికి అవార్డులు ఇచ్చారు.. కొందరు పని చేస్తున్న శాఖలో మంచి పనితీరు కనబరిస్తే.. మరికొందరు ఉద్యోగ విరమణ తరవాత కూడా స్కౌట్స్ అండ్ గైడ్స్ వంటి సంస్థల్లో స్వచ్ఛందంగా పని చేస్తున్నారు.. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ రంగాల్లో ఉత్తమ సేవలు అందించిన వారికి తెలంగాణ ప్రభుత్వం పురస్కారాలను ప్రకటించింది. మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు వీరికి పురస్కారాలు అందించనున్నారు.

– న్యూస్‌టుడే, వీరన్నపేట (మహబూబ్‌నగర్), నారాయణపేట పట్టణం, గండీడ్

ఉత్తమ పనితీరు


శంకరయ్య

అగ్నిప్రమాదాలు.. అనుకోని ఘటనలు జరిగిన సమయంలో నారాయణపేటలో పని చేస్తున్న కొనెటి శంకరయ్య చక్కటి పనితీరు కనబరిచారు. 1984లో ఫైర్‌మెన్‌గా ఉద్యోగ జీవితం ప్రారంభించిన ఆయన ఈ నెల చివరన లీడింగ్ ఫైర్‌మెన్‌గా ఉద్యోగ విరమణ పొందుతున్నారు. 1984 నుంచి 1990 వరకు అచ్చంపేట, అమ్రాబాద్ ప్రాంతాల్లో పని చేసే సమయంలో అటవీ ప్రాంతాల్లో మంటలు వ్యాపిస్తే అదుపులోకి తీసుకువచ్చేందుకు తీవ్రంగా శ్రమించారు. దీంతోపాటు 2011లో మహబూబ్‌నగర్ పాల్కొండలోని బావిలో ఇద్దరు పడి మృతి చెందారు. మృతదేహాలు బయటికి రాకపోవడంతో రెండు రోజులపాటు తోటి సిబ్బందితో తీవ్రంగా శ్రమించి ఈయన బయటికి తీశారు. అదే ఏడాది మోటర్‌లైన్ ప్రాంతంలో పెద్ద అగ్నిప్రమాదం సంభవిస్తే ఎక్కువ ఆస్తినష్టం జరుగకుండా చూశారు. ఆయన సేవలకు శాఖ తరఫున సేవా పతకం సైతం అందజేశారు. ప్రస్తుతం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి అవార్డుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. తన సేవలను గుర్తించి ప్రభుత్వం పురస్కారానికి ఎంపిక చేయడం ఆనందంగా ఉందని శంకరయ్య తెలిపారు. ఉద్యోగ విరమణ సమయంలో ప్రభుత్వం అవార్డు ఇవ్వడం మరిచిపోని అనుభవం అన్నారు.

ప్రజాసేవే పరమార్థంగా..


జయమ్మ

నేను నా కుటుంబం బాగుంటే చాలు అనుకునే రోజుల్లో ఎవరో తెలియని, ఆపదలో ఉన్న వారికి భరోసా కల్పిస్తూ సేవలందించిన జయమ్మ రాష్ట్ర ప్రభుత్వం నుంచి పురస్కారం అందుకోనున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి చెందిన పేదింటి బిడ్డ జయమ్మ పాఠశాల విద్య ఇక్కడే పూర్తి చేశారు. ఇంటర్ పూర్తయిన తరవాత ఇక్కడే ప్రైవేటు వైద్య కళాశాలలో జీఎన్‌ఎం కోర్సులో చేరారు. అదే సమయంలో వివాహం కాగా భర్త ప్రోత్సాహంతో చదువు పూర్తి చేశారు. 2006లో రంగారెడ్డి జిల్లా యాలాల్ మండల ప్రభుత్వ ఆసుపత్రిలో విధుల్లో చేరిన ఆమె విధుల్లో మమేకమయ్యేవారు. వైద్యులు ఉన్నా లేకున్నా రోగులకు అందుబాటులో ఉంటూ సేవలందించేవారు. 2009లో బదిలీపై గండీడ్ మండలంలోని మహమ్మదాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి జీఎన్‌ఎం నర్సుగా బదిలీ అయ్యారు. అప్పటి నుంచి మండలంలో ఆమె అందిస్తున్న సేవలతో గ్రామీణుల అభిమానం చూరగొన్నారు. ఈ క్రమంలో పలు పురస్కారాలు అందుకున్నారు. 2014లో రాష్ట్ర మంత్రి మహేందర్‌రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ స్టాఫ్ నర్స్‌గా ప్రతిభ పురస్కారం అందుకున్నారు. 2016లో రంగారెడ్డిజిల్లా జడ్పీ ఛైర్మన్ సునీత చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. 2017 జనవరి 26న జిల్లా కేంద్రంలో జరిగిన రిపబ్లిక్ ఉత్సవాల్లో జయమ్మ సేవలకుగాను కలెక్టర్ రొనాల్డ్‌రోస్ ఇతర అధికారుల చేతుల మీదుగా పురస్కారాలను అందుకున్నారు. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వ పురస్కారానికి ఎంపికయ్యారు. సేవపై ఆసక్తితోనే నర్సుగా చేరానని చెప్పిన జయమ్మ స్నేహితులు, కుటుంబసభ్యులు, తోటి సిబ్బంది సహకారం నాకు ఈ అవార్డు రావడానికి కారణమన్నారు. ఈ పురస్కారంతో తన బాధ్యత మరింత పెరిగిందన్నారు.

విద్యార్థి దశ నుంచీ..


రాజగోపాల్

విద్యార్థి దశ నుంచి స్కౌట్స్ అండ్ గైడ్స్ అంటే ఆసక్తి పెంపొందించుకొని ఉద్యోగ విరమణ తరవాత కూడా అదే సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు ఎం.రాజగోపాల్. జిల్లా కేంద్రంలోని శ్రీనివాస కాలనీకి చెందిన ఈయన 1957లో గాంధీరోడ్ పాఠశాలలో ఏడో తరగతి చదివే సమయంలో ఏనుగొండ ప్రాంతంలో రైలు ప్రమాదం జరిగింది. ఆ సమయంలో సహాయక చర్యలకు విద్యార్థులను స్కౌట్స్ అండ్ గైడ్స్ తరఫున తీసుకెళ్లారు. అప్పటి నుంచి స్కౌట్స్ అండ్ గైడ్స్‌పై మరింత ఇష్టం పెరిగింది. స్కౌట్ అండ్ గైడ్స్‌లో ఆయన చూపిన ప్రతిభకు 1958లో రాష్ట్రపతి బాబూ రాజేంద్రప్రసాద్, 1971లో రాష్ట్రపతి వి.వి.గిరిల నుంచి అవార్డులు అందుకున్నారు. మున్సిపల్ శాఖలో ఉద్యోగం వచ్చినప్పటికి ఉద్యోగ బాధ్యత నిర్వర్తిస్తూ స్కౌట్స్ అండ్ గైడ్స్ పని చేశారు. ఉద్యోగ విరమణ తర్వాత పూర్తి స్థాయిలో పని చేస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఆయన సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం సామాజిక కార్యకర్తలు, స్కౌట్స్ అండ్ గైడ్స్ విభాగంలో ఎంపిక చేయడం ఆనందంగా ఉందని రాజగోపాల్ తెలిపారు. మరింత చక్కగా పని చేసేందుకు ప్రయత్నిస్తానని అన్నారు.

వివాహం తరవాత చదువు..


వెంకటలక్ష్మి

పాఠశాల ఉపాధ్యాయురాలిగా పని చేసే సమయంలో స్కౌట్స్ అండ్ గైడ్స్‌పై అభిమానం పెరిగి ఉద్యోగ విరమణ తరవాత కూడా వెంకటలక్ష్మి అందులోనే పని చేస్తున్నారు. ఆమె వివాహం అయ్యే సమయానికి కేవలం నాలుగో తరగతి వరకు మాత్రమే చదివారు. వివాహం తరవాత ఉన్నత చదువులు చదివి ఎస్జీటీగా ఉద్యోగం సాధించారు. కొనపాలమూరు పాఠశాలకు వచ్చిన సమయంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ విభాగం పనితీరు చూసి అకర్షితురాలై అప్పటి నుంచి స్కౌట్స్ అండ్ గైడ్స్ కోసం పని చేస్తున్నారు. ఉద్యోగ విరమణ తరవాత కూడా ప్రస్తుతం కీలకంగా పని చేస్తున్నారు. ఉపాధ్యాయురాలిగా ఉన్న సమయంలో 1996లో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా, 2000 సంవత్సరంలో రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, 2003లో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అప్పటి రాష్ట్రపతి అబ్దుల్‌కలాం చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు.

వృక్ష ప్రేమికుడు

అమరచింత : మొక్కలంటే ఆ ఉపాధ్యాయుడికి ప్రాణం.. మొక్కలు పెంచండి.. అని చెప్పడమే కాదు.. దాన్ని ఆచరణలో పెట్టారు.. మొక్కలు నాటి వాటి సంరక్షణకు సొంతంగా డబ్బులు వెచ్చించి రక్షణ చర్యలు చేపట్టి.. మిగిలిన వారికి స్ఫూర్తిగా నిలిచిన ఉపాధ్యాయుడు పాండుకు జిల్లా అధికారులు హరితమిత్ర పురస్కారానికి ఎంపిక చేశారు. అమరచింత మండల కేంద్రానికి పాండు జడ్పీ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు.. 2010 నుంచి సొంత ఖర్చులతో మొక్కలు తెచ్చి వాటికి రక్షణ కంచెలు ఏర్పాటు చేసి వేల మొక్కలకు ఆయన ప్రాణం పోశారు.. పాఠశాల ఆవరణలో దాదాపు 200 మొక్కలు, మండల కేంద్రం సమీపంలోని ఆశ్రమంలో దాదాపు వేయి మొక్కలు నాటి పెంచారు.. ఇలా ఆయన ఒక్కరే దాదాపు 2వేల మొక్కల పెంపకానికి కృషి చేశారు.. గత ఏడాది ఉమ్మడి జిల్లాలోనూ హరితమిత్ర పురస్కారానికి ఎంపిక కావడం గమనార్హం.. ప్రస్తుతం వనపర్తి జిల్లాకు హరితమిత్ర పురస్కారానికి ఎంపిక అయ్యారు.



అమరచింత జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో పెరిగిన చెట్లు
పాండు , సైన్స్ ఉపాధ్యాయుడు

స్టేషన్ ఫైర్ అధికారికి రాష్ట్రపతి పతకం


రాజు

మహబూబ్‌నగర్ (నేరవిభాగం) : మహబూబ్‌నగర్ ఫైర్ స్టేషన్ అధికారిగా తాత్కాలిక బాధ్యతలు నిర్వర్తిస్తున్న రాజుకు రాష్ట్ర ప్రభుత్వం సోమవారం రాష్ట్రపతి మెడల్ ప్రకటించింది. స్వాతంత్ర్య దినోత్సవం నేపథ్యంలో ఈయన చేసిన సేవలను గుర్తించిన ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. 1982లో ఫైర్‌మెన్‌గా నియామకం అయిన ఈయన 2001 సంవత్సరంలో లీడ్ ఫైర్‌మెన్‌గా, 2012లో స్టేషన్ ఫైర్ అధికారిగా పదోన్నతి పొందారు. తన సేవలను గుర్తించి ప్రభుత్వం పథకం ప్రకటించడం ఆనందంగా ఉందని రాజు అన్నారు. ప్రస్తుతం మరింత బాధ్యత పెరిగిందని, మరింత మెరుగైన సేవలు అందించేందుకు ప్రయత్నిస్తానని చెప్పారు. వచ్చే ఏడాది రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ఆయన అవార్డు అందుకొనున్నారు.

ఉత్తమ డిప్యూటీ జైలర్‌గా సుధాకర్‌రెడ్డి



మహబూబ్‌నగర్ (నేరవిభాగం) : జైళ్ల శాఖ పంద్రాగస్టు నేపథ్యంలో ఉత్తమ పనితీరు కనబరిచిన ఉద్యోగుల జాబితాను ప్రకటించింది. జిల్లా జైలులో పని చేస్తున్న డిప్యూటీ జైలర్ సుధాకర్‌రెడ్డి ఉత్తమ డిప్యూటీ జైలర్‌గా ఎంపిక అయ్యారు. జైలు అధికారులు, సిబ్బంది సహకారంతోనే ఉత్తమ డిప్యూటీ జైలర్‌గా ఎంపిక అయ్యాయని సుధాకర్‌రెడ్డి తెలిపారు.

రుబెల్లా వ్యాక్సినేషన్ వివరాల నమోదులో పొరపాట్లు చేయొద్దు

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశ పెడుతున్న రుబెల్లా వ్యాక్సిన్ కార్యక్రమంలో వివరాల నమోదులో ఎలాంటి నిర్లక్ష్యం చేయొద్దని జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.రజని కోరారు. సోమవారం జిల్లాలోని డాటా ఎంట్రీ ఆపరేటర్లు, రిపోర్టింగ్ సిబ్బందితో ఆమె సమావేశం ఏర్పాటు చేశారు. ఏ రోజు వ్యాక్సిన్ ఇచ్చిన చిన్నారుల వివరాలు ఆ రోజు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని చెప్పారు. వివరాల నమోదు పక్కగా ఉండాలని, ఏ మాత్రం పొరపాటు చేసిన పిల్లలకు నష్టం కలుగుతుందని తెలిపారు. టీకాలు వేసిన వివరాలను నమోదు చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా యాప్ రూపకల్పన చేయడం జరిగిందని అన్నారు. వాటి ద్వారా సైతం వైద్యాధికారులు వివరాలు నమోదు చేసేందుకు అవకాశం ఉందని చెప్పారు. మాస్ మీడియా అధికారి వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. రుబెల్లా వ్యాక్సిన్‌పై విస్తృతంగా అవగాహన కలిగించే కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. చాలా మందికి దీనిపై అపోహలు ఉన్నాయని, వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బందిపై ఉందని చెప్పారు. రుబెల్లాకు సంబంధించిన ప్రచార సామాగ్రిని క్షేత్రస్థాయిలోకి పంపించడం జరిగిందని, దానిని విస్తృతంగా పంపిణీ చేయాలని ఆదేశించారు. సమావేశంలో హెల్త్‌ఎడ్యుకేటర్ నాగరాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.



సమీక్ష నిర్వహిస్తున్న అదనపు వైద్యాధికారి డా.రజని



వారందరిదీ గ్రామీణ నేపథ్యం...వారంతా పదేళ్ల లోపున్నవారే... కేవలం మూడు నుంచి ఆరు నెలల శిక్షణ తీసుకొని ఏకంగా జాతీయ స్థాయి మినీ సబ్‌జూనియర్స్ సాఫ్ట్‌బాల్ పోటీల్లో ప్రతిభ చాటారు. తల్లిదండ్రులు, శిక్షకుల నుంచి అందుతున్న ప్రోత్సాహాన్ని అందిపుచ్చుకొని తమలోని క్రీడా నైపుణ్యాలకు పదును పెట్టారు. గత నెల 28 నుంచి 30 వరకు హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో రన్నరప్‌గా నిలిచి ఏకంగా నలుగురు బాలురు జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. చిరు ప్రాయంలోనే నెల్లూరులో ఈనెల 9 నుంచి 12 వరకు జరిగిన జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచి తెలంగాణ జట్టు నాలుగో స్థానంలో నిలిపేందుకు తమవంతు పాత్ర పోషించారు. జాతీయ స్థాయిలో ఆకట్టుకున్న పదేళ్ల బుడతలతో 'న్యూస్‌టుడే' ముచ్చటించింది.

– న్యూస్‌టుడే, మహబూబ్‌నగర్ క్రీడలు

సాఫ్ట్‌బాల్‌లో తలపడుతున్న దృశ్యం

చిచ్చరపిడుగులు

పదేళ్ల ప్రాయంలోనే జాతీయ స్థాయిలో ప్రతిభ

సాఫ్ట్‌బాల్‌లో నిలకడగా రాణిస్తున్న వైనం

భారత జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తా..

జిల్లా కేంద్రానికి సమీపంలోని బండమీదిపల్లికి చెందిన సాయికుమార్ యాదవ్ ఏడో తరగతి చదువుతున్నాడు. నాలుగు నెలలుగా స్టేడియం మైదానంలో శిక్షకులు సాదిక్‌అలీ, తాహెర్ వద్ద సాఫ్ట్‌బాల్‌లో శిక్షణ పొందుతున్నాడు. గత నెలలో హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ మినీ సబ్ జూనియర్స్ పోటీల్లో ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లో ఏకంగా 6 పరుగులు చేశాడు. రంగారెడ్డిపై 2, నిజామాబాద్‌పై 2, ఫైనల్స్‌లో నిజామాబాద్‌పై 2 పరుగులు చేసి జట్టు రెండో స్థానంలో నిలపడంలో కృషి చేశాడు. జట్టులో సెకండ్ బేస్ స్థానంలో ఆడుతూ జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. నెల్లూరులో జరిగిన జాతీయ స్థాయి టోర్నీలో తెలంగాణ తరఫున పిచ్చర్‌గా రాణించాడు. సాఫ్ట్‌బాల్‌లో భారత జట్టు తరఫున భవిష్యత్తులో తప్పక రాణిస్తానని చెప్పాడు.



సాయికుమార్ యాదవ్

ఒకే బంతికి ముగ్గురి వికెట్లు

కొడంగల్‌కు చెందిన సంతోష్ నాయక్ నాలుగు నెలలుగా పీఈటీ ప్రోత్సాహంతో సాఫ్ట్‌బాల్‌లో నిలకడగా రాణిస్తున్నాడు. రాష్ట్ర స్థాయిలో ఏ జట్టు క్రీడాకారుడు చేయని విధంగా హోమర్ (సిక్స్) పరుగులు సాధించాడు. అలాగే ఉత్తమ పిచ్చర్‌గా (బౌలర్)నూ ప్రతిభ చాటాడు. ఒకే బంతికి నిజామాబాద్ జట్టులోని ముగ్గురు క్రీడాకారులను పెవిలియన్‌కు పంపించాడు. అలాగే రంగారెడ్డి జట్టులోని ముగ్గురు క్రీడాకారులను అవుట్ చేశాడు. శిక్షకులు తాహెర్ వద్ద సాధన చేస్తూ ఉత్తమ పిచ్చర్‌గా రాష్ట్రస్థాయిలో జిల్లా జట్టు రన్నర్స్‌గా నిలపడంలో ఈయన కృషి ఎనలేనిది. జట్టుకు ప్రధాన పిచ్చర్‌గా సేవలందిస్తూ జాతీయ స్థాయి టోర్నీల్లో మరెన్నో వికెట్లు తీయాలన్నదే తన ధ్యేయమంటున్నాడు సంతోష్ నాయక్.



సంతోష్‌నాయక్



అభినయ్‌గౌడ్

ఉత్తమ బ్యాటర్‌గా రాణింపు

పట్టణానికి చెందిన అభినయ్‌గౌడ్ ఏడో తరగతి చదువుతున్నాడు. ఆరు నెలలుగా స్టేడియం మైదానంలో సాఫ్ట్‌బాల్ శిక్షకుల వద్ద సాధన చేసి హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి టోర్నీలో రాణించాడు. జిల్లా జట్టులో ఫస్ట్ బేస్ స్థానంలో ఆడుతూ ప్రతిభ చాటాడు. తను ఆడిన తొలి రాష్ట్ర స్థాయి టోర్నీలోనే ఉత్తమ బ్యాటర్‌గా నిలిచాడు. ఉదయం సాయంత్రం రెండు గంటల చొప్పున మైదానంలో సాధన చేసినట్లు వివరించాడు. నెల్లూరు జాతీయ స్థాయిలో కెప్టెన్‌ను సమన్వయపరుస్తూ పరుగులు సాధిస్తూ జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. క్రీడా కోటాలో పైలట్‌గా సీటు సాధిస్తానని చెప్పుకొచ్చాడు అభినయ్‌గౌడ్.

పీఈటీ ప్రోత్సాహంతో జాతీయ స్థాయికి...

జిల్లా కేంద్రంలోని విలీన గ్రామమైన ఎదిరకు చెందిన శివశంకర్ అక్కడి జడ్పీ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి చదువుతున్నాడు. పీఈటీ మేరిపుష్ప శిక్షణలో జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ క్రీడాకారుడిగా ఎదిగాడు. జట్టులో రైట్ అవుట్ స్థానంలో రాణిస్తున్నాడు. స్లగ్గింగ్, పిచ్చింగ్‌లో తనకు తానే సాటిఅని నిరూపించాడు శివ శంకర్. రంగారెడ్డిపై రెండు క్యాచ్‌లు, మొత్తం జట్టుకు 8 పరుగులు సాధించి పెట్టాడు. జట్టు రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానంలో నిలపడంలో కీలక పాత్ర పోషించి సెలక్టర్ల దృష్టిని ఆకట్టుకొని జాతీయ స్థాయికి ఎంపికయ్యాడు. అంతర్జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ క్రీడాకారుడిగా రాణించాలన్నదే తన ధ్యేయమంటున్నాడు శివశంకర్.



శివశంకర్

- జిల్లా జైలులో ప్రారంభించిన అధికారులు
- పద్దెనిమిది రోజులపాటు అవగాహన కార్యక్రమం
- ఖైదీల్లో కనిపిస్తున్న మార్పు

జైళ్లలో నేరస్థులు అందరూ కలిసి మళ్లీ నేరాల వైపు ఆలోచన చేయడం.. కొత్త స్నేహాలను పెంచుకొని దొంగతనాలకు ప్రణాళికలను వేసుకోవడం ఇప్పటి వరకు చూశాం.. కాని ఇకనుంచి జైళ్లలో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా అధికారులు చూస్తున్నారు.. 'ఉన్నతి' కార్యక్రమం ద్వారా వారిలో మార్పులకు చర్యలు తీసుకుంటున్నారు.. వారు చేసిన మంచి పనులు చర్చించడం.. వారు చేసిన తప్పిదాలను గుర్తించి చెప్పడం.. వారి వల్ల కుటుంబం ఎంతమేర నష్టపోయిందో వివరించడంతో చాలామందిలో మార్పులు కనిపిస్తున్నాయి.. విడుదల తరవాత పాత కక్షలతో హత్యలు చేద్దామని.. మళ్లీ దొంగతనాలు చేద్దామని అనుకున్న వారు మంచిదారిలో నడిచే విధంగా చేస్తున్నారు..

- న్యూస్‌టుడే, మహబూబ్‌నగర్ (నేరవిభాగం)



అత్యాధునిక వసతులతో ఖైదీలు నిర్మించిన శిక్షణ భవనం

సత్ప్రవర్తనకు ఉన్నతి



ప్రతీకారం తీర్చుకోవాలని.. : నేను హత్య కేసులో జైలుకు వచ్చాను. నేను జైలుకు వచ్చే విధంగా చేసిన వారిపై ప్రతీకారం తీర్చుకోవాలని అనుకున్నా. కాని ఉన్నతి శిక్షణతో నాలో చాలా మార్పు వచ్చింది. శత్రుత్వం పెట్టుకుంటే ఏమీరాదని, ప్రేమతో ఉంటే పది మందితో కలిసి ఉండవచ్చనే విషయాన్ని శిక్షణ ద్వారా తెలుసుకున్నా.

- చెన్నయ్య, తిమ్మాజిపేట



ఆలోచన మారింది : నేను మొదట ద్విచక్ర వాహనం దొంగతనం చేసి జైలుకు వచ్చి వెళ్లా. ఆ తరవాత రెండోసారి నా స్నేహితుడు ద్విచక్ర వాహనం దొంగతనం చేసి నన్ను ఇరికించాడు. బయటికి వెళ్లిన తరవాత అతడిని ఏదైనా నేరంలో ఇరికించాలనే ఆలోచన ఉండేది. కాని ఉన్నతి కార్యక్రమం తరవాత మార్పు వచ్చింది. నాకు విడియోగ్రఫీ, మిక్సింగ్ పాయింట్‌లో అనుభవం ఉంది. బయటికి వెళ్లిన తర్వాత వాటిని ఏర్పాటు చేసుకొని మంచిగా జీవనం సాగిస్తాను.

- సయ్యద్ అజ్మత్, మహబూబ్‌నగర్

జిల్లా జైలులోని ఖైదీల్లో సత్ప్రవర్తన తీసుకు వచ్చేందుకు జైళ్ల శాఖ ఉన్నతి కార్యక్రమాన్ని ప్రారంభించింది. ప్రస్తుతం జిల్లా జైలులో 180 మంది ఖైదీలు ఉన్నారు. వీరిలో పదే పదే నేరాలు చేసేవారు, కొత్తగా నేరాలు చేసి జైలుకు వచ్చిన వారిని నలభై మందిని ఎంపిక చేశారు. వారికి వరంగల్ సెంట్రల్ జైల్ నుంచి ఉన్నతి కార్యక్రమంలో నాలుగు నెలలుగా శిక్షణ పొందిన తిలక్‌ను శిక్షణ ఇవ్వడానికి ఎంపిక చేశారు. పద్దెనిమిది రోజులపాటు వీరికి వివిధ అంశాలపై శిక్షణ ఇస్తారు. వీరిలోనే ఆసక్తి కలిగిన ఖైదీలకు శిక్షణ ఇచ్చి వారిని ఇతర ఖైదీలకు శిక్షణ ఇచ్చేవిధంగా తయారు చేస్తారు. దీని కోసం ప్రత్యేకంగా ఏసీ హాల్‌ను అధికారులు సిద్ధం చేశారు. మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమయ్యే శిక్షణ సాయంత్రం వరకు సాగుతుంది. మున్ముందు కూడా శిక్షణ కొనసాగించనున్నారు. దీంతో జైలుకు వచ్చే వారి సంఖ్య తగ్గుతుందని అధికారుల ఆలోచన.

ప్రణాళిక ప్రకారం అవగాహన : ఉన్నతి కార్యక్రమంలో ప్రధానంగా పదే పదే నేరాలు చేసి వచ్చే వారితోపాటు మళ్లీ బయటికి వెళ్లి నేరాలు చేయాలని అనుకునే వారిని గుర్తించి శిక్షణ ఇస్తున్నారు. వీరితోపాటు మొదటిసారి నేరం చేసి జైలుకు వచ్చిన వారికి కూడా అవకాశం ఇస్తున్నారు.

- వీరు మళ్లీ నేరాల వైపు వెళ్లకుండా, మళ్లీ జైలు మొహం చూడకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రధానంగా బృంద చర్చలు ఏర్పాటు చేసి వారు చేసిన మంచి పనులపై ఒకరి అభిప్రాయం ఒకరు చెప్పుకొనే విధంగా చేస్తారు. వారు చేసిన మంచి పనులను ఒకరికి ఒకరు మెచ్చుకుంటారు.
- అనంతరం పొరపాట్లను చెప్పుకొంటారు. వారే అందులో ఎలాంటి పొరపాట్లు, తప్పులు చేశారనే విషయంపై చర్చిస్తారు. మంచి చెప్పినప్పుడు అభినందనలు.. తప్పు చేసినప్పుడు అదే విధంగా పొరపాట్లను ఎత్తిచూపుతారు. ఖైదీలు వారు చేసిన చెడును వారే తెలుసుకునేలా చేస్తున్నారు.
- నేరాలు చేసి జైలుకు వస్తే కుటుంబాలు సమాజంలో ఎలాంటి అవమానాలు ఎదుర్కొంటారో వివరిస్తారు. ఆవేశం కారణంగా కలిగే అనర్థాలను వివరించి వారికి ముందు జీవితం.. నేరం చేసిన తరవాత జీవితం.. మార్పు చేసుకుంటే ఎలాంటి జీవితం ఉంటుందనే విషయాలను ఉదాహరణలతో సహా వివరిస్తారు.
- శిక్షణ చివరలో కుటుంబ సభ్యులను పిలిచి వారితో కలిసి భోజనం చేయించి కుటుంబంతో కలిసి ఉంటే ఎంత సంతోషం ఉంటుందో తెలియజేస్తారు. నేరాలు చేసే దానికంటే మంచి మార్గంలో ఉంటే సంతోషం, గౌరవం ఉంటుందనే విషయాన్ని ఖైదీలకు వివరిస్తున్నారు.

మార్పు మొదలైంది : ఉన్నతి కార్యక్రమంలో పాల్గొన్న చాలా మంది ఖైదీల్లో మార్పు చెందాలనే ఆలోచన కనిపించిందని జైలు అధికారులు చెబుతున్నారు. ప్రధానంగా మొదటి సారి నేరం చేసి వచ్చిన వారు మళ్లీ జైలు మోహం చూడకూడదనే అభిప్రాయానికి వచ్చారని తెలిపారు. ఇక నేరం చేసి మళ్లీ పగ తీర్చుకోవాలని అనుకున్న వారిలో సైతం మార్పు కనిపించిందని పేర్కొంటున్నారు. భవిష్యత్తులో కూడా పకడ్బందీగా కార్యక్రమం సాగితే చాలా మంది ఖైదీల్లో మార్పులు వచ్చే అవకాశం ఉంది.



ఖైదీలకు శిక్షణ ఇస్తున్న దృశ్యం



మార్పు కనిపించింది : జైళ్లలో ఇప్పటి వరకు మార్పు తీసుకు రావాలని ప్రయత్నించలేదు. ఫలితంగా జైలుకు వచ్చిన వారు మళ్లీ మళ్లీ నేరాలకు పాల్పడుతున్నారు. కొత్తగా ఉన్నతి కార్యక్రమం ద్వారా ఖైదీలకు మంచి విషయాలు చెప్పడం కారణంగా వారిలో మార్పు కనిపిస్తుంది. నేను ఖమ్మం, చర్లపల్లి జైళ్లలో శిక్షణ ఇచ్చాను. చాలా మంది ఖైదీలు మారి జీవనం సాగిస్తున్నారు.

- తిలక్, శిక్షకుడు



నేరాల సంఖ్య తగ్గించేందుకు.. : నేరాల సంఖ్యను తగ్గించేందుకు ఉన్నతి కార్యక్రమం దోహదం చేస్తుంది. ప్రధానంగా మళ్లీ మళ్లీ నేరాలు చేసేందుకు ఎవరూ ముందుకురారు. ఇతర జైళ్లలో నిర్వహించిన కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇచ్చాయి. ఈ నేపథ్యంలోనే జిల్లా జైలులో సైతం ఏర్పాటు చేశాం. వీటి ద్వారా ఖైదీల్లో మార్పు వచ్చి నేరాల సంఖ్య తగ్గడంతోపాటు నేరం చేసిన వ్యక్తి మళ్లీ బయటికి వెళ్లి సమాజంలో గౌరవంగా బతికే విధంగా శిక్షణ ఉంటుంది.

- దశరథరామిరెడ్డి, జిల్లా జైలు పర్యవేక్షకులు

వేలిముద్రతో నగదు ఉపసంహరణ

మీసేవ కేంద్రాల్లో మినీ ఏటీఎం సేవలు

ఉమ్మడి జిల్లాలో 14 కేంద్రాల్లో ఏర్పాటు

న్యూస్‌టుడే, కొత్తకోట

మండల కేంద్రాల్లో వేలిముద్రతో నగదు తీసుకునే ఏటీఎంలు అందుబాటులోకి వచ్చాయి. స్వైపింగ్ మిషన్‌తో కూడిన మినీ ఏటీఎంను ఐడీఎఫ్‌సీ (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కంపెనీ) ఆధ్వర్యంలో ఏర్పాటయ్యాయి. నగదు లావాదేవీలను ప్రోత్సహించే క్రమంలో కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహంతో వీటిని ఉమ్మడి జిల్లాలో 14 చోట్ల మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసింది. మినీ ఏటీఎం ద్వారా గరిష్ఠంగా రూ. 20 వేల వరకు నగదును ఉపసంహరణ చేసుకోవచ్చు అంతేగాక ఇతర బ్యాంకు ఖాతాలకు నగదును మళ్లించవచ్చు. ఇందుకు ఖాతాదారు తప్పనిసరిగా ఆధార్‌ను బ్యాంకు ఖాతాకు అనుసంధానం చేసి ఉండాలి. అనుసంధానం చేసిన ఖాతాల్ని మాత్రమే ఈ ఏటీఎం అంగీకరిస్తుంది. ఇక్కడ ఏర్పాటు చేసిన ఏటీఎంతో అన్ని బ్యాంకుల ఖాతాలను నిర్వహించవచ్చు. నగదును డిపాజిట్ చేయడం, తక్షణమే కొత్త ఖాతాను తెరవడం, ఇతర చెల్లింపుల్ని, ఆన్‌లైన్ ఖాతాల్ని ఈ ఆధార్ అనుసంధాన ఏటీఎంతో నిర్వహించవచ్చని నిర్వాహకులు చెబుతున్నారు. రద్దీగా ఉండే బ్యాంకుల్లో చిన్న చిన్న లావాదేవీలు చేసుకోవడం, లేదా సెలవుదినాల్లో బ్యాంకులు మూసి ఉండే సమస్యను ఈ మినీ ఏటీఎం ద్వారా తీర్చవచ్చని బ్యాంకు అధికారులు చెబుతున్నారు.

నగదు కొరత ఉండదు..



ఆన్‌లైన్ ఖాతా వల్ల ప్రస్తుతం నగదు సమస్య రాదని భావిస్తున్నాం.. ఏటీఎం నుంచి ఉపసంహరణ చేయడం వల్ల అవన్నీ నా వ్యక్తిగత ఖాతాలో జమవుతాయి. వాటిని స్థానిక బ్యాంకుల నుంచి డ్రా చేసి ఖాతాదారులకు చెల్లిస్తాం. సెలవు దినాల్లో ఎక్కువ మొత్తం నగదు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నా. ఫించనుదారులకు ఇలాంటి సేవలతో మేలు కల్గుతున్నది. ఆధార్ అనుసంధానం ఉన్న వారికే ఇక్కడ అవకాశం ఉంది. ఖాతా నంబరుతో పని లేదు. వేలు పెట్టగానే అతని పేరుతో ఏఏ బ్యాంకులో ఖాతాలున్నవి తెలుస్తోంది.

- గుంత శివ, మీసేవ ఏటీఎం నిర్వాహకులు, కొత్తకోట

ఖాతాదారులకు ఎంతో మేలు



మినీ ఏటీఎం వల్ల బ్యాంకుకు వెళ్లి అక్కడ వరుసలో ఉండాల్సిన పరిస్థితి తప్పుతుంది. నిరక్షరాస్యులు కూడా ఖాతానంబరు గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం లేదు. ఖాతా వివరాలు రాసి ఇవ్వాల్సిన పని లేకుండా, ఖాతాదారుల సొమ్ము ఇతరులు తీసుకునే వీలు లేకుండా వేలి ముద్ర ఉంటేనే నగదు దక్కడం ఎంతో సౌకర్యంగా ఉంటుంది.

- వాసిరెడ్డి, ఖాతాదారు, మదనాపురం



వేలిముద్రతో నగదును తీసుకుంటున్న ఖాతాదారులు

గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు వైద్య సేవలు అందించడం సమస్యే.. తల్లిదండ్రులు సైతం ఫిజియోథెరపీ.. స్పీచ్ థెరపీకి ప్రతిసారి తీసుకురావడం కూడా ఆర్థికంగా భారం పడుతుంది.. ఇలాంటి వాటిని గుర్తించిన అధికార యంత్రాంగం మంచి ఆలోచన చేసింది. . పిల్లల తల్లులకే దీనిపై శిక్షణ ఇచ్చి ఇంటి వద్దే ఈ వ్యాయమాలు చేయించే విధంగా చర్యలు తీసుకున్నారు.. ఫలితంగా ఆయా కుటుంబాలకు ఆర్థికంగా భారం తగ్గడంతోపాటు ఇంటి వద్దే వ్యాయామాలు చేయించుకుంటున్నారు.. మొత్తంగా క్షేత్రస్థాయిలో మారా (మదర్ యాస్ రిహాబిలిటేషన్ యాక్టివిస్ట్) కార్యక్రమం సత్ఫలితాలను ఇస్తోంది.

తల్లులే వైద్యులు

- ప్రత్యేక అవసరాల పిల్లలకు ఇంట్లోనే వ్యాయామం
- ఆర్థికంగా భారం తగ్గడంతోపాటు పిల్లలకు ప్రయోజనం
- సత్ఫలితాలు ఇస్తున్న మారా శిక్షణ



డీఈఐసీ కేంద్రంలో చిన్నారికి మనోల్లాసం కలిగించేలా ఆడిస్తున్న సిబ్బంది

న్యూస్‌టుడే, వీరన్నపేట (మహబూబ్‌నగర్)

మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు ఎక్కువగా ఉన్న విషయాన్ని గుర్తించిన కలెక్టర్ రొనాల్డ్‌రోస్ ప్రత్యేకంగా చొరవ తీసుకున్నారు. పిల్లలను ఫిజియోథెరపీ కేంద్రాలకు తీసుకురావడం, మళ్లీ తీసుకెళ్లడం సమస్యగా మారడంతోపాటు ఆర్థికంగా భారమని భావించిన ఆయన చక్కటి ఆలోచన చేశారు. హైదరాబాద్‌కు చెందిన సహారా ఆరోగ్య అభివృద్ధి సొసైటీ ద్వారా ఫిజియోథెరపీ.. స్పీచ్ థెరపీతోపాటు వివిధ అంశాలపై శిక్షణ ఇప్పించారు. దీనికోసం మహబూబ్‌నగర్ గ్రామీణం, భూత్పూర్, రాజాపూర్, జడ్చర్ల, నవాబుపేట మండలాల్లోని ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల తల్లులను ఎంపిక చేసి మార్చి నెలలో శిక్షణ ఇచ్చారు.

ఇతర పిల్లలకు సైతం : ప్రత్యేక అవసరాల పిల్లల తల్లులకే శిక్షణలు ఇవ్వడం కారణంగా వీలు ఉన్నప్పుడల్లా వ్యాయామాలు చేయిస్తున్నారు. కొన్ని చోట్ల శిక్షణ పొందిన మహిళలు తమ పిల్లలతోపాటు గ్రామాల్లోని ఇతర పిల్లలకు సైతం ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ వ్యాయామాలు చేయించడం విశేషం.

ఫలితం ఇస్తున్నాయి.. : మారా శిక్షణ ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు వరంగా మారిన పరిస్థితి. ఇది వరకు కూలీ పనులు మానేసి పిల్లలను ఫిజియోథెరపీ, భవిత కేంద్రాలకు క్రమంతప్పకుండా తీసుకెళ్లే వారు కాదు. దీనికి తోడు ప్రతి నెలా రూ.వెయ్యి నుంచి రూ.2 వేల వరకు కేవలం ఖర్చులు వచ్చేవి. తల్లులకు శిక్షణలు ఇవ్వడం కారణంగా వారు ఇంటి వద్ద ఖాళీ సమయంలో పిల్లలకు వ్యాయమాలు చేయిస్తున్నారు. పిల్లల్లో పురోగతి ప్రత్యక్షంగా కనిపిస్తుండడంతో తల్లులు సైతం ఆసక్తితో వ్యాయామాలు చేయిస్తున్నారు.

మహబూబ్‌నగర్ మండల పరిధిలోని బండమీదిపల్లిలో సిసింద్రీకి పందొమ్మిది సంవత్సరాలు. పుట్టినప్పటి నుంచి సరిగ్గా ఎదుగుదల లేదు. ఇతనికి నడవడానికి ఇబ్బందిగా ఉండేది. కనీసం కాలు తీసి కాలు సరిగ్గా వేయలేని పరిస్థితి. ఇలాంటి పరిస్థితుల్లో తల్లి అంజమ్మ నవాబుపేట మండలంలో శిక్షణ పొందిన తర్వాత ఫిజియోథెరపీ క్రమం తప్పకుండా చేస్తోంది. ఫలితంగా ఆయన ప్రస్తుతం సులువుగా అడుగులు వేసి నడవగలుగుతున్నారు. దీంతోపాటు మాటలు మాట్లాడేందుకు స్పీచ్ థెరపీ విధానం ప్రస్తుతం ఆమె ప్రారంభించింది.



నవాబుపేట మండల కేంద్రానికి చెందిన శ్రావ్యకు చిన్నప్పటి నుంచి మానసిక పరిస్థితి సరిగ్గా లేకపోవడం.. నడవ లేకపోవడం, మాటలు రాకపోవడం వంటి సమస్యలు ఉండేవి. తల్లిదండ్రులు ప్రతి నెలా ఫిజియోథెరపీ చేయించుకునేందుకు రూ.వెయ్యి నుంచి రూ. 2 వేల వరకు ఖర్చు చేసుకునే వారు. అయితే వారికి శిక్షణ ఇవ్వడంతో ఇంటి వద్ద చేయిస్తున్నారు. ఇప్పుడు ఆమె నడవడంతోపాటు మాటలు సైతం కొంతమేరకు నేర్చుకుంది. ఇంటి వద్ద సమయం ఉన్నప్పుడల్లా తల్లి జ్యోతి వ్యాయామాలు చేయిస్తుంది.



భూత్పూర్ మండలం గోప్లాపూర్‌కు చెందిన నవ్యశ్రీ నరాల సమస్యతో నడవలేకపోవడం, కనీసం కూర్చోవలేకపోవడం చేసేది. రెండు, మూడు సంవత్సరాలుగా భవిత కేంద్రంలో ఈమెకు ఫిజియోథెరపీ చేయిస్తున్నారు. మార్చి నెలలో ఇచ్చిన శిక్షణ తరవాత తల్లి మమతనే స్వయంగా ఈమెకు ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ చేస్తుంది. ఒకప్పుడు మంచానికే పరిమితమైన శ్రావ్య ప్రస్తుతం సహాయం అందిస్తే నడువగలుగుతోంది.





పిల్లల్లో మార్పులు..: మారా విధానం తరవాత చాలా మార్పులు క్షేత్రస్థాయిలో వచ్చాయి. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల తల్లులతోపాటు కొంత మంది వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీతోపాటు ఇతర అంశాలపై శిక్షణ ఇచ్చాం. వారే పిల్లలకు ప్రతిరోజూ వ్యాయామాలు చేయిస్తున్నారు. నెలలో ఒకరోజు సమీప భవిత కేంద్రానికి కాని డీఈఐసీ కేంద్రానికి గాని వచ్చి ఫిజియోథెరపిస్టులు, ఆడియాలజిస్టులతో మాట్లాడి ప్రస్తుత పరిస్థితి వివరించి తరవాత చేయాల్సిన వ్యాయామాల గురించి తెలుసుకొని వెళ్తున్నారు. ప్రతిసారి భవిత కేంద్రాలకు వెళ్లకుండా ఇబ్బందులు తప్పాయి. పిల్లల్లో అనుకున్న దానికంటే ఎక్కువ మార్పులు వచ్చాయి. నడవడం, మాట్లాడటం, చెప్పే విషయాలను గుర్తించడం చేస్తున్నారు.

- డా.శశికాంత్, ఆర్‌బీఎస్‌కే సమన్వయకర్త

దేశభక్తి ఉప్పొంగే ప్రదేశాలివి!



పంద్రాగస్టు అనగానే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజని ఎవర్ని అడిగినా చెబుతారు. దాన్ని సాధించడానికి జరిగిన ఉద్యమాలు... పోరాటం సాగించిన నేతలు గుర్తొస్తారు. మరి ఆనాటి పోరాటాలు జరిగిన ప్రదేశాలు మీకు తెలుసా? ఆ ప్రదేశాలను తల్చుకుంటే చాలు అప్పటి ఉద్యమాలు గుర్తొచ్చి దేశభక్తి ఉప్పొంగుతుంది. అవే ఇవి!

బారక్‌పూర్, పశ్చిమ్‌బంగ

ప్రథమ స్వాతంత్ర్య సమరం మొదలైంది ఇక్కడి నుంచే. తన కమాండర్లపై మంగళ్ పాండే తిరుబాటు చేస్తున్నట్టు ప్రకటించడంతో 1857 సిపాయిల తిరుగుబాటు ప్రారంభమైంది. బ్రిటిష్ పాలకులపై దాదాపు రెండు వందల ఏళ్లపాటు సాగిన పోరాటానికి ఇదే తొలిమెట్టు.

ఝాన్సీ, ఉత్తర్ ప్రదేశ్



రాణి ఝాన్సీ లక్ష్మీ బాయికి చెందిన ఈ నగరంలో సిపాయిల తిరుగుబాటు మరో మలుపు తిరిగి పాలకులపై యుద్ధంగా మారడానికి వేదికైంది.

చంపారన్, బిహార్



గాంధీజీ తొలి విజయానికి వేదిక ఇది. బ్రిటిష్‌వారు ఆహార ధాన్యాలకు బదులు వాణిజ్యపంటల్ని పండించమని బలవంతం చేశారు. గాంధీజీ భారత దేశానికి తిరిగొచ్చాక ఈ అంశంపై వ్యతిరేకిస్తూ చంపారన్ సత్యాగ్రహం నిర్వహించారు. ఇలా అహింసా ఉద్యమం మొదలైంది.



జలియన్ వాలా బాగ్, పంజాబ్

తెల్ల దొరల దురాగతానికి నిదర్శనంగా నిలిచిన ప్రాంతమిది. ఏప్రిల్ 13, 1919లో బ్రిటిష్ సైనికులు డయ్యర్ ఆధ్వర్యంలో అమాయక ప్రజలపై కాల్పులు జరిపారు. ఈ దుర్ఘటనలో 379 మంది మరణించారు. 1200 మందికి పైగా గాయాల పాలయ్యారు.



చౌరీ చౌరా, ఉత్తర్ ప్రదేశ్

1922లో సహాయ నిరాకరణ ఉద్యమం ఉధృతంగా జరుగుతున్నప్పుడు ఈ ప్రాంతం వార్తల్లోకెక్కింది. పోలీసుల దౌర్జన్యాలపై ఆగ్రహించిన ప్రజలు చౌరీ చౌరా పోలీస్ స్టేషన్ని దహనం చేశారు. కొంతమంది పోలీసులు ప్రాణాలు కోల్పోయారు. దీంతో గాంధీజీ ఆ ఉద్యమాన్ని నిలిపివేశారు.

కాకొరి, ఉత్తర్ ప్రదేశ్



ఉద్యమాల కోసం డబ్బు అవసరమయ్యింది. దీంతో 1925 ఆగస్టు 9న బ్రిటిష్ ప్రభుత్వం రవాణా చేస్తున్న నిధి నుంచి ఉద్యమకారులు ఎనిమిది వేల రూపాయల్ని లూటీ చేశారు. ఈ సంఘటన ప్రభుత్వాన్ని కలవరపెట్టింది. చరిత్రలో బ్రిటిష్‌వారి సంపద లూటీ జరగడం ఇదే ప్రథమం.

దండి, గుజరాత్



స్వాతంత్ర్య సమరంలో ముఖ్య ఘట్టమైన ఉప్పు సత్యాగ్రహం జరిగింది ఇక్కడే. 1930లో ఉప్పుపై పన్ను పెంచినందుకు నిరసనగా దాన్ని ప్రభుత్వ వ్యతిరేకతకు సాధనంగా గాంధీజీ ఈ ఉద్యమాన్ని నిర్వహించారు. భారత స్వాతంత్ర్య పోరాటంపై బ్రిటిష్ వారి దృక్పథం మారడానికి ఇది ఎంతో దోహద పడింది.


చీరాల - పేరాల, ఆంధ్రప్రదేశ్



స్వాతంత్ర్యోద్యమంలో తెలుగు వారి పోరాట పటిమకు చీరాల - పేరాల కేంద్రంగా నిలిచాయి. స్వాతంత్ర్య సమరయోధుడు దుగ్గిరాల గోపాల కృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగిందిది. అసలు ఉద్యమం ఎలా వచ్చిందంటే... 1919లో బ్రిటిష్ ప్రభుత్వం (గతంలో గుంటూరు జిల్లా) ప్రకాశం జిల్లాలోని చీరాల-పేరాల గ్రామాలను కలిపి పురపాలక సంఘంగా చేయడంతో ప్రజలపై పన్నుల భారం అధికమైంది. ఈ రెండు గ్రామాల్లోని 15,000 జనాభా ఆదాయం నాలుగు వేల రూపాయలు. కానీ బ్రిటిష్‌వారు పన్నుల పేరుతో నలభైవేల రూపాయలు లాక్కునే ప్రయత్నాలు చేశారు. దీన్ని వ్యతిరేకిస్తూ పురపాలక సంఘం రద్దు చేయాలని ప్రజలంతా ఉద్యమించారు. దుగ్గిరాల గోపాలకృష్ణయ్య నాయకత్వంలో ఆందోళన మొదలుపెట్టారు. వేయి మంది సభ్యులతో 'రామదండు' అనే స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేశారు. విజయవాడ కాంగ్రెస్ సమావేశాల సందర్భంగా గాంధీజీ వచ్చినప్పుడు సమస్యను ఆయనకు వివరించారు. మహాత్ముడు చీరాలను సందర్శించి ఊరు ఖాళీ చేస్తే మున్సిపాలిటీ దానంతట అదే రద్దవుతుందనే సూచన ఇచ్చారు. దీంతో ఆ రెండు గ్రామాల ప్రజలు ఊరు వదిలేసి పక్కనే ఉన్న ప్రదేశంలో 'రామ్‌నగర్' పేరుతో కొత్త నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. 11నెలల పాటు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉద్యమాన్ని కొనసాగించారు.




హాయ్! బుజ్జీ!!



ఎప్పుడూ నిజం మాట్లాడితే కష్టాల్లో అందరూ మనకు తోడుగా ఉంటారు

– గాంధీజీ



పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Pull = లాగు
- అపరాధం = తప్పు




నవ్వుల జల్లులు!

వనజ: దుస్తులుతకవే అంటే ఇంటికి తీసుకెళతానంటావేంటి?

పనిమనిషి: ఇప్పుడివి ఉతికే ఓపిక లేదమ్మా. మా ఇంట్లో వాషింగ్ మెషీన్‌లో వేసి తెస్తా!

- పీవీ రమణకుమార్, చిలకలూరిపేట





చిలిపి ప్రశ్న

నింగీ నేలా కలిసేదెప్పుడు?

- కృష్ణవేణి, విశాఖపట్నం


ఏమిటిది?

పదాల అమరికను బట్టి వచ్చే పదబంధాన్ని కనిపెట్టగలరా?



బొమ్మల్లో ఏముంది?

బొమ్మల ఆంగ్ల పేర్లు గడుల్లో రాసి రంగు గడుల్లోని అక్షరాల్ని వరుసగా చదివితే ఓ సందేశం వస్తుంది.




జవాబులు: బొమ్మల్లో ఏముంది: 1. Bird 2. Nose 3. Dove 4. Bear 5. Jeep 6. Cave 7. Corn 8. Door 9. Tree 10. Neck 11. Cart 12. Gems 13. Hand 14. Ball 15. Yawn రంగు గడుల్లో: INDEPENDENCE DAY ఏమిటిది: Get up and go

అరచేతిలో విద్యుత్తు సమాచారం

- కోతల వివరాలతో చరవాణికి సంక్షిప్త సందేశం
- ఊర్జమిత్ర యాప్ ద్వారా సేవలు

న్యూస్‌టుడే - మరికల్, అయిజ

విద్యుత్తు ఉపకేంద్రాల్లో మరమ్మతు చేస్తున్న సమయంలో తరచుగా విద్యుత్తు సరఫరాను నిలిపే స్తుంటారు. ఎంత సేపు కరెంటు రాదు.. ఎక్కడ ఏం జరిగిందో తెలియదు.. దీంతో వినియోగ దారులు విషయం తెలియక ఇబ్బం దులు పడుతుం టారు. దినపత్రి కల్లో వచ్చే సమా చారమే వినియోగదారులకు ఆధారం. ఈ నేపథ్యంలో మారు తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అంది పుచ్చుకొని విద్యుత్తుశాఖ కొత్త కార్య క్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రతి నెలా చెల్లించే విద్యుత్తు బిల్లులకు చరవాణి నంబరును అనుసంధానం చేసుకుంటే చాలు విద్యుత్తు సరఫరా నిలిపివేసే సమాచారం ముందస్తుగా ఒకరోజు ముందే సంక్షిప్త సమాచా రాన్ని చేరవేస్తున్నారు. విద్యుత్తు కోతల సమాచారం వినియోగదారు డికి చేరవేసేలా విద్యుత్తు పంపిణీ వ్యవస్థ సరికొత్త యాప్‌ను అందుబా టులోకి తీసుకొచ్చింది. www. urjamitra .com పోర్ట ల్‌ను రూపొందించారు.. జిల్లాలో ఉన్న విద్యుత్తు ఉపకేంద్రాల్లో ఏదేని మరమ్మతులు చేయాలంటే జిల్లా అధికారుల సమక్షంలో ప్రణాళి కను రూపొందిస్తారు. ఆ సమయంలో సిబ్బంది





మరికల్ : విద్యుత్తు ఉపకేంద్రంలో మరమ్మతు పనులు



విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు చరవాణికి సమాచారం పంపిన దృశ్యం

అక్కడ పనిచేసే విషయాన్ని ముందుగా ఉన్నతాధికారులకు సమాచారం తెలుపుతారు. దీంతో ఒకరోజు ముందు ఉప కేంద్రం పరిధిలోని విద్యుత్తు వినియోగదారుడికి సంక్షిప్త సందేశం ద్వారా సమాచారాన్ని పంపిస్తున్నారు. ఎన్ని గంటల నుంచి ఎన్ని గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తు న్నట్లు ఎస్‌ఎంఎస్ రూపంలో చరవాణికి చేరవేస్తున్నారు.

నంబర్ అనుసంధానం.. : విద్యుత్తు వినియోగదారుల చరవాణి నంబర్లను రెండు నెలల క్రితం నుంచే అనుసం ధానం చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఈప్రక్రియ కొనసాగుతోంది. విద్యుత్తు బిల్లులో ఉన్న చిరునామా, చరవాణి నంబర్‌తో పాటు ఇతర వివరాల ప్రత్యేకంగా రూపొందించిన సాఫ్ట్‌వేర్‌లో అనుసంధానం చేశారు. దీంతో విద్యుత్తు బిల్లు ఎంత చెల్లించాలి, గడువు రోజు, చెల్లించిన రోజు , విద్యుత్తు కోతల సమయం ముందుగానే ఎస్‌ఎంఎస్ రూపంలో పంపిస్తున్నారు. కోతల వేళలు ముందస్తుగా తెలుపుతుం డటంతో వినియోగదారులు, వ్యాపారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవడంతో విద్యుత్తుశాఖపై ప్రజలకు ఆదరణ మరింత పెరుగుతోంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 10 లక్షల సర్వీస్ మీటర్లు ఉండగా, 2. 60 లక్షల వ్యవసాయ కనెక్షన్లు ఉన్నాయి. విద్యుత్తు బిల్లులకు చరవాణి నంబర్‌ను అనుసంధానం చేసు కునే ప్రక్రియ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 60 శాతం పూర్తికాగా ఇంకా 40 శాతం మిగిలి ఉంది.

ఎన్నో ప్రయోజనాలు

విద్యుత్తు బిల్లులకు వినియోగదారుడి చరవాణి నంబర్‌ను కచ్చితంగా అనుసంధానం చేసుకోవాలి. చేసుకున్న వారికి విద్యుత్తుశాఖ నుంచి బిల్లులు ఎంత చెల్లించాలి, విద్యుత్తు కోతల వేళలు ముందుగానే ఎస్‌ఎంఎస్ రూపంలో సంక్షిప్త సమా చారాన్ని వినియోగదారుడి చరవాణికి పంపుతు న్నారు. ఈప్రక్రియ ఆరు నెలల నుంచి సాగు తోంది. జిల్లాలో ఇంకా చాలా మంది నంబర్‌ను అనుసంధానం చేసుకోలేదు. ప్రతి ఒక్కరూ చేసు కుంటే ఎన్నో ప్రయోజనాలు అందుతాయి..

- రాములు, ఎస్ఈ, విద్యుత్తు శాఖ, మహబూబ్‌నగర్

వ్యక్తి ఆత్మహత్య

పిర్లట్యాన్‌పల్లి (ఉప్పునుంతల), న్యూస్‌టుడే : ప్రమాదంలో కాలికి అయిన గాయం మానకుండా ఇబ్బంది పెడుతుండడంతో విరక్తి చెందిన వ్యక్తి పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సోమవారం తెల్లవారుజామున పిర్లట్యాన్‌పల్లి తండాలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. పిర్లట్యాన్‌పల్లి తండాకు చెందిన మూడావత్ హూన్యీరాం (38)కు పదేళ్ల క్రితం ప్రమాదంలో కాలు విరిగింది. అప్పట్లో రెండు సంవత్సరాలు వైద్యం చేయించుకొన్నారు. కర్ర సాయంతో నడిచే వారు. గాయం పూర్తిగా కూడా నయం కాకుండా ఇబ్బందులు పడుతుండేవారు. ఏ పనీ చేసుకోవడానికి చేతగాక శ్రీశైలంలో భిక్షాటనతో జీవించేవారు. ఆదునెల కిందట శ్రీశైలంలో భిక్షాటన చేస్తున్న వారిని దేవస్థానం అధికారులు పంపించి వేయ డంతో హూన్యీరాం పిర్లట్యాన్‌పల్లి తండాకు వచ్చారు. తాను ఏ పనీ చేయలేకపోతు న్నానని, జీవనం సాగడం కష్టంగా ఉందని జీవితంపై విరక్తి చెంది.. సోమవారం తెల్లవారుజామున పురుగు మందు తాగారు. ఆలస్యంగా గుర్తించిన కుటుంబ సభ్యులు అచ్చంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తీసుకువెళ్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందారు. హూన్యీరాం భార్య పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్సై మోహన్‌బాబు తెలిపారు. అతనికి ఇద్దరు కుమారులు కూడా ఉన్నారు.

జక్లేర్ స్టేజీ వద్ద చోరీ

నగదు, బంగారం అపహరణ

మక్తల్ (గ్రామీణం), న్యూస్‌టుడే : మండలంలోని జక్లేర్ స్టేజీ వద్ద అంతర్రాష్ట్ర రహదారి పక్కన ఉన్న ఓ నివాస గృహంలో దొంగలు చొరబడి రూ.20 వేల నగదు, టీవీ, బంగారు నగలు చోరీ చేసినట్లు బాధితులు సునీత, రాంచందర్ తెలిపారు. ఆదివారం సాయంత్రం హైదరాబాద్‌కు వెళ్లి తిరిగి సోమవారం ఉదయం ఇంటికి వచ్చారు. ఇంటికి వేసిన తాళం విరగ్గొట్టి ఉండటంతో అనుమానం వచ్చి ఇంట్లోకి వెళ్లి చూశారు. రూ.20 వేల నగదు, టీవీ, రెండు తులాల బంగారు ఆభరణాలు లేకపోవడంతో ఇంట్లో చోరీ జరిగినట్లు గుర్తించి మక్తల్ పోలీసులకు ఫిర్యాదు చేసి నట్లు తెలిపారు. దాదాపు రూ.90వేల విలువైన సామగ్రి అపహరణకు గురైనట్లు బాధితులు తెలిపారు.

పాముకాటుతో మహిళ మృతి

పెద్దమందడి న్యూస్‌టుడే : మండలంలోని పామిరెడ్డిపల్లి పంచాయతీ పరిధిలోని చీకరుచెట్టు తండాకు చెందిన లక్ష్మీ(25) పాముకాటుతో మృతి చెందింది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. . శనివారం తెల్లవారు జామున నిద్రలో లక్ష్మీకి పాముకాటు గురయ్యింది. దీంతో సమీప గ్రామంలోని నాటువైద్యుడి దగ్గరకు వెళ్లారు. అక్కడ తగ్గకపోవడంతో, కడుకుంట్లకు మరో నాటు వైద్యుడికి తీసుకెళ్లారు. ఎలాంటి మార్పు రాకపోవడంతో వనపర్తి జిల్లాసుపత్రికి తీసుకెళ్లారు. పరీక్షలు చేసిన వైద్యులు పరి స్థితి విషమించిందని చెప్పడంతో ఆమెను మెరుగైన చికిత్సకోసం మహబూబ్‌నగర్ లోని ఎస్వీఎస్‌కు తరలించారు. వెంటనే గాంధి ఆసుపత్రికి తీసుకెళ్లమని చెప్పడంతో బాధితురాలిని గాంధి ఆసుపత్రికి తరలిస్తుండగా సోమవారం మార్గం మధ్యలో మృతి చెందింది. మృతురాలికి భర్త కిషన్‌తోపాటు ఒక కూతురు, కొడుకు ఉన్నారు. ఈ మేరకు మృతురాలి తమ్ముడు శంకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి నట్లు ఎస్సై లెనిన్ తెలిపారు.



లక్ష్మి (పాతచిత్రం)

కేంద్ర పథకాలను నీరుగార్చే యత్నం : భాజపా

నారాయణపేట, న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం నీరుగార్చేందుకు ప్రయత్ని స్తోందని స్వచ్ఛభారత్ భాజపా జిల్లా ఛైర్మన్ రఘువీర్ యాదవ్ ఆరోపించారు. కేంద్రం స్వచ్ఛభారత్ గ్రామీణ పథకం 2014 కింద జిల్లాలో 24 వేల మరుగుదొడ్ల నిర్మాణాలు మంజూరు కాగా వాటిలో దాదాపు 6,907 వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు అయ్యాయని, గత ఏప్రిల్ 24 నాటికి ఇంకా 18 వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయ న్నారు. వీటికి సంబంధించి రూ. 26 లక్షల నిధులు 2017 మార్చి నాటికి మురిగిపోయే పరిస్థితి ఏర్పడిం దన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆ గడువును పొడిగించినా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు అలసత్వంతో జిల్లాలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం నత్తనడకన కొనసాగుతోంద న్నారు. పాలమూరు జిల్లాలో స్వచ్ఛభారత్ ప్రాజెక్టు పనుల నిర్వహణ బాధ్యతలు చూస్తున్న జిల్లా గ్రామీణ నీటిపారుదల, పారిశుద్ధ్య విభాగం నుంచి వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాల వివరాలను సమాచార హక్కు చట్టం ద్వారా పొందిన వివరాలను సోమవారం ఆయన విడుదల చేశారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను వెంటనే ప్రారం భింపజేయాలని ఆయన కోరారు. 2019 గాంధీ జయంతి లోపు జిల్లాలోని అన్ని గ్రామాలు, పుర, నగర పంచాయతీల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను సంబంధిత శాఖల అధికారులు పూర్తి చేయాలని, లేని పక్షంలో జిల్లావ్యాప్తంగా ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని రఘువీర్ హెచ్చరించారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

పెద్దముద్దునూర్(నాగర్‌కర్నూల్), న్యూస్‌టుడే : నాగర్‌కర్నూల్ మండలంలోని పెద్దముద్దునూర్ గ్రామంలో వెంకటస్వామి(44) అనే రైతు సోమవారం విద్యుదా ఘాతంతో మృతి చెందినట్లు ఎస్సై పురుషోత్తం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దముద్దునూర్ గ్రామానికి చెందిన వెంకటస్వామి సోమవారం ఉదయం తన పొలం వద్దకు విద్యుత్తు మోటారును ప్రారంభించడానికి వెళ్లాడు. మోటారు చెడిపోవడంతో స్టార్టర్ వద్ద మరమ్మతు చేస్తుండగా విద్యుదాఘాతానికి గుర య్యాడు. దీంతో వెంకటస్వామి అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు గమ నించి కుటుంబ సభ్యులు, పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు ప్రమా దంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

కురుమూర్తి మైదానంలో భక్తుల ఆందోళన

అమ్మాపూర్ (చిన్నచింతకుంట), న్యూస్‌టుడే : పుణ్యక్షేత్రం శ్రీ కురుమూర్తి స్వామి జాతర మైదా నంలో ఆదివారం రాత్రి చోటు చేసుకున్న అపవిత్ర సంఘటనపై భక్తులు ఆందోళనకు దిగారు. జాతర మైదానంలోని చౌరస్తాలో వీహెచ్‌పీ, ఆర్ఎస్ఎస్, భాజపా ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. తరుచుగా దేవస్థానం పరిసరాల్లో అపవిత్ర సంఘ టనలు జరుగుతున్నా దేవాదాయశాఖ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ఈ సందర్భంగా భాజపా దళిత మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు రజనీరెడ్డి మాట్లాడారు. హిందూ ధర్మాన్ని కాపాడాలని పవిత్ర పుణ్యక్షే త్రంలో అరాచకాలు, అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నా చర్యలు తీసుకోకపోవడంపై దేవాదా యశాఖ సహాయ కమిషనర్ కృష్ణ దృష్టికి తీసుకె ళ్లారు. శుభకార్యాలు చేసుకోవడానికి ఉపయోగించే యాత్రికుల విశ్రాంతి భవనాన్ని సౌరవిద్యుత్తు ప్రాజెక్టు కార్మికులకు నెలల తరబడిగా స్వాధీనం చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. మాసం కోసిన ప్రదేశాన్ని కృష్ణ పరిశీలించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని భాజపా ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు నంబిరాజు డిమాండ్ చేశారు. విశ్రాంతి భవనం నుంచి కార్మికులను తక్షణం ఖాళీ చేయిస్తామని, ఈవో గురురాజాపై చర్యలకు ఉన్న తాధికారులకు నివేదిస్తానని, రాత్రి కాపలదారు సిద్ధేశ్వర్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు కృష్ణ ప్రకటిం చారు. మరో ఇద్దరు సిబ్బందిపై పది రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని ఆందోళన కారులకు ఆయన హామీ ఇచ్చారు. బాధ్యులైన కార్మికులపై కేసు నమోదు చేసి రిమాండ్ చేస్తామని జడ్చర్ల సీఐ రవీందర్‌రెడ్డి ప్రకటించారు. ఆందోళనలో నాయకులు రమేష్, మంగ శ్రీను, జే. శ్రీను, మాల శేఖర్, నరేందర్‌జీ, దాసు, రాజేష్‌బాబు, తిరు పతిగౌడ్, మాసన్న, కురు మూర్తి, శంకర్, మహేందర్ పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న రజనీరెడ్డి



రాస్తారోకో చేస్తున్న వీహెచ్‌పీ, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు

వివాహిత అనుమానాస్పద మృతి

శేకపల్లి (హన్వాడ), న్యూస్‌టుడే : హన్వాడ మండలం శేకపల్లిలో వివాహిత అనుమానాస్పద స్థితిలో మృతి చెందారని ఎస్సై రాజేశ్వర్‌గౌడ్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన వసంత (45) సోమవారం తెల్లవారుజామున ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఉదయం గమనించిన భర్త నర్సింహులు పోలీసులకు ఫిర్యాదు చేయగా అనుమానా స్పద మృతిగా కేసు నమోదు చేశారు. మృత దేహాన్ని జనరల్ ఆస్పత్రికి తరలించారు.

మృతదేహాన్ని అలాగే ఉంచి పంచా యితీ : వసంత మృతికి గ్రామానికి చెందిన ఓ వ్యక్తే కారణమని భావించిన గ్రామ పెద్దలు, ఆమె బంధువులు కొందరు పోలీసులకు సమాచారం ఇవ్వకుండా పంచా యితీ నిర్వహించడం వివాదాస్పదమైంది. సదరు వ్యక్తి గ్రామంలో లేకపోవడం, ఫోన్ పని చేయకపోవడంతో ఆయనే ఆమె మృతికి కారణమని మధ్యాహ్నం 2 గంటల వరకు పంచాయితీ నిర్వహించారు. బాధిత కుటుంబానికి పరిహారం చెల్లించాలని తీర్మానం చేశారు. అనంతరం పోలీసులకు సమాచారమిచ్చారు.



ఫ్యాన్‌కు ఉరి వేసుకున్న వసంత

ఆగస్టు 8: రాష్ట్రీయం

తెలుగు రాష్ట్రాల మధ్య బదిలీలకు అనుమతి

♦ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు అంతర్రాష్ట్ర బదిలీలకు అనుమతినిస్తూ, దీనికి సంబంధించిన మార్గదర్శకాలను జారీ చేశాయి. భార్యాభర్తల బదిలీలు, స్థానిక (జిల్లా, జోనల్, బహుళ జోనల్), కేంద్రం ఆమోదం పొందిన రాష్ట్ర స్థాయి కేటగిరీల్లో పరస్పర బదిలీలకు అనుమతి లభించింది. ప్రభుత్వ శాఖలతో పాటు స్థానిక సంస్థల ఉద్యోగులకు కూడా ఇవి వర్తిస్తాయి. తెలుగు రాష్ట్రాల విభజన సందర్భంగా కమలనాథన్ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యోగుల విభజన జరిగింది. 58, 42 శాతం దామాషాలో కేటాయింపులు జరిపారు. వివిధ కారణాలతో చాలామంది ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి బదిలీలను కోరారు. దీనిపై గవర్నర్ నరసింహన్ నేతృత్వంలో రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం జరిగింది. ఇద్దరు సీఎంలు అంతర్రాష్ట్ర బదిలీలకు ఆమోదం తెలిపారు.

ప్రతిభ

'సంకల్పం నుంచి సిద్ధి వరకు' నినాదం ఎవరిది?

జాతీయం

ఆగస్టు 4

నావిక్‌కు భారత పరమాణు గడియారాలు

♦ సొంత జీపీఎస్ వ్యవస్థ (నావిక్)లో స్వదేశీకరణ దిశగా భారత్ కీలక ముందడుగు వేసింది. నావిక్‌కు భారత పరమాణు గడియారాల ద్వారానే సమయాన్ని అందించేందుకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)కు చెందిన ఇస్ట్రాక్ సెల్, దిల్లీలోని నేషనల్ ఫిజికల్ ల్యాబొరేటరీ (ఎన్‌పీఎల్) మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం ఇస్రోకు అత్యంత కచ్చితమైన సమయాన్ని ఎన్‌పీఎల్ అందిస్తుంది. ఇది అందించే భారత ప్రామాణిక సమయానికి (ఐఎస్‌టీ) అనుగుణంగా 'నావిక్' సమన్వయమవుతుంది.

ఆగస్టు 7

అగర్తలాలో ఎల్‌పీజీ బాట్లింగ్ కర్మాగారం



♦ రూ. 143 కోట్లతో అగర్తలాలో నిర్మించనున్న ఎల్‌పీజీ బాట్లింగ్ కర్మాగారానికి కేంద్ర చమురు శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ శంకుస్థాపన చేశారు. ఈశాన్య రాష్ట్రాలకు ఎదురవుతున్న వంట గ్యాస్ కొరతను అధిగమించడానికి చిట్టగాంగ్ నుంచి త్రిపుర వరకు సహజ వాయువు గొట్టపు మార్గాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. పశ్చిమ్ బంగలోని సిలిగురి నుంచి బంగ్లాదేశ్‌లోని పార్వతీపూర్ వరకు డీజిల్ చేరవేయడానికి గొట్టపు మార్గాన్ని నిర్మించనున్నట్లు చెప్పారు. గృహావసరాల కోసం పేదలు వినియోగించే కిరోసిన్, వంటగ్యాస్ సిలిండర్లపై రాయితీ కొనసాగుతుందని ధర్మేంద్ర ప్రధాన్ స్పష్టం చేశారు.

ఆగస్టు 8

అయోధ్యకు పరిష్కారం

♦ అయోధ్యలో వివాదాస్పద స్థలానికి సముచిత దూరంలో ముస్లింలు అధికంగా నివసించే ప్రాంతంలో మసీదును



నిరభ్యంతరంగా నిర్మించుకోవచ్చంటూ ఉత్తర్ ప్రదేశ్ షియా సెంట్రల్ వక్ఫ్‌బోర్డు సుప్రీంకోర్టుకు తన అభిప్రాయాన్ని సూచనప్రాయంగా తెలిపింది. ఈ వ్యవహారంలో వివిధ హిందూ సంస్థలు చేస్తోన్న డిమాండ్‌కు మద్దతుగా ముందుకొచ్చిన తొలి ముస్లిం సంస్థ యూపీ షియా బోర్డే అవుతుంది. అయితే అదే సమయంలో బాబ్రీ మసీదు స్థలం తమ సొంత ఆస్తి అని, ఈ వివాదానికి సామరస్యపూర్వక పరిష్కారానికి చర్చలు జరిపే హక్కు తమకు మాత్రమే ఉందని కూడా వక్ఫ్‌బోర్డు స్పష్టం చేసింది.

ఆగస్టు 9

క్విట్ ఇండియా ఉద్యమ 75వ వార్షికోత్సవం

♦ క్విట్ ఇండియా దినోత్సవ 75 వ వార్షికోత్సవాన్ని దేశ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ 'సంకల్పం నుంచి సిద్ధి వరకు' అనే నినాదాన్ని ఇచ్చారు. పీడిస్తోన్న సమస్యల నుంచి దేశానికి విముక్తి కల్పించి, 2022 నాటికి సరికొత్త భారతావనిని తీర్చిదిద్దడానికి ప్రజలు ప్రతిజ్ఞ తీసుకోవాలని మోదీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రూపొందించిన ఎనిమిది తపాలా బిళ్లలను రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఎట్‌హోం కార్యక్రమంలో విడుదల చేశారు.

గుజరాత్ రాజ్యసభ ఎన్నికలు

♦ గుజరాత్ నుంచి రాజ్యసభకు జరిగిన ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యాయి. భాజపా నుంచి బరిలో దిగిన జాతీయ అధ్యక్షుడు అమిత్ షా, కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ సునాయాసంగా గెలుపొందగా, మూడో అభ్యర్థి బల్వంత్ సింగ్ రాజ్‌పుత్ మాత్రం ఓటమి పాలయ్యారు. సోనియా గాంధీ రాజకీయ కార్యదర్శి అహ్మద్ పటేల్ వెంట్రుకవాసిలో ఓటమిని తప్పించుకుని విజయం సాధించారు. గెలవడానికి అవసరమైన 44 ఓట్లను దక్కించుకున్న పటేల్ అయిదోసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు.

ఆగస్టు 10

హమీద్ అన్సారీ పదవీ విరమణ

♦ రెండు విడతల్లో పదేళ్లపాటు రాజ్యసభ ఛైర్మన్, ఉపరాష్ట్రపతి హోదాల్లో సేవలందించిన మహ్మద్ హమీద్ అన్సారీ పదవీ కాలం పూర్తయ్యింది. ఈ నేపథ్యంలో ఆయనకు రాజ్యసభ ఘనంగా వీడ్కోలు పలికింది.

పెరగనున్న కేంద్ర ప్రభుత్వ వ్యయం

♦ కేంద్ర ప్రభుత్వ వ్యయం 2019-20 ఆర్థిక సంవత్సరం నాటికి రూ. 26 లక్షల కోట్లకు చేరే అవకాశం ఉందని పార్లమెంటుకు సమర్పించిన ఆర్థికశాఖ అధికార పత్రం వెల్లడించింది. మూలధన వ్యయం 25% పెరిగి, ఆ ఆర్థిక సంవత్సరం నాటికి రూ. 3.9 లక్షల కోట్లకు చేరుతుందని, ఒక్క రక్షణ రంగ వ్యయమే 22% పెరుగుతుందని ఈ నివేదిక పేర్కొంది. రెవెన్యూ వ్యయంతో కలిపి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఖర్చు రూ. 21.46 లక్షల కోట్లుగా, వచ్చే ఏడాది రూ. 23.4 లక్షల కోట్లుగా ఉంటుందని తెలిపింది.

ఆగస్టు 11

వెంకయ్య నాయుడు ప్రమాణ స్వీకారం

♦ దేశ 15 వ ఉపరాష్ట్రపతిగా (వ్యక్తుల పరంగా 13) తెలుగుబిడ్డ ముప్పవరపు వెంకయ్య నాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లోని దర్బార్ హాల్‌లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. వెంకయ్య భగవంతుడి పేరిట ప్రమాణం చేశారు.

♦ ఉపరాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం రాజ్యసభ అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన వెంకయ్య నాయుడు రాజ్యసభ కార్యకలాపాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులనుద్దేశించి స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు.

రాష్ట్రీయం - తెలంగాణ

ఆగస్టు 8

వయోపరిమితికి మరో రెండేళ్లు..

♦ పబ్లిక్ సర్వీస్ కమిషన్, ఇతర నియామక సంస్థల ద్వారా భర్తీ అయ్యే ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల గరిష్ఠ వయో పరిమితి పెంపుదలను మరో రెండేళ్లు అమలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. సాధారణ నియామకాలకు మాత్రమే పెంపుదల వర్తిస్తుందని, పోలీసు, అబ్కారీ, అటవీ, అగ్నిమాపక, జైళ్ల శాఖల్లాంటి యూనిఫాం సర్వీసులకు వర్తించదని పేర్కొంది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత నిరుద్యోగుల వినతి మేరకు ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న 34 ఏళ్ల గరిష్ఠ వయోపరిమితిని 44 ఏళ్లకు పెంచుతూ 2017 జులై 27 న ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఆ గడువు 2017 జులై 26 తో ముగిసిపోయింది. తాజాగా దీన్ని మరో రెండేళ్లపాటు అంటే 2019 జులై 26 వరకూ అమలు చేసేందుకు ఆదేశాలిచ్చింది.

ఆగస్టు 10

ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి శంకుస్థాపన

♦ ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి సంబంధించిన వరద కాలువ వద్ద ఏర్పాటు చేసిన పైలాన్‌ను ముఖ్యమంత్రి కేసీఆర్ ఆవిష్కరించారు. అనంతరం పోచంపాడు వద్ద గోదావరి ఒడ్డున ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. మేడిగడ్డ నుంచి తరలించే జలాలతో 45 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని ప్రకటించారు. ప్రధాన గోదావరిలో ఎగువ రాష్ట్రమైన మహారాష్ట్ర నుంచి చుక్కనీరు రాకపోయినా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు, కాలువలు నిత్యం జలకళతో ఉట్టిపడేలా రూ. 2 వేల కోట్లతో ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.

రాష్ట్రీయం - ఆంధ్రప్రదేశ్

♦ విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీకి (ఐఐపీఈ) జాతీయ ప్రాధాన్యత హోదా కల్పిస్తూ లోక్‌సభలో ప్రవేశపెట్టిన బిల్లు ఆమోదం పొందింది. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని 13 వ షెడ్యూల్‌లో పేర్కొన్న హామీ ప్రకారం కేంద్ర ప్రభుత్వం గతేడాది విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఐఐపీఈని ప్రారంభించింది. మిగతా జాతీయ విద్యా సంస్థల్లాగే డిగ్రీలు ప్రదానం చేసే స్వయం ప్రతిపత్తి కల్పించడానికి ఈ బిల్లును ఉద్దేశించారు.

ఆగస్టు 6

చిత్తూరు జిల్లాలో ఈ - క్లస్టర్

♦ చిత్తూరు జిల్లాలో 501 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తున్న ఎలక్ట్రానిక్ ఉపకరణాల తయారీ క్లస్టర్ (ఈ-క్లస్టర్)కు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ తుది అనుమతులు జారీచేసింది.

ఆగస్టు 8

విజయవాడలో విద్యుత్‌సౌధ ప్రారంభం

♦ విజయవాడలోని గుణదలలో నిర్మించిన విద్యుత్ సౌధ, ఆంధ్రప్రదేశ్ స్టేట్ లోడ్ డిస్పాచ్ సెంటర్ (ఏపీఎస్ఎల్‌డీసీ)ను సీఎం చంద్రబాబుతో కలిసి గవర్నర్ నరసింహన్ ప్రారంభించారు. సంతోషానికి చిహ్నంగా ఈ భవనాలకు 'సమృద్ధి' అనే పేరు పెట్టాలని గవర్నర్ సూచించారు.

ఆగస్టు 9

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

♦ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా అరకులో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, గవర్నర్ నరసింహన్ పాల్గొన్నారు. రాష్ట్రంలో 34 తెగల్లో 27.39 లక్షల మంది గిరిజనులు ఉన్నారు. వీరి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రూ. 3,520 కోట్లు కేటాయించినట్లు సీఎం తెలిపారు.



రచయిత

- సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

అంతర్జాతీయం

ఆగస్టు 6

ఉత్తర కొరియాపై ఆంక్షలు

♦ ఉత్తర కొరియాపై కఠిన ఆంక్షలను విధిస్తూ అమెరికా రూపొందించిన ఒక తీర్మానానికి ఐరాస భద్రతా మండలి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. దీనివల్ల ఉత్తర కొరియాకు ఏటా 100 కోట్ల డాలర్ల మేర ఆదాయాన్నిచ్చే ఎగుమతులపై నిషేధం అమలవుతుంది. అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టాక ఉత్తర కొరియాకు వ్యతిరేకంగా చేపట్టిన మొదటి చర్య ఇదే. దీనికి ఉత్తర కొరియా మిత్రపక్షం చైనా కూడా మద్దతు తెలపడం విశేషం.

ఆగస్టు 7

♦ వివాదాస్పద దక్షిణ చైనా సముద్రంలో చైనా కృత్రిమ దీవులను ఏర్పాటు చేయడం, వాటిపై నిర్మాణాలు చేపట్టడం, సైనికీకరణను అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా ఖండించాయి. మనీలాలో జరిగిన ఆసియాన్ విదేశాంగ మంత్రుల సదస్సు సందర్భంగా కొన్ని ఆసియాన్ దేశాలు దక్షిణ చైనా సముద్ర వివాదం విషయంలో చర్చలపై చైనా విధి విధానాలకు అంగీకారం తెలిపాయి. ఇలా చైనా పట్ల ఆసియాన్ వైఖరి మెత్తబడిన తరుణంలో ఈ మూడు దేశాలు ఈ మేరకు సంయుక్త ప్రకటన విడుదల చేశాయి.

ఆగస్టు 9

వీసా రహిత ప్రవేశాన్ని ప్రకటించిన ఖతార్

♦ భారత్‌తో సహా 80 దేశాల ప్రజలకు వీసా రహిత ప్రవేశానికి అనుమతి ఇస్తున్నట్లు ఖతార్ ప్రకటించింది. ఈ 80 దేశాల ప్రజలు ఖతార్ చేరుకున్న వెంటనే అక్కడికక్కడే పర్యటక వీసాలను మంజూరు చేస్తారు.

వార్తల్లో వ్యక్తులు

ఆగస్టు 5

నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్‌గా రాజీవ్ కుమార్



♦ నీతి ఆయోగ్ తదుపరి వైస్ ఛైర్మన్‌గా డాక్టర్ రాజీవ్ కుమార్‌ను నియమిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఆక్స్‌ఫర్డ్‌లో ఆర్థిక శాస్త్రంలో డీఫిల్, లఖ్‌నవూ విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ చేసిన రాజీవ్ కేంద్ర విధానాల పరిశోధన సంస్థలో సీనియర్ ఫెలోగా ఉన్నారు. గతంలో ఫిక్కీకి సెక్రటరీ జనరల్‌గా, భారతీయ అంతర్జాతీయ ఆర్థిక సంబంధాల పరిశోధన మండలికి చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేశారు.

ఆగస్టు 8

ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా



♦ సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా నియమితులయ్యారు. ప్రస్తుత భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జేఎస్ ఖేహర్ ఈనెల 27 న పదవీ విరమణ చేస్తోన్న నేపథ్యంలో ఈ నియామకం జరిగింది. దీపక్ 1977 లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. 1996 లో ఒడిశా హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 1997 లో మధ్యప్రదేశ్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. 2009 లో పట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, 2010 లో దిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. 2011 లో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు.

IBPS - RRBs Recruitment

No. of Questions: 80 **Maximum Marks: 80** **Time: 45 Mts.**

ప్రతిభ

IBPS Officers Prelims Model Paper - 2017

(నిన్నటి తరువాయి)

Directions (Q.31 - 35): Below is given a passage followed by several possible inferences which can be drawn from the facts stated in the passage. You have to examine each inference separately in the context of the passage and decide upon its degree of truth or falsity. Mark answer

1) If the inference is "definitely true" i.e. it properly follows from the statement of facts given.
2) If the inference is "probably true" though not "definitely true" in the light of the facts given.
3) If the data are inadequate i.e. from the facts given you cannot say whether the inference is likely to be true or false.
4) If the inference is "probably false" though not "definitely false" in the light of the facts given.
5) If the inference is "definitely false" i.e. it cannot possibly be drawn from the facts

Note: Each of the five questions has only one distinct answer i.e. no two questions can have the same answer. If you get same answer for more than one question, consider both again and decide which one of the two would more definitely be that answer and same way review other also.

The first time I saw The Wizard of Oz, the story bewitched me the second time I saw The Wizard of Oz, the special effects amazed me. The third time I saw The Wizard of Oz, the photography dazzled me. Have you ever seen a movie twice, three times? You notice subtleties and hear sounds you completely missed the first time around. It's the same on the phone. Be-cause your business conversations are more consequential than movies, you should listen to them two, may be three times. Often we have no clear idea of what really happened in our phone conversation until we hear it again. You'll find shadings more significant than the colour of Toto's collar - and more scarecrows than you imagined who 'haven't got a brain!' How do you listen to your important business conversations again? Simply legally and ethically tape record them. I call the technique of recording and analyzing your business conversations for subtleties Instant Replay.

31. The movie The Wizard of Oz' will help improve business conversation.

32. For most, if they watch a movie more than once, different aspects in different order, like special effects, photography, story, music etc. would impress in a better way.

33. The tips are given for understanding business conversation.

34. The advice is being given to the sales team.

35. The author watches most movies more than twice.

Directions (Q.36 - 40): In each of the questions/ set of questions below are given two statements followed by two conclusions numbered I and II. You have to assume everything in the statements to be true even if they seem to be at variance from commonly known facts and then decide which of the two given conclusions logically follows from the information given in the statement. Give answer

1) If only conclusion I follows.
2) If only conclusion II follows.
3) If either conclusion I or conclusion II follows.
4) If neither conclusion I nor conclusion II follows.
5) If both conclusions I and II follow.

36. Statements: Some pins are clips.
Some clips are pens.
Conclusions: I. Some pins are pens.
II. No pin is a pen.

(Q.37-39):
Statements: All D's are A's.
All A's are C's.

37. Conclusions: I. Some C's are D's.
II. Some A's are D's.

38. Conclusions: I. All D's are C's.
II. Some D's are not A's.

39. Conclusions: I. All A's are D's.
II. All C's are A's.

40. Statements: All doors are windows.
Some windows are clips.
Conclusions: I. Some clips are doors.
II. Some windows are doors.

Quantitative Aptitude

41. 8 men can complete a piece of work in 20 days. 8 women can complete the same work in 32 days. In how many days will 5 men and 8 women together complete the same work?
1) 16 days 2) 12 days 3) 14 days
4) 10 days 5) None of these

42. The area of a square is 1024 sq. cm. What is the respective ratio between the length and the breadth of a rectangle whose length is twice the side of the square and breadth is 12 cm. less than the side of the square?
1) 5 : 18 2) 16 : 7 3) 14 : 5
4) 32 : 5 5) None of these


43. The sum of five consecutive even numbers of set-A is 220. What is the sum of a different set of five consecutive numbers whose second lowest number is 37 less than **double** of the lowest number of set -A?
1) 223 2) 225 3) 235
4) 243 5) None of these

44. The bus fare for one person is Rs. 420 from Agra to Aligarh and train fare between the same places for one person is equal to threefourth the bus fare for two persons between the same places. What is the total fare paid by 2 persons travelling by bus and 4 persons travelling by train between the two places?
1) Rs. 3,360 2) Rs. 3,460 3) Rs. 3,440
4) Rs. 3,406 5) None of these

45. The respective ratio between the speeds of a car, a jeep and tractor is 3 : 5 : 2. The speed of the jeep is 250 percent of the speed of the tractor which covers 360 km in 12 hours. What is the average speed of car and jeep together?
1) 60 km/hr. 2) 75 km/hr. 3) 40 km/hr.
4) Cannot be determined
5) None of these

Directions (Q.46 - 50): Study the following bar-graph carefully and answer the following questions.

Earnings (in rupees) of three different persons on four different days



46. What is Gita's average earnings over all the days together?
1) Rs.285 2) Rs.290 3) Rs.320
4) Rs.310 5) Rs.315

47. What is the total amount earned by Rahul and Naveen together on Tuesday and Thursday together?
1) Rs.1,040 2) Rs.1,020 3) Rs.980
4) Rs.940 5) Rs.860

48. Gita donated her earnings of Wednesday to Naveen. What was Naveen's total earnings on Wednesday after Gita's donation?
1) Rs.520 2) Rs.550 3) Rs.540
4) Rs.560 5) Rs.620

49. What is the difference between Rahul's earnings on Monday and Gita's earnings on Tuesday?
1) Rs.40 2) Rs.20 3) Rs.50
4) Rs.30 5) Rs.10

50. What is the respective ratio between Naveen's earnings on Monday, Wednesday and Thursday?
1) 7 : 3 : 5 2) 8 : 6 : 5 3) 8 : 7 : 4
4) 9 : 5 : 4 5) 9 : 3 : 4

Directions (Q.51 - 55): Study the following table carefully to answer the questions that follow:

Monthly Rent (in Rs. thousands) at five different places in six different years

	Place				
Years	Churchgate	Dadar	Kandivali	Borivali	Virar
2005	5.3	3.8	1.5	2.7	1.1
2006	12.5	8.3	3.4	4.8	2.1
2007	16.7	11.7	5.5	6.6	1.8
2008	20.9	13.6	9.8	12.7	3.6
2009	25.8	14.5	11.5	14.1	5.5
2010	30.3	20.9	15.6	15.9	7.8

51. In which place the monthly rent did not increase consistently from year 2005 to 2010?
1) Churchgate 2) Dadar 3) Kandivali
4) Borivali 5) Virar

52. In which year at Churchgate, the monthly rent increased more than 100 percent from the previous year?
1) 2006 2) 2007 3) 2008
4) 2009 5) 2010

53. What was the difference between the monthly rent at Dadar in the year 2009 and Borivali in the year 2007?
1) Rs.7,600 2) Rs.7,900 3) Rs.8,100
4) Rs.8,600 5) None of these



54. Monthly rent at Kandivali in the year 2008 was approximately what percent of the total monthly rent at Virar over all the years together?
1) 30 2) 33 3) 38 4) 42 5) 45

55. Which city was most expensive in terms of rent?
1) Churchgate 2) Dadar 3) Kandivali
4) Borivali 5) Virar

Directions (Q.56 - 60): In the following questions two equations numbered I and II are given. You have to solve both the equations and - Give answer

1) If $x > y$ 2) If $x \geq y$
3) If $x < y$ 4) If $x \leq y$
5) If $x = y$ or the relationship cannot be established

56. I. $5x^2 - 18x + 9 = 0$
II. $20y^2 - 13y + 2 = 0$.

57. I. $x^3 - 878 = 453$
II. $y^2 - 82 = 39$

58. I. $\frac{3}{\sqrt{x}} + \frac{4}{\sqrt{x}} = \sqrt{x}$ II. $y^3 - \frac{(7)^{7/2}}{\sqrt{y}} = 0$

59. I. $9x - 15.45 = 54.55 + 4x$
II. $\sqrt{y + 155} - \sqrt{36} = \sqrt{49}$

60. I. $x^2 + 11x + 30 = 0$ II. $y^2 + 7y + 12 = 0$

Directions (Q.61 - 65): What will come in place of the question mark (?) in the following number series?

61. 7 20 46 98 202 (?)
1) 420 2) 410 3) 310
4) 320 5) None of these

62. 210 209 213 186 202 (?)
1) 138 2) 77 3) 177
4) 327 5) None of these

63. 27 38 71 126 203 (?)
1) 212 2) 202 3) 301
4) 312 5) None of these

64. 435 354 282 219 165 (?)
1) 103 2) 112 3) 120
4) 130 5) None of these

65. 4 200 369 513 634 (?)
1) 788 2) 715 3) 734
4) 755 5) None of these

Key

31-5	38-1	45-1	52-1	59-5
32-4	39-4	46-2	53-2	60-3
33-1	40-2	47-4	54-5	61-2
34-2	41-1	48-3	55-1	62-2
35-3	42-5	49-1	56-1	63-5
36-3	43-5	50-5	57-2	64-3
37-5	44-1	51-5	58-5	65-3.

(మిగతా ప్రశ్నలు రేపటి పేజీల్లో)

Mail your feedback to..
pratibhadesk@eenadu.net



మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు సాగర్

హామీలను మరచిన పాలకులు : సీపీఎం

పాలమూరు, న్యూస్‌టుడే : అధికారంలోకి రాకముందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు, యువతకు, రైతులకు, ఉద్యోగులకు, నిరుద్యోగులకు, కార్మికులకు అనేక రకాల హామీలను ఇచ్చి.. తీరా అధికారంలోకి వచ్చిన తరవాత పూర్తిగా మరిచి పోయారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు టీ.సాగర్ విమర్శించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సాగర్ మాట్లాడుతూ భాజపా తన ఎన్నికల ప్రణాళికలో ఏడాదికి నిరుద్యోగ యువతకు 2 కోట్ల ఉద్యోగాలను కల్పిస్తామని హామీ ఇచ్చిందని, రైతులకు మద్దతు ధర ఇస్తామన్నారని ఆ హామీలేవీ అమలవడం లేదని చెప్పారు. ఆర్‌ఎస్‌ఎస్, వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్ తదితర శక్తులు దేశంలో సమస్యలను తెచ్చిపెడుతున్నాయని చెప్పారు. సెంటిమెంట్‌తో తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తెరాస ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందన్నారు. గోపాల్ అధ్యక్షత వహించగా, సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ.రాములు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కురుమూర్తి, దీప్లానాయక్, చంద్రకాంత్ పాల్గొన్నారు.

కోయిలసాగర్ నీటిమట్టం 19 అడుగులు

కోయిలసాగర్ (దేవరకద్ర గ్రామీణం), న్యూస్‌టుడే : మహబూబ్ నగర్ జిల్లాలోని మధ్యతరహా సాగు నీటి ప్రాజెక్టు కోయిలసాగర్ సోమవారం సాయంత్రం నాటికి 19 అడుగుల వద్ద నీటినిల్వ ఉన్నట్లు ప్రాజెక్టు డీఈ రవీందర్ తెలిపారు. ప్రియదర్శిని జూరాల నుంచి ఎత్తిపోతల ద్వారా నీటిసరఫరా కొనసాగుతోందన్నారు.

ఈటీవీలో ఈనాడు

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈటీవీ ప్రత్యేక కార్యక్రమాలు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: కుజ, రాహు, కేతు గ్రహాలు అనుకూలించాలంటే... మంగళవారంరోజు ఏం చేయాలి?, ఆరోగ్యసిద్ధికి వాస్తురీత్యా ఏం చేయాలి?, 08-30: టాలీవుడ్ టైమ్: 09-00: స్పెషల్ ఈనాడు సినిమా: సర్దార్ పాపారాయుడు (ఎన్టీఆర్, శ్రీదేవి, శారద).

మధ్యాహ్నం

12-00: స్పెషల్ అభి'రుచి': సింగర్ దినకర్ అతిథిగా ఘుమఘుమలు 'కొబ్బరి క్యారెట్ పలావు', మీచేతివంట 'చాక్లెట్ కాఫీ', 'డ్రైఫ్రూట్ కస్టర్డ్ బిస్కెట్స్', జస్ట్ ఏ మినిట్ 'బేబీకార్న్ శాండ్‌విచ్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్పెషల్ స్టార్ మహిళ: (మెగా గేమ్ షో) చైల్డ్ ఆర్టిస్ట్స్ స్పెషల్ ఎపిసోడ్..., 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: జబర్దస్త్ (రిపీట్), 05-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం), (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: వీర – చిన్నారుల టాలెంట్ షో..., 10-30: 'ఫన్' డే (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్

01:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్

01:15 టాప్స్ రిపీట్

01:30 పటాస్ రిపీట్

02:00 అల్లరే అల్లరి రిపీట్

02:30 సరదాగా కాసేపు

03:00 తారక్ మామా అయ్యో రామ రిపీట్

03:30 సినిమా చూపిస్త మావ రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం

05:00 జిల్ జిల్ జిగా

06:00 అమృతం రిపీట్

06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ

08:00 హంగామా

09:00 పటాస్

09:30 అల్లరే అల్లరి

10:00 సరదాగా కాసేపు

10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్

11:00 పటాస్ రిపీట్

11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)

★ డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)

★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 10:30, 11:30)

★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)

★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)

★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)

★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, సా. 4:00, రా. 09:00)

★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ. 9:30, మ. 2:00, రా. 7:00)

★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30)

★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)

★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: ధర్మయుద్ధం (రజనీకాంత్, శ్రీదేవి), 10-00: మార్నింగ్ షో: ప్రమీలార్జునీయం (ఎన్టీఆర్, బి.సరోజ), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: చిత్రం భళారే విచిత్రం (నరేశ్, రాజీవి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఐ లవ్ ఇండియా (శరత్‌కుమార్, ప్రియారామన్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: రాజసింహ (కాంతారావు, వాణిశ్రీ), 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఇండిపెండెన్స్ డే స్పెషల్స్

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ట్రై కలర్ కేసరి, స్వీట్ కార్న్ అండ్ క్యారట్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ఫ్రూట్ అండ్ నట్ ప్యాన్ కేక్, ట్రై కలర్ స్వీట్ బేసిల్ దోస (ఇన్‌స్పెక్టర్ మాధవిలత), ఉ.10.00: ఆహారవీధిలో – ఫ్రోజన్ డెసర్ట్ - ఎన్.యమ్.రాజేశ్వరీ - ఫౌండర్ ఆఫ్ "తోడు నీడ" ఆర్గనైజేషన్, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – తిరంగా ప్యూరీ, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – జండా దోశ శశికళ స్వామి సోషల్ వర్కర్, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - బాదుషా, సింగర్ సాహితి, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - ట్రై కలర్ పేడ - సీఐ ధనలక్ష్మి, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – తిరంగా ఇడ్లీ - సింగర్ ధనుంజయ్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - సపోటా లడ్డు, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ట్రై కలర్ పనీర్ టిక్కా, మ.1.00: వావ్ ఏమి రుచి (స్క్వేర్స్ స్పెషల్) – తిరంగ్ పన్నీర్ స్క్వేర్స్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - తిరంగా కోకోనట్ స్వీట్ - జ్ఞానప్రసూన - సోషల్ వర్కర్, మ.1.45: ట్రెండీ ట్రీట్స్ – ట్రై కలర్ బిస్కెట్స్, మ.2.15: డిజైనర్ డిష్ – గిల ఫిలదోస్ - సిఐడి ఆఫీసర్ - ఉషశ్రీ, మ.2.30: చోటా చెఫ్ – ట్రై కలర్ ఖీర్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 °, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 °, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ **రాధారాస్ బిహారీజీ మందిరం, జుహూ, ముంబాయి,** 5-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 °, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 °, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్),10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 °, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ **రాధాగోవింద్‌జీ మందిరం, జైపూర్, రాజస్థాన్,** **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 °, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 15-08-2017

SVBC: **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 ఇండిపెండెన్స్ డే సెలబ్రేషన్స్ - టీటీడీ విష్ణుసహస్రనామ స్తోత్రం, 07-30 లైవ్ ఇండిపెండెన్స్ డే సెలబ్రేషన్స్ - టీటీడీ - శ్రీవారి సేవలు(అష్టాదళ పాద పద్మారాధనసేవ), 08-00 శతమానంభవతి, 08-30 శ్రీకృష్ణ పూజాఫలం, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 రా..రా.. కృష్ణయ్య, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 కృష్ణం వందే జగద్గురు -శ్రీ మైలవరపు శ్రీనివాసరావు, 03-30 మురళీరవం, **సాయంత్రం:** 04-00 శ్రీదేవీ కటాక్షం, 04-30 మంగళగౌరివ్రత వైశిష్ట్యం - వద్దిపర్తి పద్మాకర్, 05-00 లైవ్ ఎస్.డి.సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 శ్రీకృష్ణాలీలామృతం, 08-00 భక్తి చైతన్యం, 08-30 శ్రీకృష్ణావతారం - చాగంటి, 09-00 శ్రీకృష్ణక్షేత్రం -ఉడిపి 09-30 శ్రీ క్రిష్ణతత్వం - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 గోకులాష్టమి.

భక్తి TV: **ఉదయం:** 06-00 ద్వారక జన్మాష్టమి (లైవ్), 07-00 అర్చన, 07-30 జయకృష్ణముకుందా మురారీ, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 శ్రీకృష్ణ శృంగార హారతి (లైవ్), 09-00 భజరే నందబాలం (లైవ్), 11.00 శ్రీకృష్ణహారతి (లైవ్), **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 తారంగం..తారంగం, 05-30 జయకృష్ణముకుందామురారీ, 06-00 శ్రీలలితాసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 హరేకృష్ణ (లైవ్), 08-00 జన్మాష్టమి మహోత్సవం (లైవ్), 09-00 భజరే నందబాలం, 09-30 బృందావనం, 10-00 జన్మాష్టమి వైభవం, 11-30 మధురాభిషేకం (లైవ్).

జీ తెలుగు: **ఉదయం:** 07-00 టెలీషాపింగ్, 07-30 ఓంకారం, 08-00 సినిమా: లౌక్యం, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: తడాఖా.

మా: **ఉదయం:** 07-00 మహాభారతం, 08-00రాశి ఫలాలు, 08-30 ఫన్ టైమ్, 09-00 సినిమా: ఎమ్.ఎస్.ధోని, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమ పువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 సినిమా: మర్యాద రామన్న, 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీకళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమపువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

జెమిని: **ఉదయం:** 06-00 టెలి షాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: కృష్ణగాడి వీర ప్రేమగాథ, 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: లయన్, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: ఊపిరి.

HBO: ఉదయం: 06-00 బ్లాక్ రెయిన్, 08-05 ది గాడ్‌ఫాదర్, 08-23 రష్ అవర్ 2, 10-03 టీనేజ్ మ్యూటంట్ నింజా టర్టిల్స్ : అవుట్ ఆఫ్ ది షాడోస్, మధ్యాహ్నం: 12-00 ట్రిపుల్ ఎక్స్, 02-08 బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్‌మ్యాన్ : డాన్ ఆఫ్ జస్టిస్, సాయంత్రం: 04-49 సూసైడ్ స్క్వాడ్, 06-55 జాక్ రీచర్ : నెవర్ గో బ్యాక్, రాత్రి: 09-00 ఐరన్ మ్యాన్, 11-15 ది ట్రాన్స్‌పోర్టర్ రీఫ్యూల్డ్.

పొద్దుతిరుగుడులో తెగుళ్ల యాజమాన్యం

పొద్దుతిరుగుడు పంటను ఆశించే తెగుళ్ళు, యాజమాన్య పద్ధతులను నర్సంపేట వ్యవసాయ సహాయ సంచాలకులు తోట శ్రీనివాసరావు వివరించారు.

నెక్రోసిస్ తెగులు: ఈ తెగులు పంటను అన్ని కాలాల్లో ఏ దశలోనైన ఆశిస్తుంది. ఇది వైరస్ వల్ల వచ్చే తెగులు, తామరపురుగుల ద్వారా వ్యాప్తి చెందుతుంది. తెగులు సోకినప్పుడు ఆకుల మధ్య ఈనె దగ్గరగా ఉండే భాగం నల్లగా మారి, మాడిపోయి ఆకులు వంకరలు తిరిగి ఎండిపోతాయి. తెగులు ఆకు కాడకు, కాండానికి, పువ్వుకు వ్యాపించటం వలన ఆయా భాగాలు నల్లగా మాడి ఎండిపోతాయి. మొక్క సరిగా ఎదగక గిడసబారిపోతుంది. పుష్పం సరిగా విచ్చుకోక మెలి తిరుగుతుంది. పుష్పభాగం దెబ్బతిని విత్తన వృద్ధి జరుగదు. దిగుబడి తగ్గుతుంది.

యాజమాన్యం: వేసవి దుక్కులు చేయాలి. పంట చుట్టు నాలుగు సాళ్లు జొన్న, సజ్జ, మొక్కజొన్న పంటలు వేయాలి. కిలో విత్తనానికి 5 గ్రా. ఇమిడోక్లోప్రిడ్‌తో విత్తనశుద్ధి చేసి, తొలిదశలో తామరపురుగు ఆశించకుండా నివారించవచ్చు. పొలంగట్ల మీద వయ్యారి భామ కలుపు మొక్కలను, పొలంలో తెగులు సోకిన పంట మొక్కలను పూత రాక ముందే పీకివేసి కాల్చివేయాలి. లీటరు నీటికి మెటాసిస్టాక్స్ 2 మి.లీ. లేదా 15 లీటర్ల నీటికి ఇమిడాక్లోప్రిడ్ 6 మి.లీ. కలిపి 15 రోజులకోసారి 3 లేదా 4 సార్లు పిచికారి చేయాలి.



ఆకుమచ్చ తెగులు: పొద్దుతిరుగుడు సాగు చేసిన 50-60 రోజుల వరకు ఈ తెగులు ఆశిస్తుంది. ముదురు గోదుమ, నల్లటి, గుండ్రని లేదా అండాకారపు మచ్చలు మొదట ఆకులపై ఏర్పడి తేమ ఎక్కువగా ఉన్నప్పుడు ఈ మచ్చలు ఒకదానితో ఒకటి కలిసిపోయి ఆకు అంతా వ్యాపించి ఆకులు ఎండి రాలిపోతాయి. ఈ తెగులు లక్షణాలు ఆకుల పైనే కాకుండ పత్రవృత్తం, కాండం, పువ్వు వెనుక ఉండే ఆకుపచ్చని భాగాలపై ముదురుగోదుమ లేదా నలుపురంగు మచ్చల వలె కన్పిస్తాయి. తెగులు సోకిన పుష్పాలు కుళ్లిపోయే అవకాశం ఉంది. అందువల్ల గింజ నాణ్యత తగ్గి మొలకశాతం తగ్గుతుంది.

యాజమాన్యం: కిలో విత్తనానికి 2 గ్రా. ఇప్రోడైన్+కార్బండిజమ్ కలిపి విత్తనశుద్ధి చేయాలి. పంటపై తొలిదశలో వ్యాధిని గుర్తించిన వెంటనే లీటరు నీటికి 2 గ్రా. ఇప్రోడియన్+కార్బండిజమ్ లేదా 1 మి.లీ. ప్రొపికొనజోల్ కలిపి 15 వ్యవధితో 2 సార్లు పిచికారి చేయాలి.

బూడిద తెగులు: ఆకుల పైన అడుగుభాగాన బూడిద లాంటి పొడితో కప్పబడిన చిన్న మచ్చలు ఏర్పడి క్రమేపి ఆకు అంతా బూడిద లాంటి పొడితో కప్పబడి ఉంటుంది. తెగులు తీవ్రత ఎక్కువైతే ఆకులు పసుపు రంగు లోకి మారి రాలిపోతాయి.

యాజమాన్యం: లీటరు నీటికి 3 గ్రా. నీటిలో కరిగే గంధకం పొడి లేదా 1 మి.లీ. డైనోక్యాప్ కలిపి పిచికారి చేయాలి.

తుప్పు తెగులు: చలికాలంలో ఈ తెగులు తీవ్రత అధికంగా ఉంటుంది. ఈ తెగులు మొదట కింది ఆకులపై చిన్న ఇటుక వర్ణపు పొక్కులుగా ఏర్పడి క్రమేపి పైఆకులకు, పుష్పం లోని పచ్చని భాగాలకు వ్యాపిస్తుంది. తెగులు తీవ్రత ఎక్కువైనప్పుడు వ్యాధి సోకిన భాగాలు తుప్పు వర్ణం లోకి మారి ఎండిపోతాయి.

యాజమాన్యం: థైరామ్ లేదా కాప్టాన్ 3 గ్రా. కిలో విత్తనానికి కలిపి విత్తనశుద్ధి చేయాలి. మ్యాంకోజెబ్ 3 గ్రా. లేదా 2 గ్రా. జైనెబ్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

తలకుళ్లు లేదా పువ్వుకుళ్లు: ఈ తెగులు ఎక్కువగా పూతదశలో వర్షాలు పడినప్పుడు ఆశిస్తుంది. తెగులు సోకిన పువ్వు కింది భాగం నీటిలో తడిసినట్లుండి తరువాత గోదుమరంగుకు మారుతుంది. ఈ భాగంపై దూదిపింజ లాంటి శిలీంధ్రం పెరుగుతుంది. ఇది పువ్వు అంతా వ్యాపించి పువ్వు కుళ్లిపోయి గింజలు నల్లటి పొడి ముద్దగా మారతాయి.

యాజమాన్యం: లీటరు నీటికి మెటలాక్సిల్ 1 గ్రా.+ నీటిలో కరిగే గంధకం 3 గ్రా. కలిపి 10 రోజుల వ్యవధితో రెండుసార్లు పిచికారి చేయాలి.

బూజుతెగులు: ఈ తెగులు సోకిన ఆకులు ఈనెల మధ్య పత్రహరితం కోల్పోయి లేత పసుపురంగు లోకి మారుతుంది. ఈనెలు ఉబ్బి ఆకులు కిందకు ముడుచుకొని ఉంటాయి. పుష్పాలు వంధత్వంగా మారి నిటారుగా ఉంటాయి. మొక్కల పెరుగుదల ఆగిపోయి గిడసబారుతాయి.

యాజమాన్యం: మెటలాక్సిల్ 3 గ్రా. కిలో విత్తనానికి కలిపి విత్తనశుద్ధి చేయాలి. పంటపై మెటలాక్సిల్ (8 శాతం) 2 గ్రా. లేదా కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

–న్యూస్‌టుడే, దుగ్గొండి.

ఆసరాలో అన్నీ సమస్యలే

- 368 మంది బీపీఎంలతో 1,200 గ్రామాలకు పింఛన్ల పంపిణీ
- సక్రమంగా పని చేయని బయోమెట్రిక్ యంత్రాలు
- బ్యాటరీ బ్యాకప్, ఛార్జింగ్ సమస్యలతో సతమతం
- సిగ్నల్ రాని గ్రామాల వారికి తప్పని తిప్పలు



జడ్చర్ల మండలంలోని మల్లెబోయినపల్లిలో బయోమెట్రిక్‌తో పింఛన్లు పంచుతున్న దృశ్యం



ఊట్కూర్ మండలంలోని పులిమామిడి గ్రామంలోని తపాలా కార్యాలయం వద్ద ఆసరా పింఛన్ల కోసం వచ్చిన లబ్ధిదారులు

న్యూస్‌టుడే, పాలమూరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ఆసరా పింఛన్ల పథకం జిల్లాలో అనేక సమస్యలతో కాలం నెట్టుకువస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసే పింఛన్లు ప్రతి నెల రెండు, మూడు వారాల్లో జిల్లాకు వస్తున్నాయి. వచ్చిన పింఛన్లను సకాలంలో పంపిణీ చేయడానికి తపాలా శాఖ సతమతమవుతోంది. జిల్లాలోని అన్ని గ్రామాల్లో పింఛన్లు పంపిణీ చేసే బాధ్యతను తపాలా శాఖకు ఇచ్చారు. కాని వారి వద్ద సరిపడినంత మంది బీపీఎంలు (బ్రాంచి పోస్ట్‌మాస్టర్లు) లేరు. ఒక బీపీఎం రెండు, మూడు, నాలుగు గ్రామాలకు పింఛన్లు పంపిణీ చేయాల్సిన పరిస్థితి. వారు ఆయా గ్రామాల్లో అర్హత కలిగిన లబ్ధిదారులకు సకాలంలో పింఛన్లను పంపిణీ చేయలేకపోతున్నారు. అంతేకాకుండా పురాతన బయోమెట్రిక్ యంత్రాలను వినియోగించడం వల్ల అవి సక్రమంగా పని చేయడం లేదు. పలు గ్రామాలలో సిగ్నల్ సమస్య తీవ్రంగా ఉండడంతో అక్కడ పింఛన్లను పంపిణీ చేయకుండా మరో గ్రామానికి లబ్ధిదారులను రప్పించి అక్కడ అందజేస్తున్నారు.

మహబూబ్‌నగర్ జిల్లాలో ఆసరా లబ్ధిదారులు 1,74,132 మంది ఉన్నారు. వారికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల రూ.20,07,08,000ల డబ్బును పంపిణీ చేస్తోంది. అందులో వృద్ధులు 63,769 మంది, వితంతువులు 73,464, వికలాంగులు 22,413, చేనేత కార్మికులు 3,362, కల్లుగీత కార్మికులు 1,524, బీడీ కార్మికులు 3,040, ఒంటరి మహిళలు 6,560 ఉన్నారు. ఇందులో మహబూబ్‌నగర్, నారాయణపేట, బాదేపల్లి పురపాలక సంఘాల్లో 21,657 మంది పింఛన్‌దారులకు నేరుగా బ్యాంకుల ద్వారా రూ.2,32,39,000 వారి ఖాతాల్లో జమ అవుతాయి. జిల్లాలోని 468 గ్రామ పంచాయతీల పరిధిలో 1,52,450 మంది పింఛన్‌దారులకు తపాలా శాఖ ద్వారా రూ.17,74,29,500 పంపిణీ చేస్తారు. నడవ లేని స్థితిలో, మంచం పట్టినవారు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు 25 మంది ఉన్నారు. వారికి ఆయా మండలాల ఎంపీడీవోలే వారి ఇళ్లకు వెళ్లి పంపిణీ చేస్తున్నారు.

సరిపడాలేని బీపీఎంలు : జిల్లాలో ఆసరా పింఛన్లను పంపిణీ చేసే బాధ్యతను బీపీఎంలకు అప్పగించారు. కాని వారు సరిపడినంత మంది లేకపోవడంతో పంపిణీలో తీవ్ర జాప్యం జరుగుతోంది. 468 గ్రామ పంచాయతీల పరిధిలో 1200 గ్రామాలకు బీపీఎంలే పింఛన్లను పంపిణీ చేయాలి. కాని 368 మంది బీపీఎంలు మాత్రమే ఉన్నారు. దీంతో వారికి రెండు నుంచి నాలుగు గ్రామాల పంపిణీ చేయాల్సిన బాధ్యత వారిపై పడింది. దీంతో బీపీఎంలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరికల్ మండల కేంద్రంలో 1,320 మంది పింఛన్‌దారులు ఉన్నారు. వారికి పింఛన్లను పంపిణీ చేసే ఆ బీపీఎం తిరిగి ఎలిగండ్ల, పసుపుల, ఎన్‌మోన్‌పల్లి మూడు గ్రామాలకు ఆయనే పంపిణీ చేస్తున్నారు. దీనివల్ల ఆ గ్రామ పంచాయతీల్లో ఉన్న పింఛన్‌దారులకు డబ్బులను పంపిణీ చేయడానికి 10 రోజుల కంటే ఎక్కువ సమయం పడుతుంది. ఇలా అనేక గ్రామాల్లో ఇదే సమస్య ఉంది. ప్రతి గ్రామ పంచాయతీకి ఒక్క బీపీఎం ఉన్నా.. వాటి పరిధిలో ఉన్న చిన్న గ్రామాలు, పల్లెలు, తండాలు తదితర వాటిలో పింఛన్లను పంపిణీ చేయడానికి కొంత సౌకర్యంగా ఉంటుంది. కాని 100 గ్రామ పంచాయతీలకు బీపీఎంలు లేకుండానే పింఛన్ల పంపిణీ చేస్తున్నారు.

యంత్రాల్లో లోపం : జిల్లాలోని 468 గ్రామ పంచాయతీల్లోని గ్రామాల్లో పింఛన్లను పంపిణీ చేయడానికి కేవలం 401 బయోమెట్రిక్ యంత్రాలు మాత్రమే ఉన్నాయి. అందులో కొన్ని మరమ్మతుల పేరుతో మూలకు పడి ఉన్నాయి. కొన్నింటికి బ్యాటరీలు లేవు. మరికొన్నింటికి ఛార్జింగ్ సమస్యలతో ఉన్నాయి. 2013 ఏడాది నుంచి వీటిని ఆసరా పింఛన్ల పంపిణీలో వినియోగిస్తున్నారు. దీంతో బ్యాటరీ బ్యాకప్ సమస్య ఇబ్బందికరంగా మారింది. కొన్ని యంత్రాలు ఛార్జింగ్ కూడా కావడం లేదు. దీంతో ఉన్న కొన్ని యంత్రాలతోనే సేవలను అందిస్తున్నారు.

20 గ్రామాల్లో సిగ్నల్ సమస్య

జిల్లాలో ఆసరా పింఛన్లను పంపిణీ చేయడానికి తపాలా శాఖ రెండు నెట్‌వర్క్‌లకు అనుమతి ఇచ్చింది. ఆ కంపెనీలకు చెందిన సిమ్ కార్డుల ద్వారా సిగ్నల్ పొంది వాటి ద్వారా పింఛన్లను పంపిణీ చేయాల్సి ఉంది. కాని 20 గ్రామాల్లో ఆ రెండు కంపెనీల నెట్‌వర్క్ లేదు. ఇతర నెట్‌వర్క్‌లను వినియోగించుకోవడానికి తపాలా శాఖ అనుమతి లేదు. ఒకవేళ వినియోగిస్తే బీపీఎంల నెత్తిన భారం పడనుంది. అందువల్ల బీపీఎంలు కూడా ఆయా గ్రామ పంచాయతీలు, గ్రామాల్లో పింఛన్లను పంపిణీ చేయకుండా ఎక్కడైతే సిగ్నల్ వస్తోందో అక్కడ పింఛన్లను పంపిణీ చేస్తున్నారు.

కలెక్టర్ దృష్టికి సమస్యలను తీసుకువెళ్లాం : కలెక్టర్‌కు మా సమస్యలను వివరించాం. మా శాఖ ద్వారా అందిస్తున్న ఆసరా పింఛన్ల పంపిణీలో ఇబ్బందులు ఉన్న మాట వాస్తవమే. వాటన్నింటిని కలెక్టర్, డీఆర్‌డీవోకు వివరించాం. త్వరలోనే మా సమస్యలు పరిష్కారమవుతాయని అనుకుంటున్నాం.

–చిన్నారెడ్డి, తపాలా శాఖ పింఛన్ల పంపిణీ జిల్లా సమన్వయకర్త

సీఎస్‌పీలను నియమించడానికి చర్యలు : జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో ఆసరా పింఛన్లను పంపిణీ చేయడానికి బీపీఎంలు లేరు. ఇంకా వంద మంది అవసరం ఉంది. అక్కడ పింఛన్లను పంపిణీ చేయడానికి ఇబ్బందులు పడుతున్న విషయం వాస్తవమే. బీపీఎంలు లేని గ్రామాల్లో సీఎస్‌పీ (కస్టమర్ సర్వీస్ ప్రొవైడర్లు)లను నియమించడానికి చర్యలు తీసుకుంటున్నాం.

– శారద, జిల్లా ఆసరా పింఛన్ల అధికారి, మహబూబ్‌నగర్

వైద్యులపై దాడులను అరికట్టాలి



నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : ప్రైవేట్ ఆస్పత్రులు, వైద్యులపై దాడులను అరికట్టాలని వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు డా. రాంమోహన్ డిమాండ్ చేశారు. నవోదయ ఆస్పత్రి, వైద్యులపై జరిగిన దాడికి నిరసనగా సోమవారం మహబూబ్‌నగర్‌లో ర్యాలీ నిర్వహించారు. వైద్యులెవరూ రోగులను చంపాలనే ఆలోచనతో వైద్యం చేయరని అన్నారు. ప్రతి ఒక్కరినీ బతికించాలనే ఆలోచనతోనే వైద్య సేవలు చేస్తామని చెప్పారు. నవోదయ ఆస్పత్రిలో సైతం సోను అనే మహిళ సీరియస్ పరిస్థితుల్లో ఆస్పత్రికి తీసుకువచ్చారని అన్నారు. ఆ సమయంలో నిపుణుల బృందం అవసరం అయిన పరీక్షలు చేస్తున్న క్రమంలోనే ఆమె మృతి చెందిందని చెప్పారు. వైద్యులు దగ్గరుండి పరీక్షలు చేస్తుండగా వైద్యుల నిర్లక్ష్యం ఉందని మాట్లాడటం సరికాదని అన్నారు. దాడి చేసిన వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలిపారు. కఠిన చట్టాలను తీసుకువచ్చి వైద్యులకు భద్రత కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. వైద్యులపై ఇలా దాడులు చేస్తే భవిష్యత్తులో సీరియస్ ఉన్న రోగులకు వైద్య సేవలు అందించడం కష్టం అవుతుందని చెప్పారు. ప్రజలు సైతం ఈ విషయాన్ని గమనించాలని కోరారు. ఆర్‌అండ్‌బి అతిథి గృహం నుంచి ప్రారంభం అయిన ర్యాలీ తెలంగాణ కూడలి వరకు సాగింది. కార్యక్రమంలో వైద్యుల సంఘం సభ్యులు డా.సంపత్, డా.విష్ణుజనార్ధన్, డా.రమేష్‌సరోడే, డా.శామ్యూల్, డా.శ్రీధర్‌రెడ్డి, డా.మధుసూదన్‌రెడ్డి, డా.విజయ్‌కాంత్, డా.రజనీకాంత్, డా.శేఖర్, డా.ప్రతిభ, డా.చంద్రముఖి, డా.కవితరెడ్డి, డా.సునీతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చిన్నారుల కోలాట ప్రదర్శన



ఆకట్టుకున్న నృత్య భంగిమ

రికార్డు నృత్యం

- కృష్ణాష్టమి సందర్భంగా ఒకేసారి వెయ్యి మంది సామూహిక కోలాటం
- వండర్ బుక్ ఆఫ్ రికార్డు సాధించిన చిన్నారులు

మహబూబ్‌నగర్ సాంస్కృతికం, న్యూస్‌టుడే : చిట్టి గోపమ్మలు.. చిన్ని కృష్ణయ్యలు తమ కోలాటంతో అలరించారు.. నేలపై హరివిల్లు విరిసిందా అన్నట్లు రంగు రంగుల దుస్తుల్లో చమక్కుమన్నారు.. ఒకేసారి వేయి మంది లయబద్ధంగా కోలలు వేస్తూ ఆకట్టుకున్నారు.. ఇందుకు మహబూబ్‌నగర్‌లోని మహబూబ్‌నగర్ గ్రామర్ స్కూల్ సోమవారం ఆధ్వర్యంలో నిర్వహించిన కృష్ణాష్టమి వేడుక వేదికయింది.. ఈ సామూహిక నృత్యం వండర్ బుక్ ఆఫ్ రికార్డులో నమోదైంది.. 6 నిమిషాల 42 సెకండ్ల పాటు ఒకేసారి వేయి మంది చిన్నారులు కోలాటంతో ఆలరించి వండర్ బుక్‌ఆఫ్ రికార్డును సొంతం చేసుకున్నారు. వండర్ బుక్‌ఆఫ్ రికార్డు ప్రతినిధులు బింగి నరేందర్‌గౌడ్, స్వర్ణశ్రీలు మహబూబ్‌నగర్ గ్రామర్‌స్కూల్ యాజమాన్యానికి ధ్రువీకరణ పత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా చిన్నారులు ఒకేసారి కోలాటం నృత్యంతో ఆకట్టుకున్నారని అన్నారు. జిల్లాకు ఇది రెండో వండర్ బుక్‌ఆఫ్ రికార్డు అని గుర్తు చేశారు.

- **పాలమూరుకు గర్వకారణం:** బాల కళాకారుల కృషి వెనక గురువులు, తల్లిదండ్రుల కృషి ఎంతో ఉందని, చిన్నారుల విజయం పాలమూరు పట్టణానికి గర్వకారణమని ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లల ప్రతిభ ఎనలేనిదని అభినందించారు. చదువుతో పాటు ఇలాంటి సాంస్కృతిక అంశాల్లో రాణిస్తూ ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. వండర్ బుక్‌ఆఫ్ రికార్డు సాధించిన చిన్నారులు, పాఠశాల యాజమాన్యం, నృత్య శిక్షకురాలు విజయలక్ష్మిని ఎమ్మెల్యే అభినందించారు. పురపాలక ఛైర్‌పర్సన్ రాధ, మార్కెట్ కమిటీ ఛైర్మన్ సి.రాజేశ్వర్, గ్రామర్ స్కూల్ ఛైర్మన్ బెక్కరి రాంరెడ్డి, లయన్ ఎ.నటరాజ్, ప్రిన్సిపల్ శాంత, రాజేందర్‌రెడ్డి, ప్రభాకర్, వెంకటయ్య, సునీత, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



పాఠశాల యాజమాన్యానికి ధ్రువపత్రాన్ని అందజేస్తున్న వండర్ బుక్ ఆఫ్ రికార్డు ప్రతినిధులు, ఎమ్మెల్యే



చిన్నారుల తల్లుల కోలాటం



పక్కా వినోదం

పక్కా ఇల్లు లేకపోయినా ఫర్లేదు.. వినోదం మాత్రం పండాల్సిందే అనుకుంటున్నారు నేటితరం. హన్వాడ మండలం గుడిమల్కాపూర్‌లో మట్టితో నిర్మించిన చిన్న పెంకుటింట్లో నివసించే నర్సింహులు తన కుటుంబ సభ్యుల కోరిక మేరకు డిజిటల్ టీవీ సేవలను అమర్చుకున్నారు. శిథిలావస్థకు చేరిన తన ఇంటిని బాగుచేసుకుంటున్న సందర్భంలో ఆ దృశ్యాన్ని 'ఈనాడు' తన కెమెరాలో బంధించింది.

– ఈనాడు, మహబూబ్‌నగర్

ఘనంగా వీహెచ్‌పీ ఆవిర్భావ దినోత్సవం


వీహెచ్‌పీ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకొంటున్న దృశ్యం

మహబూబ్‌నగర్ సాంస్కృతికం, న్యూస్‌టుడే : విశ్వ హిందూ పరిషత్తు ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. మహబూబ్‌నగర్‌లోని వీహెచ్‌పీ కార్యాలయంలో భరతమాత, శ్రీకృష్ణపరమాత్మ చిత్రపటానికి పూజలు చేశారు. తర్వాత కాషాయ ధ్వజాన్ని ఎగురవేశారు. అనంతరం జిల్లా జైలులో పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా గౌరవాధ్యక్షుడు మద్ది యాదిరెడ్డి మాట్లాడుతూ భగవద్గీత విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ ప్రతినిధులు పట్లోళ్ల లక్ష్మారెడ్డి, అద్దని నరేంద్ర, శ్రీధర్‌బాబు, నలిగేశి లక్ష్మీనారాయణ, హన్మంతు, విఘ్నేష్, శ్రీకాంత్, రవి, తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య వేడుకలకు సర్వం సిద్ధం


కవాతు రిహార్సల్స్ చేస్తున్న పోలీసులు


కర్రలకు రంగులు వేస్తున్న సిబ్బంది

మహబూబ్‌నగర్ (నేరవిభాగం), కలెక్టరేట్ (న్యూస్‌టుడే) : స్వాతంత్ర్య వేడుకలకు పోలీసు కవాతు మైదానం సిద్ధమయింది. సోమవారం మైదానం చుట్టూ రంగులు వేయడంతోపాటు అవసరమైన ఏర్పాట్లు చేశారు. ఉదయం పోలీసు అధికారులు కవాతు రిహార్సల్స్ చేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా స్టాళ్లను ఏర్పాటు చేశారు. పోలీసు అధికారులు కవాతు నిర్వహించేందుకు అవసరమైన లైనింగ్‌లు వేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో శకటాల రూపకల్పన సైతం జరిగింది. ఏర్పాట్లను జిల్లా సంయుక్త కలెక్టర్ శివకుమార్‌నాయుడు పరిశీలించారు. ఉదయం తొమ్మిది గంటలకు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి డా.లక్ష్మారెడ్డి జాతీయ పతకాన్ని ఎగరవేయనున్నారు.

వేడుకలు ఇలా : జిల్లా పోలీసు కవాతు మైదానంలో నిర్వహించే స్వాతంత్ర్య వేడుకల్లో రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి ఉదయం 9.00గంటలకు పతాక ఆవిష్కరణ చేస్తారు. 9.02గంటలకు సంప్రదాయ పోలీసు కవాతు. 9.15 గంటలకు మంత్రి లక్ష్మారెడ్డి సందేశం. 9.45 గంటలకు స్వాతంత్ర్య సమరయోధుల పరిచయ కార్యక్రమం. 9.50 గంటలకు వివిధ ప్రభుత్వ ప్రగతి శకటాల ప్రదర్శన. 10 గంటలకు విద్యార్థులతో సాంస్కృతిక ప్రదర్శనలు. 11 గంటలకు బహుమతి ప్రదానం. యోగ్యతా ప్రశంసాపత్రాల పంపిణీ. 11.30 గంటలకు కార్యక్రమం ముగింపు.

ఉత్తమ ఉద్యోగులుగా జిల్లా నుంచి నలుగురి ఎంపిక

కలెక్టరేట్, న్యూస్‌టుడే : విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు వివిధ కేటగిరీల్లో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉద్యోగులుగా జిల్లా నుంచి నలుగురు ఎంపికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం జీవో ఆర్టీ నంబరు.1747ను విడుదల చేసింది. కేటగిరీ గ్రూప్-1లో పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ మిషన్ భగీరథ మహబూబ్‌నగర్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బల్‌రాంశ్రీనివాస్, గ్రూప్-2 కేటగిరీలో నారాయణపేట తహశీల్దారు బి.పార్థసారథి, గ్రూప్-3లో గండీడ్ మండలం మహమ్మదాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్టాఫ్‌నర్సు ఎం.జయమ్మ, గ్రూప్-4లో నారాయణపేట సబ్ కలెక్టర్ కార్యాలయంలో పనిచేస్తున్న జూనియర్ సహాయకుడు ఎన్.శ్రీశైలం ఎంపికయ్యారు. 2016-17 ఆర్థిక సంవత్సరంలో వీరు చేసిన సేవలకు గాను రాష్ట్ర ప్రభుత్వం నుంచి వీరు పురస్కారాలు అందుకోనున్నారు.

ప్రశంసాపత్రాలు అందుకోనున్న పోలీసు అధికారులు

మహబూబ్‌నగర్ (నేరవిభాగం), న్యూస్‌టుడే : చక్కటి పనితీరు కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవం నేపథ్యంలో ప్రశంస పత్రాలు అందించనున్నారు. ఈ మేరకు జాబితాను ఎస్పీ రెమా రాజేశ్వరి సోమవారం విడుదల చేశారు. సీఐలు రవీందర్‌రెడ్డి (డీటీసీ), రామకృష్ణ (మహబూబ్‌నగర్ గ్రామీణం), లక్ష్మయ్య (పీసీఆర్) ఎస్‌ఐలు శ్రీనివాస్ (అడ్డాకుల), శ్రీకాంత్‌రెడ్డి (కోయిలకొండ), విజయ్‌కుమార్ (ఊట్కూర్), వెంకటేశ్వర్లు (మక్తల్), ఏఎస్‌ఐలు దేశ్యానాయక్, కిష్ట్యానాయక్, హెడ్‌కానిస్టేబుళ్లు ఆంజనేయులు, ఆరీఫ్‌నవాజ్, కానిస్టేబుళ్లు అంజిలప్ప, కేశవులుగౌడ్, నరేందర్‌గౌడ్, అబ్దుల్, ఏఆర్ హెడ్‌కానిస్టేబుళ్లు రాజశేఖర్, సలీమ్, కానిస్టేబుల్ ఇంతియాజ్‌హుస్సేన్, హోంగార్డులు సలీం, యాదమ్మ ఎంపికయ్యారు. వీరికి రాష్ట్ర మంత్రి డా.లక్ష్మారెడ్డి ప్రశంసపత్రాలను అందజేయనున్నారు.

మహబూబ్‌నగర్‌లో పారా గ్లైడర్


పారాగ్లైడర్ ఎక్కిన ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ప్రజల కోసం పారా గ్లైడర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారు. వరుసగా సెలవులు రావడంతో కలెక్టర్ రొనాల్డ్‌రోస్ ప్రజల కోసం దీనిని చత్తీస్‌గఢ్‌కు చెందిన లెట్స్ గో అడ్వెంచర్ సంస్థతో మాట్లాడి తెప్పించారు. సోమవారం మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ ఎంవీఎస్ కళాశాలలో సోమవారం దీనిని పరిశీలించారు. ప్రతి మనిషికి రూ.2,500 ఖర్చుతో పది నిమిషాల పాటు పట్టణం తిరిగి వచ్చే విధంగా ప్రణాళిక రూపొందించారు. తెలుగు రాష్ట్రాల్లోనే మొట్టమొదటి సారిగా దీనిని ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో అటవీశాఖ అధికారి గంగారెడ్డి, పురపాలక ఛైర్‌పర్సన్ రాధ, మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాజేశ్వర్, స్థానిక నాయకులు ఆనంద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన హక్కులకు సమష్టిగా సాగాలి

మెట్టుగడ్డ (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : గిరిజన హక్కులను సాధనకు అందరూ సమష్టిగా ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని డా.వి.శేఖర్‌నాయక్ అన్నారు. ప్రపంచ ఆదివాసీ గిరిజన వారోత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి గిరిజనుడు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా గిరిజన సేవా సమితి ప్రధాన కార్యదర్శి డి.లక్ష్మణ్‌నాయక్, యువజన విభాగం అధ్యక్షుడు రవిరాథోడ్, రవిరాజ్ రాథోడ్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

మున్నూరుకాపు విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు

మెట్టుగడ్డ (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : మున్నూరుకాపు విద్యార్థులకు హైదరాబాదులోని మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహం ఆధ్వర్యంలో ప్రతిభ పురస్కారాలను ప్రదానం చేయనున్నట్లు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జైపాల్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 2016- 17 ఏడాదిలో పది, ఇంటర్, డిగ్రీ, పీజీ తరగతుల్లో ఎక్కువ మార్కులు సాధించిన వారికి ఈ పురస్కారాలను అందజేస్తారని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ నెల 16 నుంచి తమ పూర్తి వివరాలు జిల్లా సంఘం కార్యాలయంలో అందజేయాలన్నారు. ఏవేని సందేహాలుంటే 94402 08455, 98480 22005 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.